మన సమగ్ర

# ప్రజావాణి

RNI NO:TGTEL/25/A5443

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | ఆదివారం | 05.07.2026 | సంపుటి : 01 | సంచిక : 180 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SUNDAY | 05.07.2026 | Volume : 01 | Issue :180 | Pages : 12 | Cost : 2/- |












## - పేదలకు సేవచేసే భాగ్యం దక్కడం అదృష్టం

● పాలమూరు నుంచి ఎందరో మహానుభావులు వచ్చారు ● పాలమూరు బిడ్డలు పార పట్టగలరు..పాలన చేయగలరు ● మిడ్జిల్ నన్ను భుజానికెత్తుకుని ఆదరించింది ● మిడ్జిల్ మండల అభివృద్ధి బాధ్యత ఇక భట్టిదే ● బిఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని అప్పల్లో ముంచారు ● ఆకుటుంబాలకు వేల ఎకరాల ఫామ్‌హౌజ్‌లు ఎలా వచ్చాయి ● మిడ్జిల్ రాజకీయ కృతజ్ఞతా సభలో సిఎం రేవంత్ రెడ్డి

# మిడ్జిల్‌లో నాటిన మొక్క.. మహావృక్షమైంది

**మహబూబ్‌నగర్, జూలై 4 :** ఆనాడు మిడ్జిల్ మండల ప్రజలు నాటిన మొక్క ఇవాళ మహా వృక్షమై, ప్రజలకు చేవ చేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తొలిసారిగా 2006 జులై 4న మిడ్జిల్ ప్రజలు ఆశీర్వదించారని గుర్తు చేసుకున్నారు. 20 ఏళ్ల రాజకీయ జీవితం పూర్తయిన సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా మిడ్జిల్‌లో నిర్వహించిన కృతజ్ఞత సభలో సీఎం మాట్లాడారు. తన రాజకీయ ప్రయాణంలో కీలకమైన మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మిడ్జిల్, కల్వకుర్తి ప్రాంతాలకు గతంలోనూ గొప్ప గొప్ప నాయకులు ఉండేవారు. హైదరాబాద్ రాష్ట్రానికి తొలి సీఎంగా చేసిన బూర్గుల రామకృష్ణారావు మహబూబ్‌నగర్ బిడ్డే. ఎంపీగా, కేంద్రమంత్రిగా దేశానికి సేవలందించిన జైపాల్‌రెడ్డి ఈ జిల్లా బిడ్డే. 2006లో జడ్పీటీసీ మిగతా2లో...

## యుద్ధం వేళ ఇంధన సంక్షోభాన్ని అధిగమించాం

● ఇంధనంపై ప్రజలను భయపెట్టే యత్నాలు జరిగాయి

● అయితే సమర్థంగా సవాళ్లను అధిగమంచగలిగాం

● రాజస్థాన్‌లో గ్రీన్ రిఫైనరీని ప్రారంభించిన ప్రధాని మోడీ



**జయపుర,జూలై 4 :** పశ్చిమా సియా సంక్షోభం వేళ దేశంలో ఇంధన సంక్షోభాన్ని విజయవంతం ఎదుర్కొన్నట్లు ప్రధాని మోడీ అన్నారు. ప్రజలను భయపెట్టే ప్రయత్నాలు జరిగాయి. రాజకీయాలు చేశారు. కానీ వారి కుట్రలు ఫలించ లేదు. కొన్ని చిన్న చిన్న ఇబ్బందులు తప్ప దేశంలో ఎక్కడా ఇంధన సరఫరా ఆగలేదఅని అన్నారు.


మిగతా2లో...

## ప్రజారోగ్య పరిరక్షణకు పకడ్బదీ చర్యలు

● ఆహార భద్రతను కట్టుదిట్టంగా అమలు ● డ్రగ్ కంట్రోలర్ , ఫుడ్ సేఫ్టీ విభాగాలు కలసి పనిచేయాలి ● అధికారులకు సిఎస్ సంజయ్ జాజూ ఆదేశం



**హైదరాబాద్,జూలై 4 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజారోగ్య పరిరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఆహార భద్రతా నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలని, మిగతా2లో...



## పార్లమెంట్ వర్షాకాల షెడ్యూల్ ఖరారు

జూలై20 నుంచి ఆగస్ట్ 13 వరకు సమావేశాలు

ఎక్స్ వేదికగా వెల్లడించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు

**న్యూఢిల్లీ,జూలై 4 :** పార్లమెంట్ వర్షాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారయ్యింది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సోషల్ మీడియా ఎక్స్‌లో పేర్కొన్నారు. జూలై 20 నుంచి ఆగస్టు 13 వరకు సమావేశాలు జరగనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సిఫారసు మేరకు పార్లమెంట్ 2026 వర్షాకాల సమావేశాలను నిర్వహించేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. దేశ ప్రాధాన్యత కలిగిన కీలక అంశాలపై అర్థవంతమైన చర్చలు, సమగ్ర మిగతా2లో...

## నిజమైన ప్రజానాయకుడు మన రేవంత్

- ప్రజల కోసం పరితపించే పెద్ద మనసు ఆయన సొంతం
- నిరంతరం పేదల సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్న వ్యక్తి
- మిడ్జిల్ సభలో సిఎం రేవంత్‌పై భట్టి ప్రశంసలు



**నాగర్‌కర్నూలు,జూలై 4 :** తనను ఆదరించిన ప్రజల దీవన పొందాలని, వారికి కృతజ్ఞతలు తెలపాలని వచ్చిన సిఎం రేవంత్ రెడ్డిది పెద్ద మనసని డిప్యూటి సిఎం భట్టి విక్రామర్క అన్నారు. ప్రజలకు సేవ చేయాలన్న తపన, పేదలను ఆదుకోవాలన్న ఆకాంక్ష రేవంత్ రెడ్డిలో ఉన్నాయని అన్నారు. రేవంత్‌ను దగ్గరగా చూసిన వ్యక్తిగా ఆయనలో ఉదాత్తమైన ఆశయాలు ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా మిడ్జిల్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. రెండు దశాబ్దాల క్రితం తనను జడ్పీటీసీగా దీవించిన ఈ ప్రాంత ప్రజల చెంతకు, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా మారి కృతజ్ఞతలు చెప్పుకోవడానికి రావడం రేవంత్ రెడ్డి ఉన్నతమైన సంస్కారానికి మిగతా2లో...

## అభివృద్ధి కార్యాక్రమాల్లో వేగం పెంచాలి

● క్యూర్ పరిధిలో అర్బన్ హౌసింగ్‌కు అత్యంత ప్రాధాన్యత ● రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలకు ఆధునిక శాశ్వత భవనాలు ● ప్రభుత్వ ప్రాధాన్యతల అమలులో సమన్వయంతో పనిచేయాలి ● అధికార యంత్రాంగానికి మంత్రి పొంగులేటి దిశానిర్దేశం



**హైదరాబాద్,జూలై 4 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో వేగం పెంచాలని, ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. క్యూర్ పరిధిలో అఫర్డబుల్ ఎల్ఐజి అర్బన్ హౌసింగ్ స్కీమ్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణంపై శనివారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా పేదల సొంతింటి కలను నెరవేర్చాలన్న సంకల్పంతో గ్రామీణ ప్రాంతాలలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం విజయవంతమైంది. ఇది దేశానికే ఆదర్శంగా నిలిచింది. ఇదే స్పూర్తిని క్యూర్ పరిధిలో చేపట్టబోయే మిగతా2లో...




## భట్టి విక్రమార్క గోబెల్స్ ప్రచారం

● అప్పలపై తప్పుడు లెక్కలు ● రంకెలు వేసినంత మాత్రాన అంకెలు మారవు ● బిఆర్ఎస్ దిగిపోయేనాటికి అప్ప రూ.4.14 లక్షల కోట్లు మాత్రమే. ● మీడియా సమావేశంలో మండిపడ్డ హరీష్ రావు

**హైదరాబాద్,జూలై 4 :** బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మొత్తం అప్పు రూ. 5.16 లక్షల కోట్లు అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పిన మాటలు అవాస్తవమని మాజీ మంత్రి, ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ చేసిన రూ.15 వేల కోట్ల అప్పును కూడా బీఆర్ఎస్ ఖాతాలో చూపారని విమర్శిం చారు. రంకెలు వేసినంత మాత్రాన అంకెలు మారిపోవంటూ ఘాటుగా స్పందిం చారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లా డుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయేనాటికి చెల్లించాల్సిన మొత్తం అప్పు మిగతా2లో...

## రేవంత్ రెడ్డికి బండి శుభాకాంక్షలు



# మిడ్జిల్‌లో నాటిన మొక్క..మహావృక్షమైంది

(మొదటి పేజీ తరువాయి)

స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన నన్ను ఇక్కడి ప్రజలు అక్కున చేర్చుకున్నారు. నాది ఈ నియోజకవర్గం కాకపోయినా.. నమ్మకంతో గెలిపించారు. మీరు నాపై పెట్టిన నమ్మకమే.. ఇవాళ నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చిందని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు మండలాలు 2006లో డార్క్ మండలాలుగా ఉండేవి. నా రాజకీయ జీవితంలో కీలకమైన మిడ్జిల్ మండలానికి ఏదైనా చేయాల్సిన బాధ్యత నాపై ఉంది. ఈ మండలాన్ని దత్తత తీసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కోరుతున్నానని ప్రకటించారు. నేను ఏనాడూ పదవి, అధికారాన్ని దుర్వినియోగం చేయలేదు. వందేళ్లుగా కులగణన జరగలేదు. రాష్ట్రంలో కులగణన చేపట్టి దేశానికే దిక్సూచిగా నిలిచాం. దొర దురహంకారాన్ని మరోసారి బొందపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ కోసం పోరాడిన గద్దర్ అన్నను దొర గడీ ముందు గంటల కొద్దీ నిలబెట్టారు. రాష్ట్రంలో పదేళ్లపాటు పేదలకు సొంతింటి కల నెరవేరలేదు. ఈ ప్రభుత్వం గ్రామగ్రామాన ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి పేదల కలను సాకారం చేస్తోంది. రూ.70వేల కోట్ల అప్పు ఉన్న రాష్ట్రాన్ని రూ.8.50 లక్షల కోట్ల అప్పుల స్థాయికి దిగజార్చారు. కేసీఆర్ ఏ గ్రామంలోనైనా డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చారా? మూడెకరాల భూమి ఇచ్చారా? కోటి ఎకరాలకు నీరు ఇచ్చారా?ఇంటికో ఉద్యోగం ఇచ్చారా? అంటూ ప్రజలను ప్రశ్నించారు. ఇసుక దోపిడీకి అడ్డువచ్చిన నేరెళ్ల దళితులను లారీలతో తొక్కించారు. పదేళ్లు తన కుటుంబానికి, బంధువులకు తప్ప.. ఎవరికైనా ఉద్యోగాలు, పదవులు వచ్చాయా అని అన్నారు. కేసీఆర్ కుటుంబం దోపిడీలు, దొంగతనాలు మళ్లీ మొదలు కావడానికి ప్రజాపాలన పోవాలా? కేసీఆర్‌కు గజ్వేల్‌లో వెయ్యి ఎకరాల ఫామ్‌హౌస్ ఎలా వచ్చిందన్నారు. కేటీఆర్, కవిత, హరీశ్‌రావుకు రూ.వేల కోట్ల విలువైన భూములు, ఫామ్‌హౌస్‌లు ఎక్కడి నుంచి వచ్చాయని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మిడ్జిల్ డార్క్ మండల కాదు.. వెలుగు రేఖ అని నిరూపించాలన్నారు. 2006లో జెడ్పీటీసీగా తనపై పోటీ చేసిన రబ్బానీకి ప్రభుత్వ పదవి ఇస్తామని చెప్పారు. పేదల మధ్య పెరిగిన తనకు పేదల కష్టాలు, సమస్యలు తెలుసని అన్నారు. కానీ దొరలకు గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలనే ఆలోచన ఉండదన్నారు. అన్ని గ్రామాల్లో సమస్యలు పరిష్కారమైతే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క,ఎంపి మల్లు రవి, జితేందర్ రెడ్డి

# యుద్ధం వేళ ఇంధన సంక్షోభాన్ని అధిగమించాం

(మొదటి పేజీ తరువాయి)

శనివారం రాజస్థాన్‌లోని బాలోత్రా జిల్లా పచ్‌పద్రాలో దేశంలోని తొలి గ్రీన్‌ఫీల్డ్ సమగ్ర రిఫైనరీ-పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను మోడీ ప్రారంభించారు. సుమారు రూ.1.06 లక్షల కోట్ల విలువైన పెట్రోకెమికల్స్, రైల్వేలు, రహదారులు, మెట్రో, పునరుత్పాదక ఇంధనం, విద్యుత్ ప్రసార ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు కూడా నిర్వహించారు. మోడీ మాట్లాడుతూ.. దేశ ఇంధన భద్రత, పశ్చిమాసియా యుద్ధం సమయంలో భారత్ ఎదుర్కొన్న సవాళ్లు, వాటిని అధిగమించిన విధానంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియా యుద్ధం కారణంగా ప్రపంచ ఇంధన మార్కెట్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని ప్రధాని తెలిపారు. ఈ సమయంలో భారత్‌లో ఇంధన కొరత వస్తుందని కొందరు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ప్రతిపక్షాలను ఉద్దేశించి ఆరోపించారు. ఏప్రిల్ నుంచి జూన్ మధ్యకాలంలో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు భారీగా పెరగడంతో ప్రభుత్వ చమురు మార్కెటింగ్ సంస్థలు రూ.75 వేల కోట్లకు పైగా నష్టాన్ని భరించాయని తెలిపారు. ప్రజలపై భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం లీటరుకు రూ.10 ఎక్సైజ్ సుంకాన్ని కూడా తగ్గించిందని పేర్కొన్నారు. భారత్‌కు పెద్దగా చమురు నిల్వలు లేవని గుర్తుచేసిన ప్రధాని.. యుద్ధం సమయంలో ముడి చమురు ధర బ్యారెల్‌కు 70 డాలర్ల నుంచి 120 డాలర్లకు పెరిగిందన్నారు. కొన్ని దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు 40-50 శాతం పెరగడమే కాకుండా రేషన్ విధానం కూడా అమలు చేశారని చెప్పారు. అయితే భారత్‌లో మాత్రం ఒక్కరోజు కూడా ఇంధన కొరత తలెత్తలేదని స్పష్టం చేశారు. సంక్షోభానికి ముందు భారత్ కేవలం 25-26 దేశాల నుంచే ఇంధనం దిగుమతి చేసుకునేదని.. కానీ యుద్ధం ప్రారంభమైన తర్వాత భారత దౌత్యపరమైన ప్రయత్నాల వల్ల 40కిపైగా దేశాల నుంచి చమురు, ఇంధనం దిగుమతి చేసుకున్నామని ప్రధాని వెల్లడించారు. దేశ ప్రయోజనాలు, ప్రజల సంక్షేమమే భారత్‌కు అత్యంత ప్రాధాన్యం అనే సందేశాన్ని ప్రపంచానికి ఇచ్చామని అన్నారు. భారత్‌కు అవసర మైన ఎల్పీజీలో దాదాపు 60 శాతం దిగుమతుల ద్వారానే వచ్చేదని.. అందులో 90 శాతం హార్ముజ్ జలసంధి మార్గంలో గల్ఫ్ దేశాల నుంచే వచ్చేదని తెలిపారు. యుద్ధం కారణంగా సరఫరా దాదాపు నిలిచిపోయిన సమయంలో రిఫైనరీల సామర్థ్యాన్ని వినియోగించి కేవలం ఏడు రోజుల్లోనే దేశీయ ఎల్పీజీ ఉత్పత్తిని 35 వేల మెట్రిక్ టన్నుల నుంచి 54 వేల మెట్రిక్ టన్నులకు పెంచామని చెప్పారు. ఇప్పటివరకు ఎల్పీజీ ఉత్పత్తి చేయని కొన్ని రిఫైనరీలను కూడా ఈ అవసరానికి అనుగుణంగా మార్చినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా పైప్ ద్వారా సహజ వాయువు కనెక్షన్లను వేగంగా విస్తరించామని, 11 లక్షలకుపైగా కుటుంబాలకు కొత్త పీఎన్‌జీ కనెక్షన్లు అందించామని ప్రధాని వెల్లడించారు. మార్కెట్ అంచనాల ప్రకారం గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ ధర రూ.2,000 వరకు చేరే అవకాశం ఉన్నప్పటికీ.. ప్రస్తుతం రూ.950లోపే అందిస్తున్నామని పేర్కొన్నారు. పశ్చిమాసియా యుద్ధం 21వ శతాబ్దంలోనే అతిపెద్ద ఇంధన సంక్షోభానికి కారణమైందన్నారు. సమస్యను ముందుగానే అంచనా వేసి సరైన నిర్ణయాలు తీసుకున్నాం. దేశ వనరులను సమర్థంగా వినియోగించాం. దౌత్య శక్తిని సానుకూల ంగా ఉపయోగించాం. ఇది దేశ ఇంధన భద్రతను పెంచడంతో పాటు పెట్రోకెమికల్ రంగంలో స్వయం సమృద్ధికి దోహదపడుతుందని.. వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. అదనంగా జైపూర్ మెట్రో రెండో దశ, రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టులు, జాతీయ రహదారులు, బికానేర్ సోలార్ పార్కులు, విద్యుత్ ప్రసార లైన్లు సహా పలు అభివృద్ధి ప్రాజెక్టులను కూడా ప్రధాని దేశానికి అంకితం చేశారు.

# పార్లమెంట్ వర్షాకాల షెడ్యూల్ ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

చర్చోపచర్చలు, నిర్ణయాలు తీసుకునేందుకు ఈ సమావేశాలు వేదిక కానున్నాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఇక ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టే అవకాశముండగా దేశ ఆర్థిక వ్యవస్థ, జాతీయ భద్రత, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమం, ఇతర సమకాలీన అంశాలపై కూడా ఇరు సభల్లో విస్తృతంగా చర్చలు జరిగే అవకాశం ఉంది. అలాగే ప్రతిపక్ష పార్టీలు కూడా వివిధ ప్రజా సమస్యలను సభలో ప్రస్తావించే అవకాశముంది. ఇటీవలి పరిణామాలు, దేశీయ, అంతర్జాతీయ అంశాలతో పాటు పలు రాష్ట్రాలకు సంబంధించిన సమస్యలను కూడా ప్రతిపక్ష పార్టీలు ఈ సమావేశాల్లో ప్రస్తావించే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు ప్రభుత్వం కూడా తన కీలక విధానాలు, సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను సభ ముందుకు తీసుకురానుంది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముందు ముగియనున్న ఈ సమావేశాల్లో పలు కీలక నిర్ణయాలు, చర్చలు జరిగే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వర్షాకాల సమావేశాల్లో ఎన్డీఏ ప్రభుత్వం పలు కీలక బిల్లులను ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. ముఖ్యంగా రెండు రాజ్యాంగ సవరణ బిల్లులను తీసుకురానున్నట్లు తెలుస్తోంది. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజనను సవరణలతో మళ్లీ ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ బిల్లులో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీల సభ్యుల సంఖ్యను 50 శాతం పెంచే ప్రతిపాదన కూడా ఉండొచ్చని సమాచారం. ఇక ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వాన్ని పలు అంశాలపై నిలదీయడానికి సిద్ధమవుతున్నాయి. ముఖ్యంగా నీట్ ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారం, అయోధ్య రామమందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణలు, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్య వంటి అంశాలపై కేంద్రాన్ని ఇరుకున పెట్టేందుకు వ్యూహరచన చేస్తున్నట్లు సమాచారం. దీంతో ఈసారి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు హాట్ హాట్‌గా జరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

# సత్యసాయి ఆస్పత్రిని సందర్శించిన విజయ్ దేవరకొండ

## ఇక్కడ చిన్నారులకు హృద్రోగ చికిత్సలు చేయడం అభినందనీయం

## సత్యసాయి స్కూల్ విద్య వల్లనే ఇంతటి వాడినయ్యానని వెల్లడి




**సిద్దిపేట, జూలై 4 :** జిల్లాలోని కొండపాక సత్యసాయి సంజీవని శిశు హృదయాలయ హాస్పిటల్‌ను సినీ నటుడు విజయ్ దేవరకొండ, మాజీమంత్రి హరీశ్ రావు సందర్శించారు. ఆస్పత్రిలో 500 మంది చిన్నారులకు గుండె ఆపరేషన్లు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ప్రతి ఏటా 6000 గుండె ఆపరేషన్లు జరుగుతున్నాయని తెలిపారు. ఇక్కడెక్కడి నుంచో పిల్లలు సత్యసాయి ఆస్పత్రికి వచ్చి చికిత్స చేయించుకుంటున్నారన్నారు. ప్రతి మనిషి తనకు చేతనైన సాయం చేయాలని... మనం చేసిన మంచే చివరకు మిగులుతుందని చెప్పుకొచ్చారు. తన ఏడాది జీతాన్ని ఈ దేవాలయానికి విరాళంగా ఇస్తున్నట్లు హరీశ్ ప్రకటించారు. పుట్టిన బిడ్డ గుండెలో రంధ్రం ఉంది, ప్రాణాలు నిలవడం కష్టం అన్న స్థితిలో వారికి ప్రాణాలు పోస్తే.. ఆ చిన్నారి ప్రాణాలతో పాటు వారి తల్లిదండ్రులు ప్రాణాలనూ కాపాడినట్లు అవుతుందన్నారు. ఈ ఆస్పత్రిని రాబోయే రోజుల్లో రీసెర్చ్ సెంటర్‌గా అభివృద్ధి చేస్తామని చైర్మన్ చెప్పారన్నారు. తెలంగాణ నుంచి స్వతహాగా హీరోగా ఎదిగిన వ్యక్తి విజయ్ దేవరకొండ అని.. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే స్వభావం ఆయనదని కొనియాడారు. కరోనా సమయంలో వేలాది మందికి సాయం అందించారని గుర్తుచేశారు. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు సత్యసాయి స్కూల్లోనే విజయ్ దేవరకొండ చదివారన్నారు. ఇక్కడ కులం, మతం లేదని.. ఆపదలో ఉన్న పిల్లలకు సేవలందిస్తున్నారని హరీశ్ రావు పేర్కొన్నారు. అనంతపురంలో ఓ వ్యక్తి ఏర్పాటు చేసిన వ్యవస్థ ఎన్నో రకాల సేవలందిస్తోందని హీరో విజయ్ దేవరకొండ అన్నారు. 'ఈరోజు నేను ఇలా ఉన్నానంటే సత్యసాయి స్కూల్లో అందించిన విద్యే కారణం. కొందరు వ్యక్తులు చూపించే ప్రేమ, దయ వల్ల అనేక మంది జీవితాలు మారిపోతాయి. అలాంటి ప్రేమను చూపించిన గొప్ప వ్యక్తి సత్యసాయి. ఇక్కడ చికిత్స పొందిన చిన్నారులు రేపు ఎలాంటి మార్పులు తీసుకొస్తారో సమాజం చూస్తుంది. ఒక లీడర్ తీసుకున్న నిర్ణయం ఈ ప్రాంతానికి, పిల్లల వైద్యానికి ఎంతో మేలు చేస్తోంది. హరీశ్ రావు తీసుకున్న నిర్ణయం, శ్రమ వల్ల ఇంత గొప్ప ఆస్పత్రి ఇక్కడికి వచ్చింది. చైర్మన్ శ్రీనివాస్, ఆయన వైద్య బృందం చేస్తున్న సేవలు వెలకట్టలేనివి' అని విజయ్ దేవరకొండ కొనియాడారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో గుండె చికిత్సలు పొందుతున్న చిన్నారులతో వారిద్దరూ కాసేపు సరదాగా గడిపి ముచ్చటించారు. తనకు హరీష్ రావు అన్న అంటే ఎంతో అభిమానమని, ఆయన్ను 'సిద్ధిపేటకా షేర్' అని సంబోధిస్తూ కొనియాడారు. రాజకీయాలకు అతీతంగా, నిస్వార్థంగా పిల్లల గుండె జబ్బుల నివారణకు మరియు సమాజ సంక్షేమం కోసం హరీష్ రావు చేస్తున్న కృషి అభినందనీయమని విజయ్ దేవరకొండ కొనియాడారు. పేద పిల్లల గుండె ఆపరేషన్లకు ఆయన అందిస్తున్న సాయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, ఇలాంటి నాయకులు జనరేషన్‌కు ఒక్కరే ఉంటారని ప్రశంసించారు. చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో పాల్గొనడం, హరీష్ రావు చేస్తున్న ప్రజా సేవను ప్రత్యక్షంగా చూడడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని విజయ్ దేవరకొండ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ప్రజారోగ్య పరిరక్షణకు పకడ్బందీ చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

కల్తీ ఆహార పదార్థాలపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతరం తనిఖీలు చేపట్టాలని సిఎస్ పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో శనివారం సిఎస్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్ కంట్రోలర్ విభాగం, ఫుడ్ సేఫ్టీ విభాగాలు సమన్వయంతో పని చేస్తూ రాష్ట్రంలో ఆహార భద్రతా ప్రమాణాల అమలు, నాణ్యతలపై నిరంతరం తనిఖీలు నిర్వహించి ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు ఉన్న రెండు విభాగాలను ఏకతాటిపై నడిపేందుకు తగిన ప్రతిపాదనలను వారం రోజుల్లోగా సిద్ధం చేయాలని సిఎస్ సూచించారు. దీంతో ఆయా విభాగాలు సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు అవకాశం ఉందన్నారు. ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్న విధానాన్ని అధ్యయనం చేసి మన రాష్ట్రంలో కూడా తగిన విధంగా అమలు చేసేందుకు తగిన ప్రణాళికలను రూపొందించాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు నమోదైన కేసులు, వాటి పురోగతి, సిబ్బంది తదితర అంశాలపై చర్చించారు. సిఎం సలహాదారు, ఎక్స్-అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డిజిపి సి.వి.ఆనంద్, సిఎంఒ ప్రిన్సిపల్ సెక్రటరీలు శేషాద్రి, ఎన్.శ్రీధర్, జిఎడి ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీం, అడిషనల్ డిజి(ఇంటెలిజెన్స్) విజయ్ కుమార్, వైద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా చొంగ్తూ, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, వైద్యశాఖ కమిషనర్ సంగీతా, డ్రగ్ కంట్రోలర్ డిజి అవినాష్ మొహంతి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నిజమైన ప్రజానాయకుడు మన రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

నిదర్శనమని కొనియాడారు. కేవలం అధికారుల సలహాలకే పరిమితం కాకుండా, పేదోడి కష్టాలు స్వయంగా తెలిసిన నాయకుడిగా రేవంత్ రెడ్డి క్షేత్రస్థాయిలో అద్భుతమైన ప్రజాపాలన అందిస్తున్నారని, ప్రకృతి కూడా ఆశీర్వదించేంత మంచి సంకల్పంతో ఆయన నిరంతరం ప్రజల కోసమే పరితపిస్తున్నారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆకలి లేని సమాజమే లక్ష్యంగా కోటి పదిహేను లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని, అలాగే 27 లక్షల మంది విద్యార్థులకు పాఠశాలల్లో పౌష్టికాహారం అందించడం ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధతను చాటుతోందని భట్టి విక్రమార్క వివరించారు. నిరుపేదలకు అండగా ఇందిరమ్మ ఇళ్లు, మహిళల ఆర్థిక స్వావలంబన కోసం అక్కాచెల్లెమ్మలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ ప్రజా సంక్షేమమే అజెండాగా ఈ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గత పాలకుల హయాంలో నిరంతరం భయంతో బతికిన తెలంగాణ ప్రజలకు, నేడు నిజమైన స్వేచ్ఛా స్వతంత్ర జీవనాన్ని ప్రసాదించిన ధీశాలి రేవంత్ రెడ్డి అని డిప్యూటీ సీఎం కొనియాడారు.

# అభివృద్ధి కార్యాక్రమాల్లో వేగం పెంచాలి

(మొదటి పేజీ తరువాయి)

అఫర్డబుల్ ఎల్ఐజి అర్బన్ హౌసింగ్ పై కూడా చూపించాలన్నారు. క్యూర్ పరిధిలో పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకొని పేదలు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలో ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఆలోచనల మేరకు రెవెన్యూ , హౌసింగ్ విభాగాల అధికారులు సమిష్టిగా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వీలైనంత త్వరితగతిన పేదలకు ఇళ్లు అందించే విధంగా స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఇప్పటికే ఖరారైన స్థలాలలో పొజిషన్ తీసుకొని ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన కార్యాచరణను వేగవంతంగా రూపొందించాలి. ఇంకా కొన్ని నియోజకవర్గాలలో స్థలాలను గుర్తించి తక్షణమే ఖరారు చేయాలి. క్యూర్ పరిధిలోని 26 నియోజకవర్గాలకు గాను ప్రతి నియోజకవర్గంలో తొలి విడతలో 500 ఇళ్లు నిర్మిస్తున్నాం. ఈ ఇళ్లకు సంబంధించి టెండర్లను వీలైనంత త్వరలో ఖరారు చేస్తాం అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పది ఆర్డీవో, 107 తహశీల్దార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్‌కు సంబంధించి రెండు డిఐజి , నాలుగు జిల్లా సబ్ రిజిస్ట్రార్ 52 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మిస్తున్నాం. ఈ భవనాలన్నీ ఒకే డిజైన్‌లో ఉంటాయన్నారు. ఈ భవనాలన్నీ ఒకే నమూనాలో, ఆధునిక సదుపాయాలతో, ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా నిర్మిస్తున్నాం. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ ఆదా, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలతో సోలార్ పార్కింగ్ సదుపాయాలు కల్పిస్తాం' అని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ కార్యదర్శి వి.పి. గౌతమ్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# భట్టి విక్రమార్క గోబెల్స్ ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

రూ.4.14 లక్షల కోట్లు మాత్రమే. కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్ వంటి పథకాలను కేసీఆర్ అమలు చేశారు. నిధులు లేవని కేసీఆర్ ఏనాడూ సంక్షేమ పథకాలను ఆపలేదు. ఎన్నో చేస్తామని ఆనాడు కాంగ్రెస్ నేతలు బాండ్లు రాసిచ్చారు. కాంగ్రెస్ నేతల అనుభవం స్కామ్‌లు చేసేందుకే ఉపయోగపడుతోందని విమర్శించారు.రాష్ట్ర అప్పులపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అసత్యాలు చెబుతున్నారని, హామీల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని హరీశ్ రావు అన్నారు. రాష్ట్రంలో లేని అప్పులను ఉన్నట్టుగా చూపిస్తూ కాంగ్రెస్ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం ఎదుర్కొంటున్న వైఫల్యాల నుంచి, తమపై జరుగుతున్న డ్యామేజ్ నుంచి తప్పించుకునేందుకే భట్టి విక్రమార్క ఇప్పుడు కొత్త డ్రామాలకు తెరలేపారని, అందులో భాగమే ఇలా మాట్లాడుతున్నారని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ప్రజలను ఆకట్టుకోవడానికి కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా హామీలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయలేక చేతులెత్తేస్తూ ఇలాంటి కుంటిసాకులను చెబుతున్నారు. ప్రజలను నమ్మించి ఓట్లు రాబట్టుకునేందుకే ఆనాడు గ్యారంటీ కార్డులు పంచారు. తీరా ఇప్పుడు వాటిని అమలు చేయాల్సి వచ్చేసరికి రోజుకో మాట, పూటకో సాకు చెబుతూ కాలయాపన చేస్తున్నారు. కాంగ్రెస్ నేతలు కోపంతో ఊగిపోయినంత మాత్రాన వాస్తవాలు మారిపోవు. ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే కాంగ్రెస్ ఈ విధమైన రాజకీయ ఎత్తుగడలు వేస్తోందని అన్నారు.

# రేవంత్ రెడ్డికి బండి శుభాకాంక్షలు



**హైదరాబాద్, జూలై 4 :** ప్రజా జీవితంలో రెండు దశాబ్దాలు పూర్తి చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి బండి సంజయ్ శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్, రేవంత్‌రెడ్డి ఇద్దరూ కూడా కష్టపడి పైకొచ్చినవారే అని అన్నారు. సీఎం రేవంత్ 6 గ్యారంటీలు అమలు చేయాలని కోరారు. సర్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు.హిందువుల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని కేంద్ర మంత్రి విమర్శించారు. ఇదే జరిగితే తెలంగాణలో హిందువులే మైనారిటీలయ్యే ప్రమాదం ఉందన్నారు. మజ్లిస్‌తో కుమ్మక్కై హిందువుల ఓట్లు తొలగించే కుట్ర జరుగుతోందని మండిపడ్డారు. అధికారులకు

# ఉదయం పది అయిన విద్యార్థులకు రని ఆర్టీసీ బస్సు లు యు ఎస్ ఎఫ్ ఐ జగన్.






మన ప్రజవాని మెదక్ ప్రతినిధి (జూలై. 4)కాజిపల్లి రోడ్డు మీద విద్యార్థులతో ధర్నా డీఎం మేడం స్పందించి బస్సు లను సమయానికి నడిపించాలి యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు జగన్ మెదక్ రాజుపాల్లి హై స్కూల్ విద్యార్థులకు సమయానికి ఆర్టీసీ బస్సు లు రావడం లేదని యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు జగన్ అన్నారు ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల సమస్యలు తెలుసుకొని రోడ్డు మీద విద్యార్థులతో కలిసి ధర్నా చేస్తూ జగన్ మాట్లాడుతూస్కూల్ విద్యార్థులకు సమయానికిమెదక్ జిల్లా లో బస్సు లు రావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు స్కూల్ టైమ్ తొమ్మిధి గంటలకు ఉంటే విద్యార్థులు పది గంటలకు వెళ్తున్నారని ఆయన అన్నారు. పాస్ట్ క్లాస్ మిస్ అవుతున్నారని అన్నారు డిఎం మేడం వెంటనే స్పందించి బస్సు లను సమయానికి నడిపించే విధంగా చూడాలని అన్నారు. కనీసం బస్టాండ్ లేని పరిస్థితి ఉందని వర్షం వస్తే తడిసి పోయే విధంగా వున్నారని అన్నారు ఎమ్మెల్యే చొరవ తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన తెలియజేశారు .

# లిఫ్ట్ ఇరిగేషన్ రైతుల ఖాతాలోకి నష్టపరిహారం..

- పాలేరు జలాలు మోతే మండలానికి రాబోతున్నాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



ప్రజావాణి మోతే జూలై 04:మోతె మండలంలో ఇటీవల 242 కోట్లతో మంజూరు చేసిన లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సంబంధించి రైతుల నుండి భూ సేకరణ చేసి వారికి నష్టపరిహారం రైతుల ఖాతాలో పైసలు జమ చేసిన సందర్భంగా గౌరవ నీటి పారుదల శాఖ మంత్రివర్యులు అపర భగీరథులు అభివృద్ధి ప్రదాతలు గౌ.శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు MLA పద్మావతి రెడ్డి లకు స్వాగతం పలికి ధన్యవాదాలు తెలిపిన మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి. ఇట్టి కార్యక్రమం లో ~ూ×జజ సబ్యులు రాం రెడ్డి సర్వోత్తమ రెడ్డి గారు, మాజీ జడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య గౌడ్, మరియు వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, గ్రామ శాఖ అధ్యక్షులు, మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారుద

# స్వామి వివేకానంద ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి.

- మంథని భారతీయ జనతా పార్టీ.



మన ప్రజావాణి. మంథని ప్రతినిధి. మంథనిలో ఈరోజు భారత జాతి బిడ్డ దేశ సంప్రదాయాన్ని ఈ దేశ ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద 124వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మంథని పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సబ్బని సంతోష్ పెద్దపల్లి జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ బోగోజు శ్రీనివాస్ అతను మాట్లాడుతూ భారత యువత ఈ దేశానికి ఆయువు పట్టు అని యువత సింహం లాగా బతకాలని ఈ దేశశీ లో గురు స్ధానంలాగా ఉండాలని దేశ యువత అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నార మల్ల కృష్ణ సామల అశోక్ పార్వతీ విష్ణు శ్రీనివాస్ స్వామి వివేకానంద అభిమానులు పాల్గొన్నారు

# మంథనిలో స్వామి వివేకానందకు ఘన నివాళి



మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 4, ప్రజావాణి: స్వామి వివేకానంద 124వ వర్ధంతి సందర్భంగా మంథని బస్టాండ్ ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా విగ్రహ ఫౌండర్ అండ్ చైర్మన్ బెజ్జంకి డిగంబర్ మాట్లాడుతూ యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. భారత సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడిగా ఆయనను కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ మాజీ పట్టణ అధ్యక్షుడు బూడిద తిరుపతి, కాంగ్రెస్ నాయకుడు ఏల్పుల సత్యం, ఆర్ఎస్ఎస్ ప్రముఖుడు కనుకుంట్ల స్వామి, మంథని రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సమస్యలు పరిష్కరించాలి :తేజవత్ నాగరాజు



నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి జూలై 4:భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు తేజవత్ నాగరాజు ఆధ్వర్యంలో మండల సమావేశం స్థానిక మండల పార్టీ కార్యాలయంలో జరిగింది దీనికి ముఖ్య అతిధిగా బీజేపీ మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ నేలకొండపల్లి మండలం లోని ఉన్న గిరిజన సమస్య పరిష్కారం కోసం బీజేపీ నేలకొండపల్లి మండల కమిటీ ఎల్లపుడు వారికి అండగా ఉంటుందని అన్నారు, గిరిజనలకు ఇళ్ళు లేని వారికీ ఇళ్ళు, డబుల్ బెదురూమ్ నిర్మించి ఇవ్వాలని, గిరిజనులకు ఇస్తా అన్న మూడు ఎకరాల భూమి భూమి లేనివాళ్లకు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమం లో బీజేపీ గిరిజన నాయకులు బానోత్ శ్రీనివాస రావు, తేజవత్ హనుమంత్, మూడు రమేష్, తేజవత్ గోపి, తేజవత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఆదర్శ ఐక్యరాజ్యసమితి కార్యక్రమంలో 9 మంది మెదక్ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

- అదనపు కలెక్టర్ నగేష్



ప్రజావని మెదక్ ప్రతినిది. జులై.4. రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలకు మొదటి సారిగా నిర్వహించిన ఆదర్శ ఐక్యరాజ్యసమితి కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన తొమ్మిది మంది విద్యార్థులను జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేష్ విద్యార్థులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థులలో నాయకత్వ పటిమను వెలికి తీసేందుకు, అంతర్జాతీయ పరిజ్ఞానాన్ని కలిగించేందుకు ఇవి ఎంతగానో ఉపయోగ పడుతుందని వారు పేర్కొన్నారు. విద్యార్థులలో భావవ్యక్తీకరణ నైపుణ్యం వెల్లి విరవాలంటే ఇలాంటి కార్యక్రమాలతో పాటు మాదిరి పార్లమెంట్ వంటి కార్యక్రమాలను మండల, జిల్లా స్థాయిలో కూడా నిర్వహించాలని జిల్లా విద్యాధికారి రాజుగారు సోషల్ ఫోరం సభ్యులకు సూచించారు. అదేవిధంగా రాష్ట్రస్థాయి లో విజేతలుగా నిలిచిన తొమ్మిది మంది విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా వారు రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిచేందుకు వారిని ప్రోత్సహిస్తూ ముందుండి నడిపించినటు వంటి గైడ్ టీచర్లను శాలువాలతో సన్మానించడం జరిగింది. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఆదర్శ ఐక్యరాజ్యసమితి కార్యక్రమాన్ని రాష్ట్రస్థాయిలో పాఠశాల విద్యాశాఖ మరియు తెలంగాణ సాంఘిక శాస్త్ర పోరం సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాదులోని రాజేంద్రనగర్ TGIRD లో మే నెలలో నిర్వహించారు. ఈ రాష్ట్రస్థాయి సమావేశానికి మొత్తం తెలంగాణ రాష్ట్రంలోని 23 జిల్లాల నుండి ప్రతి జిల్లాకు పది మంది వివిధ దేశాల ప్రతినిధులుగా ఒకరు అంతర్జాతీయ ప్రెస్ మండలి సభ్యులుగా విద్యార్థులు హాజరయ్యారు. ఈ మొత్తం మంది విద్యార్థులను ఐదు కమిటీలుగా ఏర్పాటు చేయడం జరిగింది. మెదక్ జిల్లాకు ఐక్యరాజ్యసమితి బాలల నిధి అనే కమిటీలో దోపిడీ, అక్రమ రవాణా, కార్మిక దోపిడీలను నివారించడానికి మరియు ప్రతిస్పందించడానికి బాలల రక్షణ చట్రాన్ని మెరుగుపరచడం అనే అంశాన్ని కేటాయించడం జరిగింది. ఈ అంశంలో నాలుగు విభాగాలలో 10 ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు కేటాయించడం జరిగింది. అందులో 8 మంది విద్యార్థులు మెదక్ జిల్లాకు చెందిన వారే విశేషం.ఈ అంశంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముస్లాపూర్ అల్లాదుర్గుకు చెందిన పల్లె పూజ శ్రీ టర్కీ దేశ ప్రతినిధిగా వ్యవహరించి ఉత్తమ డెలికేట్ అవార్డును పొందడం జరిగింది. అదేవిధంగా రెండు హై కమండెషన్ అవార్డులలో రెండూ మెదక్ జిల్లా విద్యార్థులకే దక్కటం అభినందనీయం అందులో శంకరంపేట ఆర్ మోడల్ స్కూల్ కు చెందిన బి అభిజ్ఞ ఎమన్ దేశానికి ప్రతినిధిగా, నర్సాపూర్ జక్కపల్లి మోడల్ స్కూల్ విద్యార్థి ఎల్ వనిశిక థాయిలాండ్ దేశానికి ప్రతినిధిగా వ్యవహరించి ఈ అవార్డులను పొందారు. స్పెషల్ మెన్షన్ అవార్డుల్లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూచన్ పల్లి హవేలీ ఘన్పూర్ మండలానికి చెందిన కే అభినయ వియత్నాం ప్రతినిధిగా వ్యవహరించి ఈ అవార్డును గెలుచుకున్నారు. అదేవిధంగా హానరబుల్ మెన్షన్ లో భాగంగా ఐదు అవార్డులలో నాలుగు మెదక్ జిల్లాకే దక్కాయి నర్సాపూర్ జక్కపల్లి మోడల్ స్కూల్ కు చెందిన ఆర్సియా ఫాతిమా ఉగాండాకు ప్రతినిధిగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాళ్ళకల్ మనోహరాబాద్ మండలానికి చెందిన పావులే ఐశ్వర్య యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా కు ప్రతినిధిగా , యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కు ప్రతినిధిగా ~ూ సమీక్ష , టి జి ఆర్ ఎస్ గర్ల్స్ మెదక్, వార్డు నెంబర్ వన్ గాంధీనగర్ కు చెందిన తోవల్లి జయశ్రీ యునైటెడ్ కింగ్డమ్ ప్రతినిధిగా వ్యవహరించి ఈ అవార్డులను పొందారు. అదేవిధంగా అంతర్జాతీయ ప్రెస్ లో స్పెషల్ మెన్షన్ అవార్డులో భాగంగా శంకరంపేట ఆర్ మాడల్ స్కూలుకు చెందిన చైతన్య తేజ కు ఈ అవార్డు దక్కింది.ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శనం మూర్తి, సాంఘిక శాస్త్ర జిల్లా ఫోరం అధ్యక్షులు తిరునగరి నర్సింలు, సోషల్ ఫోరం రాష్ట్ర బాధ్యులు ఉన్నం రవిబాబు, సోషల్ ఫోరం జిల్లా కోశాధికారి సత్యనారాయణ, గైడ్ టీచర్లు పాల్గొన్నారు

# డెంగ్యూపై ప్రజల్లో చైతన్యం పెంచాలి

- చౌడేపల్లి పీహెచ్‌సీలో అవగాహన ర్యాలీ, సదస్సు



మన ప్రజావాణి చౌడేపల్లి, జూలై 4డెంగ్యూ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ దోమల నివారణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మోనా సూచించారు. డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాల సందర్భంగా శనివారం పుంగనూరు సబ్ యూనిట్ పరిధిలోని చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీతో పాటు ప్రజలకు ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూలై 1 నుంచి 31 వరకు డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డెంగ్యూ అనేది ఏడిస్ దోమ కాటు వల్ల వ్యాపించే వైరల్ జ్వరమని, అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కళ్ల వెనుక నొప్పి, కీళ్ల నొప్పులు, వాంతులు, వికారం, శరీరంపై ఎర్రటి దద్దుర్లు వంటి లక్షణాలు కనిపిస్తాయని వివరించారు.ఏడిస్ దోమలు మురికి నీటిలో కాకుండా స్వచ్ఛమైన నిల్వ నీటిలోనే పెరుగుతాయని, ఇంటి పరిసరాల్లో కూలర్లు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పూల కుండీలు వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. నిద్రించే సమయంలో దోమతెరలు ఉపయోగించడం, పూర్తి చేతుల దుస్తులు ధరించడం, దోమల నివారణ క్రీములు వినియోగించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.జ్వరం వచ్చిన వెంటనే స్వీయ వైద్యం చేయకుండా సమీప ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్యుల సలహా మేరకు రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. డెంగ్యూ బాధితులు కొబ్బరి నీరు, పండ్ల రసాలు, తగినంత మంచినీరు తీసుకోవడం ద్వారా శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవాలని తెలిపారు. అలాగే మలేరియా, చికున్‌గున్యా, మెదడువాపు, బోధకాలు వంటి వ్యాధులు, వాటి నివారణ చర్యలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పుంగనూరు సబ్ యూనిట్ అధికారి జి. గంగయ్య, పీహెచ్ఎన్ గంగులమ్మ, సూపర్వైజర్ సుమతి, ఎల్‌టీఈ హేమంత్, ఫార్మసిస్ట్ జయమ్మ, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# 97 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జులై 4 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి ) ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన తాగునీటి సరఫరా, మురుగునీటి పారుదల సౌకర్యాలను కల్పించేందుకు వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ రామంతపూర్ డివిజన్ లో మొత్తం రూ.97 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ప్రారంభించిన అభివృద్ధి పనులు నెహ్రూ నగర్‌లో 100 మి.మీ. వ్యాసం వాటర్ లైన్ పనులు రూ.8 లక్షలు బాలాజీ నగర్ శ్రీరామ కాలనీలో 100 మి.మీ. వ్యాసం వాటర్ లైన్ పనులు రూ.15 లక్షల శ్రీనగర్ కాలనీలో 300 మి.మీ. వ్యాసం సీవరేజ్ లైన్ పనులు రూ.10 లక్షల సత్యనగర్‌లో 200 మి.మీ. వ్యాసం సీవరేజ్ లైన్ పనులు రూ.24 లక్షల లక్ష్మీ శ్రీకాంత్ నగర్‌లో 300/200 మి.మీ. వ్యాసం సీవరేజ్ లైన్ పనులు రూ.40 లక్షలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీటి సరఫరా, మురుగునీటి పారుదల వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ రవీందర్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు గారి జయంతి సందర్బంగా ఆ పోరాట యోధునికి నా ఘన నివాళులు అర్పిస్తున్నాను ఆదివాసి చెంచు గిరిజన మహిళలు



నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్ట్ జూలై 4 (ప్రజావాణి ) శ్రీశైలం మేకల బండ స్థానిక కమిటీ హాల్లో అల్లూరి సీతారామరాజు గారి జయంతి సందర్భంగా వాణి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది అనంతరం కొమరం భీం ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై ఆశీర్వాదం మాట్లాడుతూ స్వేచ్ఛ కోసం బ్రిటిష్ పాలనను ధైర్యంగా ఎదిరించి, గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆయన పోరాటం ఒక ఉద్యమం మాత్రమే కాదు... తెగువ, త్యాగం, దేశభక్తి ఎన్నటికీ ఓడిపోవని ప్రపంచానికి చాటి చెప్పిన చరిత్ర.స్వేచ్ఛను కాపాడుకోవాలంటే బాధ్యతతో జీవించాలి... దేశాన్ని బలంగా నిలబెట్టాలంటే సేవాభావంతో ముందుకు సాగాలి...సమాజం కోసం నిలబడటమే నిజమైన దేశభక్తి అని అల్లూరి సీతారామరాజుజీవితం మనకు నేర్పుతోంది.ఆ మహావీరుడి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని, న్యాయం, సేవ, దేశభక్తి విలువలను ఆచరిస్తూ వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరం భాగస్వాములం కావాలని ఆకాంక్షిస్తు న్నాను. ఆదివాసి గిరిజన హక్కుల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేశారు అల్లూరి చేసిన త్యాగం ఆదివాసులకు ఒక హక్కుగా తమ వారికి స్వేచ్ఛ కల్పించారు ఈనాడు పాలకులు అడవి హక్కుల చట్టాన్ని ఆర్టికల్ 170 రద్దు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని నూటికి ఎనభై శాతం చెంచు గిరిజన గుడాల్లో కరెంటు మంచినీళ్లు వైద్యం ఇప్పటికీ సరైన ఇల్లు లేవని గత 50 ఏళ్లు కట్టిన ఇళ్లల్లో నివాస ముంటున్నారని ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితిలో ప్రాణాలు నరి చేతుల్లో పెట్టుకొని ఆ ఇళ్లల్లో చెంచు గిరిజల్లు నివాసం ఉంటున్నారని. అడవి హక్కుల చట్టం ఇంటి పట్టాలు ఉన్నప్పటికీ ఇల్లు కట్టుకోలేక ఫారెస్ట్ అధికారులు పర్మిషన్ ఇవ్వట్లేదు ఇప్పటికీ చిన్నారుల చెంచు గిరిజన గుడాల్లో విద్యుత్ కరెంటుకు నోచుకోలేదు. ఇలాంటి చెంచుగూడాలు అనేకం ఉన్నాయని ఇప్పటికీ చెంచులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసే విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఈ సందర్భంగా ఆయన అల్లూరి స్ఫూర్తితో ఆదివాసి చర్చి గిరిజనులు తమ హక్కుల కోసం పోరాటం చేయాలని జయంతి సందర్భంగా ఆదివాసి చెంచు గిరిజనులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో శ్రీశైలం టెస్ట్ బోర్డ్ నెంబర్ గుండ్ల గంగమ్మ శివపార్వతుల సంచి గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు తోకల కామేశ్వరి పార్వతి వీరమ్మ భూమని రాజు నాగరాజు టీడీపీ ప్రెసిడెంట్ గుండ్ల మల్లికార్జున. కుడుముల వీరయ్య. చెంచు గిరిజనులు తదితరులు పాల్గొన్నారు

# పేట పట్టణంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు

**జగ్గయ్యపేట జులై 4 మన ప్రజావాణి వార్త:** ప్రజానాయకుడు, నిరుపేదల హక్కుల కోసం నిరంతరం పోరాడిన దివంగత శ్రీ వంగవీటి మోహన రంగా జయంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసం నుండి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కోదాడ రోడ్డులో ఉన్న శ్రీ వంగవీటి మోహన రంగా విగ్రహం వద్దకు చేరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ,శ్రీరాం చిన్నబాబు తెలుగుదేశం పార్టీ కాపు నాయకులతో కలిసి వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జీవితాంతం పోరాడిన గొప్ప



ప్రజానాయకుడు వంగవీటి మోహన రంగా ని కొనియాడారు.

సమాజంలోని బడుగు, బలహీన వర్గాల పట్ల ఆయన చూపిన అంకితభావం, ప్రజల కోసం చేసిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజల పట్ల నిబద్ధత, ధైర్యసాహసాలు, న్యాయం కోసం రాజీ పడని వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శమని అన్నారు.వంగవీటి మోహన రంగా ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రజాసేవే పరమావధిగా భావించి ప్రజలతో మమేకమై పనిచేసిన నాయకుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ కొండయ్య మరియు తెలుగుదేశం పార్టీ కాపు నాయకులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వంగవీటి మోహన రంగా కి ఘనంగా నివాళులర్పించారు.

# ఖానాపూర్‌లో వర్షపు నీటితో దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మతులు









**మంథని నియోజక వర్గం ప్రతినిధి, జూలై 4 ప్రజావాణి:** మంథని మండలం ఖానాపూర్ గ్రామంలో కురిసిన భారీ వర్షాల కారణంగా రోడ్డుపై నీరు నిలిచి ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ సంగెం అరుణ గట్టయ్య దృష్టికి తీసుకెళ్లగా,ఆమె వెంటనే స్పందించి టిప్పర్ ద్వారా కంకర చిప్స్ తెప్పించి ట్రాక్టర్ సహాయంతో చిప్స్ వేయించి రోడ్డును ప్రయాణానికి అనుకూలంగా మార్చే చర్యలు చేపట్టారు. గ్రామ ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి తాత్కాలిక పరిష్కారం కల్పించిన సర్పంచ్‌కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# కాశీబుగ్గ లోని కిడ్నీ ఆసుపత్రి ను పరిశీలించిన జిల్లా జడ్జి జూ నైద్ మహమ్మద్ మౌలానా..

- కిడ్నీ రోగులకు అందిస్తున్న సేవలను జిల్లా జడ్జికు వివరించిన వైద్యులు
- కిడ్నీ వ్యాధి బాదితుల కుటుంబ సభ్యులతో వివరాలు అడిగి తెలుసుకున్న జడ్జి మౌలానా ...

**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ లోని కిడ్నీ ఆసుపత్రి ను జిల్లా జడ్జి జూ నైద్ మహమ్మద్ మౌలానా అలాగే సీనియర్ సివిల్ జడ్జి కె.హరిబాబు వారితో పాటు పలాస సివిల్ జడ్జి యు. మాధురి లు అలాగే రీసెర్చ్ సెంటరు ను సందర్శించారు . ఈ సందర్భంగా ఆసుపత్రిలో కిడ్నీ రోగులకు అందిస్తున్న సేవలను గురించి మెడికల్ సూపరెండంట్ జిల్లా జడ్జి కు తెలియ జేశారు.కిడ్నీ హాస్పిటల్ ను సందర్శించిన జిల్లా జడ్జి కాశీబుగ్గ లో గల కిడ్నీ హాస్పిటల్ ను మరియు రీసెర్చ్ సెంటర్ ను శనివారము జిల్లా ప్రధాన న్యాయమూర్తి జూనైద్ మొహమ్మద్ మౌలానా, ఈ సందర్భంగా జిల్లా జడ్జి జూనైద్ అహ్మద్ మౌలానా డయాలసిస్ వార్డులను, ఇన్ పేషెంట్ వార్డులను పరిశీలించి వారికి అందిస్తున్న వైద్య సదుపాయాలను మరియు అక్కడ ఉన్న వైద్య పరీక్షలను పరిశీలించారు .కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న వారికి ప్రభుత్వం అందిస్తున్న సేవలను డాక్టర్లు జిల్లా జడ్జికి వివరించారు ఈ సందర్భంగా అక్కడే ఉన్న ఈ బాధితుల కుటుంబ



సభ్యులతో మాట్లాడుతూ వారు అక్కడికి ఏ విధంగా చేరుకుంటున్నారో రవాణా సౌకర్యాలు వల్ల ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు హాస్పిటల్ యొక్క ఆర్. ఎం. ఓ., మెడికల్ సూపర్ డెంట్ ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న వారికి ప్రభుత్వం అందిస్తున్న వైద్య సదుపాయాలను తెలియచేయపరిచారు .ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ సౌమిని, శ్రీకాకుళం, హాస్పిటల్ యొక్క ఆర్ఎంఓ శ్రీహరి బాబు, సూపర్డెంట్ డాక్టర్ శరత్ జోత్స్న, డాక్టర్ రామ్ నరేష్, కాశీబుగ్గ సీఐ.రామకృష్ణ ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..





# యుగపురషుడు స్వామి వివేకానంద : బిజెపి మండల అధ్యక్షుడుపాగర్తి సుధాకర్

**నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి జూలై 4 శనివారం :**భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద వర్ధంతి ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివ్వాళ్ళు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ భారతీయ



సంస్కృతిని, సనాతన ధర్మాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన ఆ యుగపురుషుడు స్వామి వివేకానంద అని అన్నారు,ఆయన "రామకృష్ణ మిషన్" ను స్థాపించి దీని ద్వారా విద్య, వైద్యం, ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయక చర్యలు వంటి ఎన్నో సామాజిక సేవలను అందించడం ప్రారంభించారని,దీని ప్రధాన కార్యాలయం పశ్చిమ బెంగాల్‌లోని బేలూరు మఠంలో ఉందని అన్నారు,యువతను మేల్కొల్పడానికి ఆయన చెప్పిన మాటలు ఇప్పటికీ ఎందరికో స్ఫూర్తిదాయకం గమ్యం చేరేవరకువిశ్రమించకు నువ్వు ఏది అనుకుంటే అది అవుతావు. నిన్ను నువ్వు బలహీనుడివి అనుకుంటే బలహీనుడివి అవుతావు, బలవంతుడివి అనుకుంటే బలవంతుడివి అవుతావని యువత ఉద్దేశించి అన్నారని,మానవ సేవయే మాధవ సేవ అని ఆయన గట్టిగా నమ్మారని అన్నారు ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు షేక్ షర్ఫుద్దీన్,సూరెపల్లి జ్ఞానరత్నం,సయ్యద్ మోహినూద్దీన్, తేజవత్ నాగరాజు,బానోత్ శ్రీనివాస రావు, తేజవత్ హనుమంత్, మూడు రమేష్, తేజవత్ గోపి, తేజవత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టాల్లో ఉన్న జర్నలిస్ట్ కుటుంబాలకు అండగా ఉంటాము ...

- పలాస జర్నలిస్టు అసోసియేషన్ ...

**పలాస ప్రజావాణి ప్రతినిధి :**కష్టాల్లో ఉన్న జర్నలిస్ట్ కుటుంబాలకు అండగా ఉంటు వారికి అన్ని విధాలుగా ఆదుకుంటామని పలాస జర్నలిస్టు అసోసియేషన్ స్పష్టము చేసింది.ఈ మేరకు తోటి జర్నలిస్టుకు ఆర్థిక సహాయం అందజేసిన పలాస జర్నలిస్ట్ అసోసియేషన్..ఈ సందర్భంగా అసోసియేషన్ నేతలు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న తోటి జర్నలిస్ట్ కుటుంబానికి తామున్నామంటూ పలాస జర్నలిస్ట్స్ అసోసియేషన్ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. పలాస జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యుడు యజ్జల మురళి తండ్రిగారైన యజ్జల రామ్మూర్తి కి గత నెల రోజులుగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.. కాలికి గాయమై పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకుని అధ్యక్షులు నేతాజీ, కార్యదర్శి జయంత్ కుమార్, తో కలిసి యూనియన్ సభ్యులు శనివారం ఆసుపత్రికి



చేరుకొని ఆయన్ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి మనోధైర్యాన్ని నింపారు.. ప్రెస్ క్లబ్ తరఫునుంచి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు .అనంతరం అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. మీకు వైద్యం పరంగా ఏ అవసరం వచ్చినా మమ్మల్ని సంప్రదించాలని అండగా ఉంటాం అధైర్య పడొద్దని.. భవిష్యత్తులోనూ అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తోటి జర్నలిస్టుకు సహచర జర్నలిస్టులు ఆర్థిక సహాయం అందించడం అనేది వారి మధ్య ఉన్న ఐక్యతను వృత్తిపరమైన బంధాన్ని చాటిచెప్పే గొప్ప మానవతా దృక్పథంగా అభివర్ణించవచ్చు... ఈ కార్యక్రమంలో పలాస జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు నేతాజీ, కార్యదర్శి జయంత్ కుమార్, ఏపీయూడబ్ల్యూజే స్టేట్ కౌన్సిల్ మెంబెర్ కొంచాడ రవిశంకర్, గౌరవ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ సురో, ఉపాధ్యక్షులు శర్వాన రవి రమేష్, జాయింట్ సెక్రెటరీ నంబాల రమేష్, క్రమశిక్షణ కమిటీ సభ్యులు, కిషోర్ కుమార్, మోస కుమార్, అసోసియేషన్ సభ్యులు తాళబద్ర నాగరాజు, రట్టి జోగరాజు, తదితరులు పాల్గొన్నారు..

# వేములవాడ గురుకుల బాలికల కళాశాలలో మిగిలిన సీట్ల భర్తీకి స్పాట్ కౌన్సెలింగ్



**ప్రజావాణి వేములవాడ టౌన్ 4 జులై 2026:** వేములవాడ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి ఆర్జేసీసీఈటీ (RJCCET) ప్రవేశాల్లో మిగిలిపోయిన సీట్ల భర్తీకి ఈ నెల 6న జిల్లా స్థాయిలో స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పీ. జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకుని సీటు పొందని విద్యార్థినులు, అలాగే ఇప్పటివరకు దరఖాస్తు చేయని అర్హులైన విద్యార్థినులు సిరిసిల్ల జిల్లా బద్దెనపల్లి బాలికల జూనియర్ కళాశాల నందు జరిగే స్పాట్ కౌన్సెలింగ్‌లో పాల్గొనవచ్చని ఆమె పేర్కొన్నారు. కౌన్సెలింగ్‌కు హాజరయ్యే విద్యార్థినులు తమ ఒరిజినల్ విద్యార్హతల సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు తదితర అవసరమైన పత్రాలతో హాజరు కావాలని సూచించారు. అర్హులైన విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ పీ. జ్యోతి కోరారు.

# దొడ్డి కొమరయ్య ఆశయ సాధనకై అంకితమవుదాం

- బీసీ హక్కుల సాధన సమితి పిల్లుట్ల కనకయ్య విజ్ఞప్తి

**చిలుకూరు జూలై04(ప్రజావాణి):**తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య ఆశయ సాధనకై అంకితమవుదామని బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య అన్నారు.శనివారం సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రంలో దొడ్డి కొమరయ్య 80 వర్ధంతి కార్యక్రమాలలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ..... తెలంగాణ సాయుధ పోరాటంలో తన ప్రాణాలు అర్పించిన తొలి అమరజీవి దొడ్డి కొమురయ్య అని ఆయన మరణం తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి నిచ్చిందని ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన నిజాం నవాబ్ మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ ను గద్దె దించేందుకు నాలుగు వేల మంది నవ యువ కిశోరాలు ఆత్మ బలిదానంతో తెలంగాణకు విముక్తి జరిగి భారతదేశంలో విలీనం అయ్యిందని,ఈనాడు మనమంత భారతీయులమని గర్వంగా చెప్పుకుంటున్నామంటే అది సిపిఐ పార్టీ చేసిన త్యాగాల పునాది



అని ఆ మహనీయుడు త్యాగాల్ని గ్రామ, గ్రామాన వివరించి నేడు పాలకులు అవలంబిస్తున్న తిరోగమన విధానాలను నేటి యువతరానికి వివరించి వారిని చైతన్యపరచి, మతోన్మాదుల కబంధ హస్తాల నుంచి భరతమాతను విముక్తి చేయాలని ఆయన కోరారు. నాటి స్వాతంత్ర పోరాటంలోనూ ఆ తర్వాత జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలోనూ అలాగే ఇటీవల జరిగిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలోనూ అశువులు బాసిన వారిలో బీసీలే ప్రథమ స్థానంలో ఉన్నారని అందువల్ల బీసీలు



చైతన్యమై న్యాయమైన హక్కుల కోసం బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జరిగే పోరాటాల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో రిటైర్డ్ కాకతీయ యూనివర్సిటీ అధ్యాపకులు పుట్టపాక అంజయ్య. బీసీ హక్కుల సాధన సమితి గౌరవ ఉపాధ్యక్షులు సిరాపురపు శ్రీనివాసరావు. సిపిఐ కార్యదర్శి చిలివేరు ఆంజనేయులు.మాజీ వార్డు సభ్యులు నారాయణ తాడేపల్లి తిరుమల రావు, కొరట్ల సోమయ్య,దొడ్డ శీను, ఈగ శ్రీను పాల్గొనడం జరిగింది

# చేగుంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నారాయణ రెడ్డి సతీమణి మంజుల అంత్యక్రియల్లో పాల్గొన్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు..





**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** చేగుంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీ నారాయణ రెడ్డి సతీమణి శ్రీమతి మంజుల అకాల మరణం అత్యంత బాధాకరమని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీమతి మంజుల నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి



కన్నుమూశారు.శనివారం ఇబ్రహీంపూర్‌లో నిర్వహించిన ఆమె అంత్యక్రియల్లో ఎమ్మెల్యే గారు పాల్గొని, మంజుల భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం శ్రీ నారాయణ రెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# ఎల్ నినోకు ముందస్తు వ్యూహం.. ప్రత్యామ్నాయ పంటలే శ్రీరామరక్ష

**మన ప్రజావాణి చౌడేపల్లి జూలై 4** ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో సాధారణం కంటే వర్షపాతం తగ్గే అవకాశం ఉండటంతో పాటు వడగాలుల తీవ్రత అధికంగా ఉండే అవకాశాల నేపథ్యంలో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. ఈ మేరకు రైతులకు అవగాహన కల్పించేందుకు చౌడేపల్లి లో ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. వరి సాగుకు బదులుగా తక్కువ కాలంలో పండే, బెట్ట పరిస్థితులను తట్టుకునే జొన్న, సజ్జ, రాగులు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. అలాగే వర్షాలు ప్రారంభం కావడానికి ఒకటి, రెండు వారాల ముందే పొడి నేలలో విత్తనాలు నాటే ప్రీ--మాన్సూన్ డ్రై సోయింగ్ విధానాన్ని అవలంబిస్తే మొక్కల వేర్లు బలంగా పెరిగి, తక్కువ వర్షపాత పరిస్థితుల్లోనూ పంట నిలదొక్కుకునే అవకాశం ఉంటుందని వివరించారు.ఎస్టీ రైతులకు 50 శాతం సబ్సిడీపై కంది విత్తనాలను పంపిణీ చేశారు. బోర్‌బావులు కలిగిన రైతులు ప్రభుత్వ రాయితీతో డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను ఏర్పాటు చేసుకుని తక్కువ నీటితో అధిక విస్తీర్ణంలో సాగు చేసి మెరుగైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మోహన్ కుమార్, డీఆర్‌డీఏ ఏపీఎం సుబ్రమణ్యం, సంఘమిత్ర సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



# అదనపు కలెక్టర్ నగేష్ కు ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ



**మన ప్రజావాణి మెదక్ ప్రతినిధి జూలై 4:** మెదక్ జిల్లా లో సమగ్ర ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ కు ఎన్యుమరేషన్ పత్రాలను బిఎల్వోలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. జిల్లాలో సర్ ప్రక్రియ వేగవంతంగా జరగాలని, ప్రజలందరినీ భాగస్వాములు చేసి, 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటర్ గా నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో హవేలీ ఘనపూర్ తహసిల్దార్ సింధు రేణుక,తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపురంలో రూ. 20 లక్షల నిధులతో చేపట్టిన పల్లె దవఖాన ప్రారంభం





**చిలుకూరు జూలై 04 (ప్రజావాణి):** చిలుకూరు మండలంలోని నారాయణపురం గ్రామంలో నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా రూ. 20 లక్షల నిధులతో నిర్మించిన పల్లె దవఖానాను కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి శనివారం ప్రారంభించారు.గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు దవాఖానాలు నిర్మిస్తున్నట్లు ఆమె తెలిపారు .గ్రామ అంతర్గత రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, సర్పంచ్ మండవ జయమ్మవెంకటేశ్వర్లు, వైద్యాధికారి సుభాష్,కోండా సైదయ్య,ఏ ఎన్ ఎం నాగలక్ష్మి ,ఆశా కార్యకర్తలు సుశీల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# యాంటీ డ్రగ్స్ అవగాహనలో భాగంగా డాగ్ స్క్వాడ్‌తో ప్రత్యేక తనిఖీలు





**మద్దూర్, జూలై 4 (ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా మద్దూరు మండలంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా చేపడుతున్న మాదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండాపూర్, దుబ్బా తండా గ్రామాల్లో శనివారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. మద్దూర్ ఎస్సై ఆసిఫ్ ఆధ్వర్యంలో పోలీసు డాగ్ స్క్వాడ్ బృందం గ్రామాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టి, అనుమానాస్పద ప్రాంతాలను పరిశీలించింది.ఈ సందర్భంగా గ్రామస్తులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. యువత డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సమాజాన్ని నాశనం చేసే మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పోలీసులు సూచించారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నా లేదా మాదకద్రవ్యాలకు సంబంధించిన కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ప్రజల సహకారంతోనే మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యమవుతుందని, డ్రగ్స్ రహిత గ్రామాల నిర్మాణమే ఈ ప్రత్యేక తనిఖీల ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు డాగ్ స్క్వాడ్ సిబ్బందితో పాటు స్థానిక పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే





**చిలుకూరు జూలై 04(ప్రజావాణి):** చిలుకూరు మండల నివాసి బలుసుపాటి ఆదెమ్మ అనారోగ్యంతో మరణించారని తెలిసి వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియపరిచి వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు అనంతరం చిలుకూరు మండలం మాధవగుడెం గ్రామ నివాసి బుడిగం వీర భద్రయ్య అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలిసి వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.విరి వెంట పిఎసిఎస్ చైర్మన్ అలసగాని జనార్ధన్, మాజీ సర్పంచ్ కొడారు వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ బెల్లంకొండ నాగయ్య, టిడిపి పార్టీ జిల్లా నాయకులు కొల్లు నరసయ్య,కొల్లు నాగేశ్వరరావు వార్డు మెంబర్ షాకీర్ పాల్గోన్నారు.

# కోరపల్లి గ్రామ రైతుల గోడుకు స్పందించి గ్రామ రోడ్డు సందర్శించిన వోడితల ప్రణవ్



**జమ్మికుంట జులై 4 (ప్రజావాణి):** జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామ రైతులు అందరు కలిసి గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ భూములకు సరైన రోడ్డు సదుపాయం లేక ఇబ్బందులు పడుతున్నాం అని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజక వర్గం ఇంచార్జీ ప్రణవ్ ని కలిసి తమ గోడు విన్నవించుకున్న దానికి నిన్న స్పందించి తానే స్వయంగా కోరపల్లి గ్రామ రైతుల శివారు రోడ్డు ను సందర్శించి తక్షణ చర్యల కొరకు సంబంధిత డి ఈ ఏ ఈ లతో మాట్లాడి మంజూరి చూపిస్తానని తెలుపడం జరిగింది. ఇట్టి కార్యక్రమశీలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమనేని పరశురామ్ రావు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోరపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు గిరవేన శ్రీనివాస్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ నాగన్న మృతి విప్లఉద్యమానికి తీరని లోటు..

- బొడ్డపాడులో నాగన్నకు నివాళులు అర్పించిన ప్రజాసంఘాల ఐక్యవేదిక



**పలాస ప్రజావాణి ప్రతినిధి :** విప్లవ వీరుడు కామ్రేడ్ నాగన్న మృతి ఉద్యమానికి తీరని లోటని ప్రజాసంఘాల ఐక్యవేదిక తెలిపింది. ఈ మేరకు పలాస మండలము బొడ్డపాడు లో నాగన్న మృతికి నివాళు లు అర్పించిన ప్రజాసంఘాల ఐక్యవేదిక. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రజా సాంస్కృతిక కళాకారుడు, రచయిత కామ్రేడ్ నాగన్న అని గుర్తు చేశారు. కామ్రేడ్ నాగన్న అనారోగ్యంతో బాధపడుతూ ఈ నెల మూడున మృతి చెందారని తెలిపారు. ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు ప్రజా కలలకు తీవ్రమైన నష్టమన్నారు. కామ్రేడ్ నాగన్న గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలలో పాల్గొని పీడిత ప్రజల పక్షాన నిలబడి అనేక ఉద్యమాలలో ప్రత్యక్షంగా పాల్గొని నూతన సమాజ ఆవిష్కరణకు చివరివరకు పోరాడారు ముఖ్యంగా ప్రజా సంస్కృతిని ప్రజల జీవన విధానాన్ని పాట రూపంలో రచన రూపంలో అశేషమైన కృషి చేశారు. సామ్రాజ్యవాద విష సంస్కృతి కి వ్యతిరేకంగా నిలబడి కొట్లాడిన గొప్ప కళాకారుడు కామ్రేడ్ నాగన్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కామ్రేడ్ సుద్దాల హనుమంతు నక్సల్ బరి శ్రీకాకుళ సాయుధ పోరాటాలలో కామ్రేడ్ సుబ్బారావు పాణిగ్రాహి శ్రీకాకుళ నక్సల్ బరి పోరాటాల వారసత్వ ప్రజా కళాకారులు కామ్రేడ్ గద్దర్ కామ్రేడ్ వంగపండుల వారసత్వాన్ని కొనసాగిస్తూ అమరుడైన నాగన్న మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు. నూతన ప్రజాస్వామిక ఉద్యమాలు నిర్మాణాల ద్వారానే కామ్రేడ్ అరుణోదయ నాగన్నకు మనం అర్పించి నిజమైన నివాళ్ళులని అన్నారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర నేత పత్రి . దానేశ్వర రావు,ప్రజాసంఘాలు నేతలు శాలిని వీరాస్వామి, డి .లక్ష్మణ్, పుచ్చ దుర్యోధన, తామాడ త్రిలోచన్రావు, మద్దెల ధర్మారావు , పోతన పల్లి వైకుంఠ రావు, మురిపింటి గంగయ్య, బత్తిన నాగమణి, డొక్కరి దానయ్య తదితరులు పాల్గొన్నారు..

# ఖమ్మం జిల్లాలో తాగునీటి సమస్య లేదు..!

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్






**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** పంట మార్పిడి విధానాలు, ఆయిల్ పామ్ పంటల సాగు విస్తీర్ణం పెంచేలా రైతులను అధికారులు ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాదులోని రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వానాకాల పరిస్థితులు, తాగునీటి సరఫరా, వ్యవసాయ అవసరాలు, ఎరువులు-విత్తనాల లభ్యత, ప్రజారోగ్యం, వరదల సన్నద్ధత, విద్యా శాఖ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ రాష్ట్రంలో 2026 - 27 సంవత్సరానికి 85 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు చేసేందుకు లక్ష్యంగా నిర్దేశించామన్నారు. దీనికి అనుగుణంగా జిల్లాలలో అధికారులు చొరవ తీసుకోవాలన్నారు.పంట మార్పిడి విధానాలను అవలంబించాలన్నారు. కూరగాయల సాగు వైపు దృష్టి సారించాలని వివరించారు. సూక్ష్మ సేద్య పద్ధతులు రైతులు పాటించేలా వారిని ప్రోత్సహించాలని తెలిపారు. యూరియా, డిఎపి, ఇతర కాంప్లెక్స్ ఎరువులన్నీ రైతులకు సరిపడినన్ని అందించాలన్నారు. ఎరువులను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్లు స్వయంగా ఈ అంశంపై పటిష్ట నిఘా ఉంచాలని వివరించారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాల వారీగా ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను సమీక్షించారు. దేశంలోనే ఫార్మర్ రిజిస్ట్రీలో తెలంగాణ రాష్ట్రం 71.45 శాతం తో మొదటి స్థానంలో ఉందని అన్నారు. వర్షాకాలం కాలానుగుణ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని, అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ జిల్లాలోని పరిస్థితులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు. జిల్లాలో ప్రస్తుతం తాగునీటి సమస్య లేదని, మున్నేరు, పాలేరు, వైరా ప్రధాన జలాశయాల నుంచి తాగునీటి అవసరాలకు తగినంత నీరు అందుబాటులో ఉందని తెలిపారు. సాగునీటి పరంగా కొన్ని ప్రాంతాల్లో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టామని చెప్పారు. విత్తనాల విక్రయ కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని, అక్రమాలకు పాల్పడిన ఒకరిపై ఇప్పటికే కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఎరువులకు ఎలాంటి కొరత లేదని, యూరియా యాప్ ద్వారా ఎరువుల పంపిణీని సమర్థవంతంగా పర్యవేక్షిస్తున్నామని, రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.ప్రజారోగ్య పరిరక్షణకు అన్ని శాఖలతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తున్నామని, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర సీజనల్ వ్యాధులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపారు. జిల్లాలో డెంగ్యూ కేసులు తగ్గుముఖం పట్టాయని, ప్రధానంగా పట్టణాలు, పట్టణ శివారు ప్రాంతాల్లో మాత్రమే కొన్ని కేసులు నమోదవుతున్నాయని చెప్పారు.వరదల సన్నద్ధతపై ఇప్పటికే పలుమార్లు సమీక్ష సమావేశాలు నిర్వహించామని, అవసరమైతే వెంటనే స్పందించేందుకు ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను ముందస్తుగా సిద్ధంగా ఉంచాలని కోరినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.అనంతరం సంబంధిత జిల్లా అధికారులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించి అధికారులు పద్ధతులు మార్చుకొని స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే స్పందించి దానికి తగ్గట్టు పనులు చేయాలని అధికారులు తమ పరిధిలో ఉన్నవి తప్పనిసరిగా చేయాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే నా దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ, ఉద్యానవనం, వైద్య ఆరోగ్య శాఖ, సంక్షేమ శాఖ, రెవెన్యూ, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి:

- జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 4:** మహనీయుల జీవితం, వారి ఆశయాలు సమాజానికి మార్గదర్శకాలని జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్ధంతి, కొణిజేటి రోశయ్య జయంతి కార్యక్రమంలో ఆమె పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాటంలో నేలరాలిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని పేర్కొన్నారు. నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప యోధుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని, ఆయన పోరాట స్ఫూర్తి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టి విశిష్ట రికార్డు నెలకొల్పారని అన్నారు. మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, నేదురుమల్లి జనార్దన్ రెడ్డి, వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా సేవలందించడంతో పాటు రోడ్లు--భవనాలు, రవాణా, గృహనిర్మాణం, విద్యుత్, హోంశాఖ, వైద్య ఆరోగ్యం, విద్య తదితర శాఖలకు కూడా మంత్రిగా పనిచేశారని తెలిపారు. వైఎస్ రాజశేఖర రెడ్డి హఠాన్మరణం అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, అనంతరం తమిళనాడు గవర్నర్‌గా కూడా విశిష్ట సేవలందించారని పేర్కొన్నారు. మహనీయులను ఒక కులానికో, వర్గానికో పరిమితం చేయకుండా వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి సురేష్, ఎస్సీ సంక్షేమ అధికారి ఎం. రవీందర్, మైనారిటీ సంక్షేమ అధికారి పి. నరేష్ కుమార్ నాయుడు, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్స్ అక్రమ రవాణాకు యువత దూరంగా ఉండాలి అవగాహన సదస్సు కార్యక్రమం

- ఇసుక అక్రమంగా రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తప్పవు
- హుజురాబాద్ఏసీపీ మాధవి సీఐ రామకృష్ణ గౌడ్







**జమ్మికుంటజూలై 04 (ప్రజావాణి)** జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలోయువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని హుజురాబాద్ ఏసీపీ మాధవి జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ పిలుపునిచ్చారు శనివారం విలాసాగర్ గ్రామంలో యువతకు వివిధ సామాజిక అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉంటూ తమ బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దని హెచ్చరించారు. అలాగే ఎలాంటి ఇసుక అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేక పనులకు పాల్పడవద్దని చట్టాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుతంగా నడుచుకోవాలని సూచించారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించిన వారు గ్రామ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు అనంతరం యువతతో కలిసి సమాజ హితం కోసం వ్యసనాలకు దూరంగా ఉంటామంటూ ప్రతిజ్ఞ (ప్లెడ్జ్) చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పోలీస్ సిబ్బంది గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మున్సిపల్ కార్యాలయంలోఘనంగా మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు

- పాల్గొన్నమున్సిపల్ చైర్మన్ మొలుగుఁద ప్రశాంత్ కుమార్ దిలీప్
- మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి





**జమ్మికుంట జులై 4 (ప్రజావాణి)**జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలోఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల మాజీ గవర్నర్ దివంగత కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం జమ్మికుంట మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అధ్యక్షత వహించగా మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారుఈ సందర్భంగా చైర్మన్, కమిషనర్ మాట్లాడుతూ రోశయ్య ప్రజా సేవలను ఆయన రాజకీయ జీవితాన్ని స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారుతెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం రోశయ్య జయంతిని అధికారికంగా రాష్ట్ర స్థాయిలో నిర్వహించాలని నిర్ణయించడం అభినందనీయమనిపేర్కొన్నారుఆర్థిక మంత్రిగా రోశయ్య ప్రవేశపెట్టిన బడ్జెట్లు ప్రజా సంక్షేమానికి ఆయన చేసిన కృషి ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు ఆయన నిజాయితీ నిరాడంబరత పరిపాలనా దక్షత యువతకు ఆదర్శంగా నిలుస్తాయని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి కౌన్సిలర్లు చందా రాజు దిడ్డి కోమల ఒగ్గు రమేష్ గుర్రం కావ్య, లక్ష్మణ్ కొలుగూరి సురేష్ పొనగంటి విష్ణు యాట్ల సునీత అశోక్ మాచర్ల రాజు కుతాడి తిరుపతి మున్సిపల్ అధికారులు జేఏవో రాజశేఖర్ రెడ్డి ఏఈ వికాస్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ (ఇన్‌చార్జ్) ఇల్లందుల రమేష్, దీపిక టీపీబీవో ఎం శ్రీనివాస్ సీనియర్ అసిస్టెంట్ వార్డు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# దొడ్డి కొమరయ్య ఆశయ సాధనకు పోరాటాలను ఉధృతం చేయాలి:

- సీపీఐ(ఎం)



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 4:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య ఆశయ సాధన కోసం భూమి, భుక్తి, విముక్తి లక్ష్యాలతో ప్రజా పోరాటాలను మరింత ఉధృతం చేయాలని సీపీఐ(ఎం) పెద్దపల్లి మండల కార్యదర్శి కల్లెపల్లి అశోక్ పిలుపునిచ్చారు.దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) పెద్దపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాల వేసి విప్లవ నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాంది పలికిన దొడ్డి కొమరయ్య త్యాగం భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు.భూస్వామ్య దోపిడీ,వెట్టిచాకిరి,నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రైతాంగాన్ని సంఘటితం చేసి పోరాడిన మహోన్నత యోధుడు దొడ్డి కొమరయ్య అని కొనియాడారు.ప్రస్తుతం రైతులు, వ్యవసాయ కార్మికులు, పేద ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వాలు ప్రజా సమస్యలను విస్మరించి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. దొడ్డి కొమరయ్య ఆశయాలను కొనసాగిస్తూ భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం ప్రజలను ఐక్యం చేసి ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణతో పాటు రైతులు, కూలీలు, పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరంతర ఉద్యమాలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు సిపెల్లి రవీందర్, జిల్లాల ప్రశాంత్, మోదుంపల్లి శ్రవణ్, సూరజ్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ 22 వ జిల్లా మహా సభలను జయప్రదం చేయండి

- జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య.
- మహాసభకకు సంబంధించిన కరపత్రాల ఆవిష్కరణ.



**కోటగిరి/ప్రజావాణి:-**ఈనెల 12,13 న జరిగే ఏఐటీయూసీ 22 వ నిజామాబాద్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య పిలుపునిచ్చారు. శనివారం కోటగిరి మండల కేంద్రంలో ఏఐటీయూసీ నాయకుల ఆధ్వర్యంలో ఏఐటిసి 22వ జిల్లా మహాసభలు కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు దుబాస్ రాములు మాట్లాడుతూ. ఈనెల 12 న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోనీ శ్రద్ధానంద్ గంజ్ లో ఏఐటీయూసీ 22వ జిల్లా మహాసభలు దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని.జిల్లాలో ఉన్న కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోనీ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏఐటియుసి నాయకత్వన అనేక పోరాటాలు చేసి సాధించుకున్న ముఖ్యమైన 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా కుదించి కార్పోరేట్ సంస్థలకు యజమాను లకు అనుకూలంగా,కార్మికులకు నష్టం కలిగించే విధంగా మార్పు చేసిందని అన్నారు.నిత్యం కార్మికుల కోసం నిరంతరం పోరాటం చేసి వాళ్ళ హక్కులను సాధించుకోవడానికి ఏఐటిసి పోరాడుతుందని అన్నారు. కేంద్రం లో ఉన్న బిజెపి ప్రభుత్వం వల్ల నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశానికి తాకాయానికి హెగ్దేవ చేశారు.కార్మికులకు కనీస వేతనాలు అమలు లేక ఇబ్బందుల గురవుతున్నారనీ.కార్మికుల హక్కుల కోసం నిరంతరం వారి కోసం కృషి చేసే ఏకైక యూనియన్ ఏఐటీయూస్ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఏ విటల్ గౌడ్, ఏఐటీయూసీ నాయకులు నల్లగంగాధర్,ప్రసాద్,నీలి శంకర్, శివ,తదితరులు పాల్గొన్నారు.

# రుద్రారంలో గంజాయి కలకలం... విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

- కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించిన అధికారులు



**పటాన్చెరువు, జూలై 4 (ప్రజావాణి):** సంగారెడ్డి జిల్లాలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధి రుద్రారం గ్రామంలో అబ్కారీ మెదక్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో 1 కిలో 855 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మధ్యప్రదేశ్‌కు చెందిన విజయ్ జైస్వాల్‌ను అరెస్ట్ చేశారు.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, విశ్వసనీయ సమాచారం మేరకు నిర్వహించిన తనిఖీల్లో నిందితుడి వద్ద గంజాయి లభ్యమైంది. విచారణలో అతడు గంజాయి సరఫరాకు పాల్పడుతున్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి గంజాయితో పాటు రెండు మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు.అనంతరం నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు అబ్కారీ మెదక్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తెలిపారు.

# మల్లాపూర్ లో 100 పడకల ఆస్పత్రి పనులను పరిశీలించిన

- ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 4 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ నియోజకవర్గం లోని మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ సమీపంలో చేపట్టిన 100పడకల ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణ పనులను శనివారం నాడు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరి శీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిర్మాణ పనులు నాణ్య తా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఆస్పత్రి నిర్మా ణం పూర్తయి అందుబాటులోకి వస్తే మల్లాపూర్, నాచారం, కాప్రా, హబ్సిగూడ, చర్లపల్లి తదితర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక ప్రజలు వైద్య అవసరాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గి, అత్యవసర చికిత్సలు సైతం సమీపంలోనే లభించే అవ కాశం ఉంటుందని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ఆధునిక సౌకర్యాలతో ఆస్పత్రిని అభివృద్ధి చేసి ప్రజ లకు అంకితం చేయనున్నట్లు చెప్పారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి ఆలస్యం జరగకుండా, నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు సేవలు అందు బాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో మల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# కేటీఆర్ కన్నెపల్లి పంప్‌హౌస్ పర్యటనను విజయవంతం చేయాలి:

- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 4:** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి శ్రీ కేటీఆర్ రేపు కన్నెపల్లి పంప్‌హౌస్‌ను పరిశీలించనున్న సందర్భంగా ఆ పర్యటనను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన విడుదల చేసిన ప్రకటనలో, పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పీటీసీలు, మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్లు, సింగిల్ విండో చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.కన్నెపల్లి పంప్‌హౌస్ పరిశీలన సందర్భంగా పార్టీ శ్రేణులు సమయానికి చేరుకుని కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ఐక్యతను చాటాలని దాసరి మనోహర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# పుల్కాల్లో మంత్రి దామోదర్ చొరవతో డబుల్ ధమాకా

- పుల్కల్ గ్రామ ప్రజలు తమకు దేవులాంటివారు వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటా
- తమ పార్టీ సర్పంచ్ కాకున్నా గ్రామాన్ని అన్ని విధాలు గా అభివృద్ధి చేస్తా మంత్రి దామోదర్ రాజనర్సింహ
- పుల్కల్ గ్రామాన్ని ఎన్ని చేసినా తక్కువే అన్న మంత్రి దామోదర్ రాజనర్సింహ
- త్వరలోనే డబుల్ బెడ్ రూమ్ ల పంపిణీ
- నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ల ఇళ్ల పంపిణీ
- హర్షం వ్యక్తం చేస్తున్న నిరుపేదలు









**ప్రజావాణి పుల్కల్ ప్రతినిధి జులై 4**పుల్కల్ మండల కేంద్రంలో గత ఎనిమిది సంవత్సరాల క్రితం నిరుపేదల కోసం అప్పటి బి. ఆర్. ఎస్ ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి మండల కేంద్రంలో 44 డబుల్ బెడ్రూంలు నిర్మించింది కానీ అట్టి నిర్మాణం పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి గ్రామంలో ఉన్న నిరుపేదలు తమకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వస్తుందనే ఆశతో ఎంతోమంది లబ్ధిదారులు ఎదురు చూశారు కానీ వారి ఆశ నిరాశయింది నిరుపేదల కోసం నిర్మించిన భవనం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారింది అంతేకాకుండా పశువులను సైతం అందులోనే ఉంచడంతో అట్టి భవనం నిరుపయోగంగా మారింది ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయిని శ్రీనివాస్ కలుగజేసుకొని నిరుపయోగంగా ఉన్న భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తేవాలని పలుమార్లు మంత్రి దృష్టికి ఆయన తీసుకువెళ్లారు దీంతో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పందించి వెంటనే అట్టి భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి వ చ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు వెంటనే ఆ శాఖ అధికారులు అయినా హౌసింగ్ పీడీ చలపతిరావు ఏ ఈ శ్రీదేవి వారు అట్టి డబుల్ బెడ్ రూమ్ భవనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు అట్టి భవనం ముందు ఐదు లక్షల రూపాయలతో సిసి రోడ్డు వేయాలని సంబంధిత అధికారులకు పీడీ చలపతిరావు ఆదేశి0చారు అంతేకాకుండా అట్టి భావనాన్ని అన్ని విధాలుగా మిగిలిపోయిన పనులను పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి వచ్చే విధంగా పనులను వేగవంతం చేయాలన్నారు దీంతో మంత్రి మాట్లాడుతూ పుల్కల్ గ్రామానికి ఎంత చేసినా తక్కువే నని మంత్రి అన్నారు ఎందుకంటే మంత్రిది సొంత గ్రామం కాబట్టి తన సొంత గ్రామానికి ఎంత అభివృద్ధి చేసినా తక్కువే అవుతుందన్నారు కావున పుల్కల్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తమ కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు పుల్కల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గెలవకపోయినా గెలిచిన వారి కంటే రెట్టింపు అభివృద్ధి పనులు చేసి చూపిస్తామన్నారు తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నన్ని రోజులు ఇతర పార్టీల పెత్తనం సాగదు గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు అతి తొందరలోనే పుల్కల్ గ్రామంలో ఉన్న నిరుపేద లను గుర్తించి అట్టి లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేస్తామని వారు అన్నారు దీంతో నిరుపేదల కళా సహకారం అవుతుందన్నారు ఇట్టి బెడ్ రూమ్ ల కోసం కృషిచేసిన బోయిని శ్రీనివాస్ గారికి పుల్కల్ గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామ ప్రజలు లబ్ధిదారులు పాల్గొన్నారు

# విద్యార్థుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి.

- మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి.
- మండల కేంద్రంలోనీ పలు ప్రభుత్వ పాఠశాలల తనిఖీ.






**కోటగిరి/ప్రజావాణి:-**పాఠశాలలో విధ్యనభ్యసించే విద్యార్థుల భద్రతకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోటగిరి మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి ఆదేశించారు.శనివారం కోటగిరి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ కోటగిరి, ఎంపీపీఎస్ రాచగల్లి,కోటగల్లి, మీర్జాపూర్,సీపీఎస్ కోటగిరి పాఠశాలలను ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు,మండల అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలోనీ రిజిస్టర్లను పరిశీలించి పాఠశాలలో కొనసాగుతున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భం గా మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ. వర్షాకాలం ప్రారంభం కావడంతో శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలు,మండలంలోని ఎస్సీ,బీసీ వసతి గృహాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందనీ.మరమ్మతులు చేపట్టాల్సిన పాఠశాలలను వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని సంబంధిత పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులకు సూచనలు సలహాలు చేయడం జరిగిందన్నారు.పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు,మధ్యాహ్న భోజన పథకం అమలు,పారిశుద్ధ్యం, తాగునీటి సౌకర్యాలు విద్యార్థుల హాజరుపై ఆయన ఆరా తీశారు. ఈ సందర్భన కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.విష్ణు, మండల విద్యా అధికారి శ్రీనివాసరావు,గ్రామ సర్పంచ్ బర్ల మధుకర్,సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చిలకానగర్ లో స్వామి వివేకానంద 124 వ వర్ధంతి





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జులై 4 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** స్వామి వివేకానంద 124వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి కార్యక్రమం చిలుకనగర్ ఎక్స్ రోడ్ స్వామి వివేకానంద యూత్ అధ్యక్షులు ఈరెల్లి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారత జాతి గర్వించదగ్గ మహనీయుడు, యువతకు చిరస్థాయి స్ఫూర్తి ప్రదాత,పూజ్య స్వామి వివేకానంద 124వ వర్ధంతి సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి చిలుక నగర్ అఖిలపక్ష నాయకులు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువజనులు, అభిమానులు మరియు ప్రజలందరూ పెద్ద సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు ముఖ్య సలహాదారులు ముక్కల రామకృష్ణ చైర్మన్ కటకం సంజయ్, వ్యవస్థాపకులు ఠాకూర్ ఉమేష్ సింగ్, మాజీ అధ్యక్షులు ముక్కాలా హరికృష్ణ ముదిరాజ్, సభ్యులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్..




**ప్రజావాణి శాయంపేట** :మండల కేంద్రంలోని రైతు వేదికలో సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) 30వ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మండలానికి చెందిన 27 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి 6,85,500/- రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో కవర్ కాని పేద ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్ కింద దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్స పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు. నిమ్స్ ఆసుపత్రిలో చేరి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద రోగులకు ఆసుపత్రి నుంచి ఎస్టిమేషన్ కాపీ సమర్పించినట్లయితే ప్రభుత్వం తరఫున ఎల్.ఓ.సీ మంజూరు చేసి చికిత్సకు అవసరమైన సహాయాన్ని అందిస్తోందని చెప్పారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య,వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.. ఇద్దరు లబ్ధిదారులకు ఆర్థిక చేయూత

- ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుంది: గోదావరి అంజిరెడ్డి



**పటాన్చెరు, జూలై 4 (ప్రజావాణి):** ఆపదలో ఉన్న పేద ప్రజలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి చొరవతో శనివారం ఇద్దరు లబ్ధిదారులకు అందజేశారు. రాయికోడ్ మండలం ఇటికాలపల్లి గ్రామానికి చెందిన దత్త కుటుంబానికి వైద్య చికిత్స కోసం రూ. 16,500, రామచంద్రపురం మండలం ఈదులనాగులాపల్లి గ్రామానికి చెందిన బేగరి వీరేశంకు రూ. 60,500 విలువైన సీఎం ఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోదావరి మాట్లాడుతూ, పేద కుటుంబాలు వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక చేయూత అందిస్తోందన్నారు. అవసరమైన ప్రతి పేద కుటుంబానికి అండగా నిలిచేందుకు బీజేపీ కృషి చేస్తుందని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ నిధులు సకాలంలో మంజూరయ్యేలా చొరవ చూపిన ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నాగరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమిస్తాం

- సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్



**బెజ్జంకి, జూలై 4 (ప్రజావాణి):** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా శనివారం సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి సీపీఎం నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ,దొడ్డి కొమురయ్య భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన అమరవీరుడని కొనియాడారు. ఆయన త్యాగం తెలంగాణ సాయుధ పోరాటానికిస్ఫూర్తినిచ్చిందన్నారు. 1946 జూలై 4న కడవెండి గ్రామంలో దొరల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీలో దొడ్డి కొమురయ్య అమరుడయ్యారని, ఆయన మరణం అనంతరం ప్రజలు పెద్ద ఎత్తున నైజాం పాలన, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమించారని గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కూడా దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు సంఘ ఎల్లయ్య, ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు వడ్లూరి పరుశరాములు, దాచారం ఉప సర్పంచ్ దీటి బాలనర్సయ్య, బోనగిరి లింగం, రామంచ కనకయ్య, రమేష్, చంద్రయ్య, రాజు, తిరుపతి, నరసయ్య, ఎల్లయ్య, ముత్యం తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్యం, వ్యవసాయంలో పెద్దపల్లి జిల్లా అగ్రగామి:

- ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణరావు





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 4:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్.ఆర్. గార్డెన్స్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ చింతకుంట విజయరమణరావు వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులు, కళ్యాణలక్ష్మి--షాదీ ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 578 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ. 2,62,64,750 విలువైన చెక్కులను, పెద్దపల్లి మండలం, పట్టణానికి చెందిన 101 మంది కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ. 1,01,36,745 విలువైన చెక్కులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి అందజేశారు .అనంతరం ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. అలాగే ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న 348 మంది లబ్ధిదారులకు ఎల్వోసీ (LOC) ద్వారా రూ. 9.88 కోట్లకుపైగా వైద్య సహాయం అందించినట్లు తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని,మహిళల సాధికారతకు ఇవి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు సన్న వడ్ల బోనస్, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు అన్ని విధాలుగా లబ్ధి పొందుతున్నారని అన్నారు. పెద్దపల్లి జిల్లా విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో విశేష పురోగతి సాధించిందని, గత రెండున్నర సంవత్సరాల్లో విద్యా, వైద్య రంగాల్లో అమలు చేసిన సంస్కరణలకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు లభించిందని తెలిపారు. రైతు భరోసా పథకం కింద తొలి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 44.28 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 2,482.02 కోట్లు జమ చేశామని, తొమ్మిది రోజుల వ్యవధిలో మొత్తం రూ. 9 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పారు. వ్యవసాయంలో పంటల మార్పిడి అవసరమని, తానే స్వయంగా ఆయిల్‌పామ్ సాగు చేపట్టి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నానని తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఈ సీజన్‌లో 2.41 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 27 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కనీస మద్దతు ధరపై కొనుగోలు చేశామని, రైతులకు 24 గంటల్లోనే చెల్లింపులు జరుగుతున్నాయని చెప్పారు. రైతులకు యూరియా కొరత లేకుండా ఇప్పటికే 25 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉంచామని, అవసరమైతే మరింత యూరియాను అందుబాటులోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు. అయితే అధికంగా యూరియా వినియోగించడం వల్ల భూమి సారవంతత తగ్గి భవిష్యత్తులో దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని రైతులకు సూచించారు. రైతులు వరి సాగుతో పాటు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని, ముఖ్యంగా ఆయిల్‌పామ్ సాగును విస్తరించాలని పిలుపునిచ్చారు. ఆయిల్‌పామ్ సాగులో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వం ప్రకటించిన బోనస్ పొందాలంటే రైతులు బీపీటీ, హెచ్‌ఎంటీ సోనా, జై శ్రీరామ్, తెలంగాణ సోనా, వరంగల్--44, 1638, 7715 వంటి ఏడు సన్న వరివంగడాలనే సాగు చేయాలని సూచించారు. ఇందుకు అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేసిన ఆయన, రైతులకు కేంద్రం నుంచి తగిన సహకారం అందడం లేదని, ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో రాష్ట్రానికి ఆశించిన మేర చేయూత లభించడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అతదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటికి భూమిపూజ..

- పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్



**బెజ్జంకి, జూలై 4 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం లక్ష్మీపూర్ గ్రామంలో పుప్పాల సత్తవ్వ--యాదయ్య దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శనివారం భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, గ్రామ సర్పంచ్ ముక్కిస కవిత--రత్నాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఒగ్గు దామోదర్ మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వమే నిజం చేస్తోందని, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి అర్హ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. లబ్ధిదారులు తమకు ఇల్లు మంజూరు చేసి సొంతింటి కలను నెరవేర్చిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, సర్పంచ్ ముక్కిస కవిత--రత్నాకర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగాధర హరీష్, ఏఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, బైరి మానస రాజేందర్, వార్డు సభ్యులు రమణారెడ్డి, రేండ్ల అనిల్, గ్రామ శాఖ అధ్యక్షుడు రెడ్డి రామకృష్ణారెడ్డి, ముక్కిస శ్రీనివాస్ రెడ్డి, రావుల నర్సయ్య, ప్రశాంత్, చిలువేరు రాజిరెడ్డి, శ్రీమన్, పూర్మాశెట్టి మల్లయ్య, రమేష్, చిలువేరు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతీ శుభోదయం స్కూల్‌లో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

- వైద్యుల సేవలు అమూల్యం.. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచనలు





**తంగళ్లపల్లి ప్రజావాణి జూలై 04** శ్రీ సరస్వతీ శుభోదయం ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శుక్రవారం డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, వైద్యులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి ప్రాణాలను కాపాడేందుకు నిరంతరం సేవలందిస్తారని కొనియాడారు. జూలై 1న ప్రముఖ వైద్యుడు, పశ్చిమ బెంగాల్ రెండో ముఖ్యమంత్రి డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జన్మదినం, వర్ధంతి సందర్భంగా డాక్టర్స్ డేను నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, భోజనం చేసే ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, సీజనల్ పండ్లను ఎక్కువగా తీసుకోవాలని, జంక్ ఫుడ్‌తో పాటు బయట ఆహార పదార్థాలను వీలైనంత వరకు నివారించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి “సేవ్ డాక్టర్స్ -- సేవ్ పేషెంట్స్” అనే నినాదాన్ని పలికించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మశ్రీ, సరిత, మౌనిక, స్రవంతి, కీర్తన, శిరీష, పీఈటీ అజయ్ కుమార్‌తో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారులు, అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి:

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్






**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** జిల్లాలో వివిధ నియోజకవర్గాల్లో చేపట్టిన రహదారులు, వంతెనలు, భవనాలు తదితర అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మిటింగ్ హాల్ లో ఆర్‌డబీ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రహదారులు, భవనాల నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి పనులను వేగవంతం చేయాలని సూచించారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా, నిర్దేశిత ప్రమాణాల ప్రకారం నిర్మాణాలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సీఆర్ఎఫ్ నిధులతో చేపడుతున్న రహదారి నిర్మాణాల్లో ప్రజల ఆస్తులకు ఎలాంటి నష్టం కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, పనుల అమలులో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం కేబుల్ బ్రిడ్జి ప్రాంతంలో కొనసాగుతున్న రహదారి పనులు, ముదిగొండ--వల్లభి ఫోర్‌లేన్ రహదారి నిర్మాణ పనులు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, నిర్ణీత మెజర్‌మెంట్ ప్రకారం చేపట్టాలని సూచించారు. బోనకల్--ఆలపాడు రహదారి నిర్మాణంలో సంబంధిత తహసీల్దార్‌కు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే పంపించి, అనుమతులు వచ్చిన వెంటనే పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ నెలలో ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించే అవకాశం ఉన్నందున సంబంధిత అన్ని అభివృద్ధి పనులు, ఏర్పాట్లను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేసేలా శాఖల మధ్య సమన్వయంతో కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అధికారులు తమ పరిధిలోని పనుల పురోగతిని వివరించగా, పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించి అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్‌డబీ ఎస్ఈ యుగంధర్, ఈఈ బషీర్, సీతారామయ్య, డిఈ భగవాన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్యకు ఘన నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ నిర్మల జగ్గారెడ్డి






**మన సమగ్ర ప్రజావాణి జులై 04సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతిని పురస్కరించుకొని శనివారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో ఉన్న దొడ్డి కొమరయ్య విగ్రహానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, దొడ్డి కొమరయ్య తెలంగాణ రైతాంగ ఉద్యమ చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహనీయుడని, ఆయన త్యాగం, ధైర్యసాహసాలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, వివిధ కుల సంఘాల నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొని దొడ్డి కొమరయ్యకు ఘనంగా నివాళులర్పించారు.

# ఓటరు జాబితా సవరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన

- బీఆర్ఎస్ మేడ్చల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి
- ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఎస్ ఐ ఆర్ ప్రక్రియ నిర్వహించాలని అధికారులకు సూచన

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 4 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మేడ్చల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్‌లో కొనసాగుతున్న ప్రత్యేక సంక్షిప్త ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని మేడ్చల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు. పీర్జాదిగూడ, మేడిపల్లి, బోడుప్పల్, చెంగిచర్ల డివిజన్లలోని పలు పోలింగ్ బూత్‌లను సందర్శించిన ఆయన, మాజీ మేయర్లు జక్క వెంకట్ రెడ్డి, సామల బుచ్చిరెడ్డి, బోడుప్పల్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు కార్యదర్శులు, బి ఎల్ ఎ లతో కలిసి జరుగుతున్న ప్రక్రియను సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రతి బూత్‌లో ఫారాల పంపిణీ, దరఖాస్తుల స్వీకరణ, ఓటర్లకు అందుతున్న సహాయం, బి ఎల్ ఎ ల పనితీరు, ప్రజల స్పందన వంటి అంశాలను పరిశీలించి,క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. పలువురు ఓటర్లు తమకు ఎదురవుతున్న ఇబ్బందులను వివరించగా, వాటిని వెంటనే బోడుప్పల్ డిప్యూటీ కమిషనర్ శైలజ దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వేర్వేరు బూత్‌లలో నమోదై ఉండడం, చిరునామా మార్పులు, మొబైల్ నంబర్లు లింక్ కాకపోవడం,నిరక్షరాస్యులు,వృద్ధులుమహిళలు ఫారాలు నింపడం



లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గుర్తించారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సహాయక కౌంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచాలని అధికారులను కోరారు. డిప్యూటీ కమిషనర్ శైలజ సానుకూలంగా స్పందిస్తూ, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు వెంటనే చేపడతామని, ప్రతి అర్హుడికి సహాయం అందేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిదంగా బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవ్ రెడ్డి, మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బి ఎల్ ఎ ల సమీక్ష సమావేశంలో రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రత్యేక సంక్షిప్త ఓటరు జాబితా సవరణ ప్రక్రియను అత్యంత బాధ్యతగా తీసుకుని ప్రతి ఇంటికి చేరుకోవాలని, ఒక్క అర్హుడి ఓటు కూడా మిస్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని బి ఎల్ ఎ లకు సూచించారు. ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ, ఫారాల నింపడంలో



అవసరమైన సహాయాన్ని అందించాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే ప్రతి సమస్యను వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. బోడుప్పల్, చెంగిచర్ల డివిజన్లలో జరుగుతున్న ఎస్ ఐ ఆర్ ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించి, ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అధికారులు, , పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేస్తే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, నాయకులు ఆకుల మధుకర్, శ్యామల శ్రీనివాస్,యూత్ అధ్యక్షుడుప్రభు,బోడుప్పల్ సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, మీసాల కృష్ణ, చక్రపాణి గౌడ్, కాటేపల్లి రామచంద్రారెడ్డి, బండారం శ్రీధర్ గౌడ్, అలీం, ఘట్‌కేసర్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగించాలి...

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 04** దొడ్డి కొమురయ్య ఆశయా లను కొనసాగించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. శనివారం రోజు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో తొలి సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య 81వ వర్ధంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి లతో కలిసి దొడ్డి కొమురయ్య చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి , పూల మాలలు సమర్పించి, ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడైన దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగించాలని ఆయన అడుగుజాడలలో పనిచేసే అవకాశం లభించడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ పోరాటంలో



వెనుకబడిన తరగతుల కులాలకు అండగా నిలబడిన దొడ్డి కొమరయ్య మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ యువత దొడ్డి కొమురయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. దొడ్డి కొమురయ్య ఆశయా లైన సమానత్వం ,



సామాజిక న్యాయం , ప్రజాస్వామ్య విలువలు , అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి , బీసీ సంక్షేమ అధికారి సుబ్బారెడ్డి , కుల సంఘ నాయకులు , కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి కల సాకారం..

- బొమ్మనపల్లిలో లబ్ధిదారుల గృహప్రవేశం

**మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాల సొంతింటి కలలు ఒక్కొక్కటిగా నెరవేరుతున్నాయి. చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులు మాచమల్ల కనకవ్వ, మాచమల్ల శ్రీమతి, కిషోర్‌ల నూతన గృహప్రవేశ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొంకట మౌనిక, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అందె సురేష్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నూతన గృహ యజమానులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నామని, అర్హులైన ప్రతి నిరుపేద



కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా అద్దె ఇంట్లో జీవనం సాగించిన తమలాంటి నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి బదుకోలు దేవేందర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు మాచమల్ల రమణయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పూల లచ్చిరెడ్డి, మురారి రెడ్డి, వార్డు సభ్యులు కొంకట బిక్షపతి, సుకోషి పద్మ, అందె సంపత్, గ్రామ శాఖ కార్యదర్శి మడమడకల రాజిరెడ్డి, మామిడి చంద్రమౌళి, మల్లిఖార్జున్ రెడ్డి, ముత్యాల ఓదెలు, సుకోషి రాములు, సుకోషి సమ్మయ్య, మీ సేవ రమేష్, సొల్లు శ్రీనివాస్, చట్ల శ్రీనివాస్, సొల్లు రజిత, గంప సత్యం తదితరులు పాల్గొని లబ్ధిదారులను అభినందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆనందోత్సాహాల నడుమ గృహప్రవేశ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# జూలై 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**చిలుకూరు జూలై 04 (ప్రజావాణి):** చిలుకూరు మండలం నారాయపురం గ్రామంలో శనివారం ఎంఆర్పియస్ మండల అధ్యక్షులు మల్లేపంగు సూరిబాబు మాదిగ ఆధ్వర్యంలో గో టు విలేజ్ కార్యక్రమం మరియు చిలుకూరు మండలంలోని 11 గ్రామాల మాదిగ పల్లెల్లో ఎమ్మార్పీఎస్ 32 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది, ఈ కార్యక్రమనికి అతిథులుగా చిలుకూరు మండల ఇన్చార్జి ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు మాదిగ, ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు సిద్దెల శ్రీను మాదిగలు పాల్గొని మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో సాధించుకున్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలను గ్రామాలలో వున్న మాదిగ విద్యార్థులు, నిరుద్యోగులు ఉపయోగించుకొని ఉద్యోగాలు సాధించేలా చైతన్య పరచడం కోసం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. జాతి ఆత్మగౌరవ పతాకమైన ఎమ్మార్పీఎస్ దిమ్మెలను



ప్రతి గ్రామంలో నిర్మాణం చేసుకొని జూలై 7న తేదీన జరిగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామాలలో పెద్ద ఎత్తున పండగ వాతావరణం లో చేపట్టాలని అన్నారు. ప్రతి గ్రామాలలో జాతిని సంఘటితం చేస్తూ ప్రచారాలలో పాల్గొని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ జాతిని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ఎంఆర్పియస్ మండల



ఉపాధ్యక్షుడు కందుకూరి శ్రీను మాదిగ, చిన్నపంగు కుటుంబరావు, గుండెపంగు రాములు, కందుకూరి భాస్కర్, బొల్లిపంగు క్రాంతి కుమార్, చిన్నపంగు నాగరాజు, కందుకూరి వెంకటయ్య, మీసాల శ్రీను బొల్లిపంగు వెంకటి, మరియు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా దొడ్డి కొమరయ్య వర్ధంతి



**గరిడేపల్లి ప్రజావాణి జులై 4** తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడునైన దొడ్డి కొమరయ్య వర్ధంతి ఎమ్మెస్ భవన్ గరిడేపల్లి లో జరిగినది దొడ్డి కొమరయ్య కి ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానంలో నిజాం పాలన ప్రజాస్వామ్యానికి పూర్తి విరుద్ధమైనదిగా ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ లేదు రైతులకు భూమిపై హక్కు ఉన్న దున్నేది రైతైనప్పటికీ పంటలో పెద్ద భాగం పన్నుల పేరుతో ప్రజలను దోసుకునేవారు వేట్టి చాకిరి పేరుతో ఉచితంగా పని చేయించుకునేవారు గ్రామాల్లో దేశముకులు జాకీర్దారులు పటేల్ పట్వారిలు చెప్పిందే చట్టంగా వారి మాజీ శాసనం పేద రైతులు ఎదురు మాట్లాడితే దారుణ శిక్ష విధించేవారు అందుకే కొమరయ్య ఎదిరించి పోరాడి తన ప్రాణాలు అర్పించినారని అన్నారు నిజాం పాలన చివరి దశలో రజాకార్ల ముఠాలు గ్రామాలపై ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే సందర్భంలో డైలాగులు తయారుచేసి పోరాటం చేసిన మహా వ్యక్తి కొమరయ్య అనే అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య బి శ్రీనివాస్ దోసపాటి బిక్షం మండవ సైదులు కదిరి వీరారెడ్డి వీరన్న సైదా నాయక్ వీర నాయక్ బాబు వలి తదితరులు పాల్గొన్నారు

# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడికి ఘనంగా సన్మానం

**గరిడేపల్లి ప్రజావాణి జూలై 4** గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రెండోసారి నియమితులైన త్రిపురం అంజన్ రెడ్డి ని, మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె. చాంద్ మియా ఆధ్వర్యంలో కీతవారిగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు గరిడేపల్లిలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.



ఈ సందర్భంగా ఎస్.కె. చాంద్ మియా మాట్లాడుతూ, త్రిపురం అంజన్ రెడ్డి పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడని కొనియాడారు. ఆయన నాయకత్వంలో మండల కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడంతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేరేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. త్రిపురం అంజన్ రెడ్డి మాట్లాడుతూ, తనపై మరోసారి విశ్వాసం ఉంచిన పార్టీ అధిష్ఠానానికి, తనను సన్మానించిన ఎస్.కె. చాంద్ మియా నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీత సోమయ్య గ్రామ కార్యదర్శి నర్సింగ్ సోమయ్య వార్డు సభ్యులు బండారు సైదులు ఎస్.కె. సఫియా మీరా గూడెపు వెంకటేశ్వర్లు బండారు అంజయ్య కాంగ్రెస్ నాయకులు కీత రామనాథం కీత అబ్బురం మస్తాన్, కోటయ్య, బొలెపల్లి సైదులు, రేఖ, బక్కయ్య, అనంత రాములు, గూడెపు శ్రీను, వేల్పుల కోటయ్య, సైదులు, గుండు సైదులు, గుండు వెంకన్న నాగులు , కొమరాజు నాగయ్య జానీ తదితరులు పాల్గొన్నారు.

# పసుపు విత్తన శుద్ధిపై క్షేత్రస్థాయి ప్రదర్శన



**రాయికల్; జులై 04 (ప్రజావాణి)** :ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం దత్తత గ్రామమైన రాయికల్ మండలంలోని ఆలూరు గ్రామంలో శనివారం పసుపు విత్తన శుద్ధిపై క్షేత్రస్థాయి ప్రదర్శన నిర్వహించారు. గ్రామ రైతులకు ప్రయోగాత్మకంగా విత్తన శుద్ధి పద్ధతులను శాస్త్రవేత్తలు చూపించారు. అదేవిధంగా మట్టి పరీక్ష కోసం మట్టి సేకరణ ఎలా చేయాలో కూడా రైతులకు క్షేత్రస్థాయిలో వివరించారు. నాణ్యమైన విత్తన శుద్ధి ద్వారా పసుపులో వచ్చే వేరుకుళ్లు, చూర్ణపు తెగుళ్లను నివారించవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు. మట్టి పరీక్ష ఆధారంగా ఎరువులు వాడితే దిగుబడులు పెరుగుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిశోధనా శాస్త్రవేత్తలు డాక్టర్ పి.రవి, డాక్టర్ కే. స్వాతి, వై. స్వాతి,ఎన్. సుమలత, గ్రామ సర్పంచ్ నల్లాల స్వామి, రైతులు రాంరెడ్డి, లక్ష్మీనారాయణ,రాజు, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి

- తహశీల్దార్‌కు తపస్ నంగునూరు మండల శాఖ వినతిపత్రం

**ప్రజావాణి నంగునూరు, జూలై 4:** ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) నంగునూరు మండల శాఖ డిమాండ్ చేసింది. రాష్ట్ర శాఖ పిలుపు మేరకు తొలి దశ ఉద్యమ కార్యక్రమంలో భాగంగా శనివారం నంగునూరు మండల తహశీల్దార్‌కు సంఘం ప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పీఆర్సీ అమలు, పెండింగ్ డీఏల విడుదల, సీపీఎస్ రద్దు, జీపీఎఫ్, టీఎస్‌జీఎల్ఐ, మెడికల్ బిల్లులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాల చెల్లింపు వంటి పలు హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే పీఆర్సీ కమిటీ ఏర్పాటు చేసి 36 నెలలు గడిచినా నివేదికను స్వీకరించి అమలు దిశగా చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. ప్రస్తుతం ఆరు డీఏలు పెండింగ్‌లో ఉండటంతో పాటు పీఆర్సీ అమలు కాకపోవడం వల్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కుటుంబ అవసరాలు, పిల్లల విద్య, వివాహాలు, ఆరోగ్య అవసరాల కోసం వినియోగించాల్సిన తమ సొమ్ము అందక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ డీఏలను విడుదల చేయడంతో పాటు పీఆర్సీని ప్రకటించి, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు కత్తుల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి బొజ్జ చంద్రకాంత్, నాయకులు అనుముల వీరేశం, గడీల శ్రీకాంత్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి



**రాయికల్: జూలై 04(ప్రజావాణి)** :ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు శనివారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులకు రావాల్సిన ఆరు డిఏ బకాయిలు,పిఆర్సి అమలు,ఇతర పెండింగ్ బకాయిలను త్వరగా విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ అరుణ్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చెరుకు మహేశ్వర శర్మ, జిల్లా నాయకులు కె. రజనీకాంత్, వి.మధు, మండల ప్రధాన కార్యదర్శి పుర్రె రమేష్, నాయకులు కె. రమేష్, శ్రీనివాస్,ఆర్. జయదేవ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ నియోజకవర్గానికి మరో మణిహారం..

● 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజావాణి వేములవాడ టౌన్ 4 జులై 2026:**విద్యార్థుల భవిష్యత్తును మార్చే దిశగా వేములవాడ నియోజకవర్గం మరో చారిత్రాత్మక అడుగు వేసింది.. చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గారితో కలిసి శంకుస్థాపన చేశారు.సుమారు 200 కోట్ల వ్యయంతో నిర్మితమవుతున్న ఈ విద్యాసంస్థ గ్రామీణ విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యా వాతావరణాన్ని అందించనుంది. అత్యాధునిక తరగతి గదులు, సైన్స్ & కంప్యూటర్ ల్యాబ్‌లు, డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు, గ్రంథాలయం, క్రీడా మైదానాలు, వసతి గృహాలు వంటి సమగ్ర సౌకర్యాలతో ఈ పాఠశాల విద్యార్థుల ప్రతిభను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే కేంద్రంగా నిలవనుంది.ఇది కేవలం ఒక పాఠశాల నిర్మాణం మాత్రమే కాదు...ఇది వేలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థుల కలలకు బలమైన పునాది.ఇది విద్య ద్వారా సమాజాన్ని మార్చే సంకల్పానికి ప్రతీక.ఇది వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి చరిత్రలో మరో స్వర్ణ అధ్యాయంగా నిలవనుంది..

# జూలై 15లోగా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించాలి



● బెజ్జంకి తహశీల్దార్ శ్రీకాంత్

**బెజ్జంకి, జూలై 4(ప్రజావాణి):** జూలై 15లోగా ప్రతి ఓటరు తమ ఎన్యూమరేషన్ ఫారాన్ని సంబంధిత బీఎల్‌వోకు తప్పనిసరిగా సమర్పించాలని, గడువులోపు సమర్పించని పక్షంలో ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉందని సిద్దిపేట జిల్లా బెజ్జంకి తహశీల్దార్ శ్రీకాంత్ తెలిపారు.ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా బెజ్జంకిలో ఎన్యూమరేషన్ ఫారాల నమోదు, డిజిటలైజేషన్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లం శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి ప్రణీత్, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 15లోగా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించాలి..

● లేకుంటే ఓటు హక్కు కోల్పోయే అవకాశం



**బెజ్జంకి, జూలై 4(ప్రజావాణి)** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్ -- స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ ) కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని చీలాపూర్, గుండారం గ్రామాల్లో శనివారం ఎన్యూమరేషన్ ఫారాలు నింపడం, వాటి డిజిటలైజేషన్‌పై ఓటర్లకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, ప్రతి ఓటరు తమ ఎన్యూమరేషన్ ఫారాన్ని తప్పనిసరిగా పూర్తి చేసి సంబంధిత బీఎల్ఓలకు జూలై 15లోపు సమర్పించాలని సూచించారు. గడువులోపు ఫారం సమర్పించని పక్షంలో ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతి ఓటరు బాధ్యతగా తమ ఫారాలను సకాలంలో సమర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల సర్పంచులు, బీఎల్ఓ సూపర్వైజర్ రమేష్, పంచాయతీ కార్యదర్శులు, ఆశా వర్కర్లు, ఐకేపీ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ మైనారిటీ గురుకులంలో 5వ తరగతి అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం...!




**సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జులై -04 (ప్రజావాణి) ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి నరసింహ స్వామి.**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో తెలంగాణ మైనారిటీ బాలురు గురుకుల పాఠశాల లో 2026-27 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ తెలిపారు. 5వ తరగతి నాన్ మైనార్టీ సీట్ల వివరాలు ఎస్సీ-2 సీట్లు, ఎస్టీ - 1 సీట్లు, బీసీ-2 సీటు,మొత్తం - 5 సీట్లు అందుబాటులో ఉన్నాయి. 6,7,8,9 తరగతులలో గల మైనార్టీ సీట్లు కొరకు అర్హత కలిగిన విద్యార్థులు సంబంధిత పత్రాలతో జూలై 6 సాయంత్రం 4 గంట లోపు సద్వినియోగం చేసుకొగలరని ప్రిన్సిపల్ కోరారు. గమనిక: ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాలు, అర్హతలు, దరఖాస్తు విధానం కోసం మత్తడి పోచమ్మ ఎదురుగా జగిత్యాల రోడ్ వేములవాడ స్కూల్ లో నేరుగా సంప్రదించగలరు. అడ్మిషన్ ఇంచార్జ్ యమ్. శారద 8008973439 .

# రాష్ట్ర ప్రభుత్వ కనువిప్పు కోసమే కేటీఆర్ పర్యటన...

● కన్నెపల్లి పంపుహౌజ్‌ను సందర్శనను విజయవంతం చేయాలి.
● మంథనిమాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్.

**మంథని, మన సమగ్ర ప్రజావాణి జూలై 04**గోదావరినదిలో వృధాగా పోతున్న నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నా ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కన్నెపల్లి పంపుహౌజ్ పర్యటన చేపట్టినట్లు మంథనిమాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తెలిపారు.ఈ నెల 05 న కేటీఆర్ పర్యటన నేపథ్యంలో ఆయన కన్నెపల్లి పంపుహౌజ్‌ను సందర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు.మేడిగడ్డ బరాజ్ పిల్లర్లు దెబ్బతిన్నాయన్న సాకుతో ప్రభుత్వం రెండేళ్లుగా ప్రాజెక్టులో నీళ్లు ఆపడం లేదన్నారు.మేడిగడ్డ బరాజ్‌కు సంబంధం లేకుండా కన్నెపల్లి పంపుహౌజ్ ద్వారా నీటిని ఎత్తిపోసే అవకాశం ఉందని, ప్రతి రోజు ఒక టీఎంసీ నీరు వృదాగా పోతున్నా ముఖ్యమంత్రి,స్థానిక ఎమ్మెల్యే చోద్యం చూస్తున్నారని అన్నారు.



రెండేళ్లుగా ప్రాజెక్టుల్లో నీళ్లు ఆపకపోవడం మూలంగా ఈ ప్రాంతంలో భూగర్భజలాలు అడుగంటి పోయి రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని,ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే మాజీ మంత్రి,భిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కన్నెపల్లి పంపుహౌజ్ సందర్శన చేపట్టినట్లు ఆయన వివరించారు.కేటీఆర్ పర్యటన సందర్భంగా నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.





# మున్సిపాలిటీల పరిధిలోని వీధి వర్తకులకు సర్కారు బాసట ప్రకటించింది..

■ వీధి వ్యాపారులు కమిటీలుగా ఏర్పాటుకు సర్కారు అంగీకారము ...
■ కమిటీల్లో 33 శాతం మహిళా సభ్యులు ఉండేలా ఆదేశాలు
■ ఆయా మున్సిపాలిటీ కమిషనర్లు వీధి వర్తకుల కమిటీలకు చైర్మన్లు గా ఉండేలా సర్కారు ఆదేశాలు

**పలాస ప్రజావాణి ప్రతినిధి** ప్రభుత్వము వీధి వ్యాపారులకు సంబంధించి వారిని ఆర్థికంగా మరింత అభివృద్ధి చేసేందుకు వీలుగా కొత్త ప్రణాళికలను సిద్ధము చేశారు. ముఖ్యంగా రాష్ట్రము లోని అన్నికార్పొరేషన్లు అలాగే మున్సిపాలిటీల్లో వీధి వ్యాపారులకు సంబంధించి ప్రభుత్వం కొత్త నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా ఆయా మున్సిపాలిటీ పరిధిలోని చిన్న చిన్న వర్తకు లకు సంబంధించి కమిటీలుగా ఏర్పాటుకు సర్కారు అంగీకారము తెలిపారు. ఇందులో 33 శాతం మహిళ లకు ఈ వీధి వ్యాపారులు కమిటీలుగా ఏర్పాటుకు సర్కారు అంగీకారము తెలిపారు..ఈ కమిటీలకు ఆయా మున్సిపాలిటీ పాలిటి కమీషన్లు చైర్మన్లు గా ఉండేలా సర్కారు ఆదేశాలు జారీ చేశారు. వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు ఇస్తారు. ఈ గుర్తంపు కార్డులకు చట్టబద్దత కల్పిస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది . గుర్తింపు కార్డులు పొంది వ్యాపారం చేసే వారి పట్ల అధికారులు అక్రమంగా ఇబ్బందులు పెట్టరాదన్న నిబంధనలు అమలు చేశారు. వ్యాపార



అభివృద్ధి కోసం ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించే చర్యలు తీసుకున్నట్టు తెలిపారు.వీధి వ్యాపారుల జీవనోపాధిని మెరుగుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. వీధి వ్యాపారుల కోసం పట్టణాలు, నగరాల్లో స్థిరమైన, ఆకర్షణీయమైన స్థలాలను కేటాయించి వాటిలో 'స్మార్ట్ స్ట్రీట్ మార్కెట్ల'ను ఏర్పాటు చేస్తోంది.స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్లకు శ్రీకారం వీధి వ్యాపారుల జీవనోపాధిని మెరుగుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. వీధి వ్యాపారుల కోసం పట్టణాలు, నగరాల్లో స్థిరమైన, ఆకర్షణీయమైన స్థలాలను కేటాయించి వాటిలో 'స్మార్ట్ స్ట్రీట్ మార్కెట్ల'ను ఏర్పాటు చేస్తోంది. వీధుల్లో రద్దీని తగ్గించడం, వీధి వ్యాపారుల జీవనోపాధిని మెరుగుపరచడం, వారికి స్థిరమైన మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును ప్రారంభించాలని, స్వయం సహాయక సంఘాలలోని కుటుంబాలను కూడా ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మెప్మా ఆధ్వర్యంలో పైలట్ ప్రాజెక్టు కింద నెల్లూరు నగరంలోని మైపాడు రోడ్డులో 200 షాపులతో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్






ఏర్పాటుకు అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. సర్కారు వీధి వ్యాపారులకు సంబంధించి కొత్త విధానాలు అమల్లోకి రానున్నాయని తెలిపారు..

# ఇందుర్తిలో మెగా మెడికల్ క్యాంప్

● ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 300 మందికి వైద్య పరీక్షలు -- ఉచిత మందుల పంపిణీ

**చిగురుమామిడి, జూలై 4:**గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, కరీంనగర్‌కు చెందిన సివిఎం హాస్పిటల్ సౌజన్యంతో చిగురు మామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆలయ ఫౌండేషన్ చైర్మన్ పరికిపండ్ల నరహరి, ఐఏఎస్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై వైద్య సేవలను వినియోగించు కున్నారు.ఈ వైద్య శిబిరంలో సుమారు 300 మందికి పైగా గ్రామ ప్రజలకు రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్) పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.అదేవిధంగా ప్రమాదాల్లో కాళ్లు కోల్పోయిన వారికి కృత్రిమ కాళ్ల అమరిక కోసం నమోదు చేపట్టడంతో పాటు కంటి పరీక్షలు కూడా నిర్వహించి, అవసరమైన వారికి తదుపరి చికిత్సపై వైద్యులు సూచనలు అందించారు.ఈ సందర్భంగా



గ్రామ సర్పంచ్ చింతపూల నరేందర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న ఆలయ ఫౌండేషన్ చైర్మన్ పరికిపండ్ల నరహరి ఐఏఎస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఎంతో దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతపూల అనిల్, కొండాపూర్ మాజీ సర్పంచ్ వంగర మల్లేశం, వార్డు సభ్యులు లావణ్య, లక్ష్మణ్



కుమార్,కిరణ్,లక్ష్మి,పూజ,తిరుపతి,విజయ్,అనిల్, గ్రామపంచాయతీ కార్యదర్శి స్వర్ణలత, లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘునాథ్ రెడ్డి, విష్ణు, గౌరీశంకర్, ఆలయ ఫౌండేషన్ అదనపు సీఈవో మిట్టపల్లి రాజేంద్ర కుమార్, ఉమేష్, రామంచ తిరుపతి, కోలుగూరి వెంకటేష్, సివిఎం హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ బాట్ల శ్రీధర్, ఎండీ ఫిజిషియన్ డాక్టర్ బాట్ల సునీత, సైకాలజిస్ట్ డాక్టర్ బచ్చు అనుదీప్, ఆర్థోపెడిక్ నిపుణుడు డాక్టర్ శ్రీధర్ రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్‌తో పాటు వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## స్వతంత్ర సమర యోధుడు మన్యం పులి, అల్లూరి సీతారామరాజు గారి 100వ జయంతి ఉత్సవం, బిజెపి కూనవరం మండల శాఖ ఆధ్వర్యంలో, ఘనంగా పూల మాల వేసి నివాళులర్పించారు



**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం జూలై 4** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ పోలవరం మండలం టేకుల బోరు సెంటర్లో మన్యం పులి అల్లూరి సీతారామరాజు గారి 100వ జయంతి. బిజెపి ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది బిజెపి రాష్ట్ర నాయకులు నోముల రామారావు మాట్లాడుతూ మన్య ప్రాంత గిరిజనుల హక్కుల కోసం, బ్రిటిష్ వారిపై, సాయుధ పోరాటం, జరిపి వారిలో పోరాట పటిమను,నింపి, బ్రిటిష్ వారిని ఈ భూమి నుండి పారాదోలాలి. అనితెలుగడ్డపై ఉద్యమ స్ఫూర్తినినింపి పోరాటం సలిపిన తెలుగు బిడ్డ, అల్లూరి సీతారామ రాజు గారి పోరాటం యావత్ దేశానికి సాటి, అని కొనియాడటం జరిగింది ఈ కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షులు, కరక పవన్, గేద శ్రీనివాస్, నారాయణ, ప్రవీణ్, గోళ్ళ కుమారి, ప్రదీప్, నానుపల్లి హరి, ముఖ్య నాయకులు హాజరై, వారికి ఘనంగా నివాళులు అర్పించటం జరిగింది.

# ఘనంగా విద్యార్థి మండలి ఎన్నికలు

● హెడ్ బాయ్‌గా కడ నవదీప్,హెడ్ గర్ల్‌గా నూకల సహజ





**రాయికల్; జూలై 04 (ప్రజావాణి)** రాయికల్ మండలంలోని భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి విద్యార్థి మండలి ఎన్నికలను శనివారం ఘనంగా నిర్వహించారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఓటు హక్కు కల్పించారు.హెడ్ బాయ్ పదవికి కొమ్ము షిషివిస్ట కు 'క్యాండిల్', మామిడిపల్లి మణికంఠకు 'కప్', కడ నవదీప్‌కు 'ఫ్లవర్' గుర్తులు కేటాయించారు. హెడ్ గర్ల్ పదవికి బొడ్డు మధుమితకు 'పెన్', నూకల సహజకు 'కుండ', బోగ వైష్ణవికి 'కత్తెర' గుర్తులతో పోటీ చేశారు.ఓట్ల లెక్కింపు అనంతరం హెడ్ బాయ్‌గా కడ నవదీప్ 126 ఓట్లతో, హెడ్ గర్ల్‌గా నూకల సహజ 101 ఓట్లతో విజయం సాధించారు.గెలుపొందిన విద్యార్థులను పాఠశాలప్రధానోపాధ్యాయురాలు యు.వి. రమణి, ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, పులిశెట్టి సంజయ్ కుమార్, తాటిపెల్లి వేణు గోపాల్, కూరగాయల సురేష్, కోల రాజగోపాల్, కమారుద్దీన్, అగుల్ల సత్యనారాయణ, గాలి పుష్పలత, చింత శైలజ, బైరవేని వంశీధర్ రావు, సాయబు అభినందించారు.

# దొడ్డి కొమురయ్య త్యాగస్ఫూర్తి చిరస్మరణీయం -- ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు

**ప్రజావాణి జూలై :04 సంగారెడ్డి ప్రతినిధి:**దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని సండే మార్కెట్ వద్ద ఉన్న దొడ్డి కొమురయ్య కాంస్య విగ్రహానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడిగా నిలిచిన దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, అణచివేతకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో



మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి , డాక్టర్ శ్రీహరి, పుష్ప నగేష్, లాడే మల్లేశం, లాడే బాలు, పార్టీ నాయకులు,



ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొని దొడ్డి కొమురయ్యకు ఘనంగా నివాళులర్పించారు

# రైతులకు--చిన్న వ్యాపారులకు చేయూత..

- **గాగిల్లాపూర్‌లో వార సంత ప్రారంభించిన సర్పంచ్ జానకి-రాజు**

**బెజ్జంకి,జూలై 4 (ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వార సంతను గ్రామ సర్పంచ్ ఎర్రల జానకిరాజు శనివారం ప్రారంభించారు. గ్రామ ప్రజలకు నిత్యావసర వస్తువులు ఒకేచోట సరసమైన ధరలకు అందించడంతో పాటు స్థానిక రైతులు, చిన్న వ్యాపారులు తమ ఉత్పత్తులను నేరుగా విక్రయించుకునే అవకాశాన్ని కల్పించే ఉద్దేశంతో ఈ వార సంతను ఏర్పాటు



చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి ప్రజా అవసరాలకు అనుగుణంగా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. వార సంత గ్రామ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని, వ్యాపారులు నాణ్యమైన వస్తువులను సరసమైన ధరలకు విక్రయిస్తూ పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చింతలపల్లి పద్మ, వార్డు సభ్యులు బండిపెల్లి రమేష్, చింతలపల్లి లత-కొండల్ రెడ్డి, సొల్లు బాలయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ మాచం శ్రీనివాస్, కాచం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఖమ్మం జిల్లాలో చురుగ్గా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్...!

- **జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** ఖమ్మం జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సవరణ కార్యక్రమం అత్యంత పారదర్శకంగా, చురుగ్గా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే ఈ ప్రక్రియ ముఖ్య ఉద్దేశ్యమని కలెక్టర్ తెలిపారు. కొత్త ఓటర్లను చేర్చడం, చనిపోయిన వారిని ఓటరు జాబితా నుండి తొలగించడం ఓటర్ల వ్యక్తిగత వివరాల్లో అవసరమైన సవరణలు చేపట్టడం ఈ ప్రక్రియ లో చేస్తారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ ఇప్పటికే విజయవంతంగా పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. పంపిణీ చేసిన ఫారాలను పూర్తి చేసి, తిరిగి స్వీకరించే ప్రక్రియ ప్రస్తుతం వేగంగా కొనసాగుతోందన్నారు. అర్హులైన వారందరూ తమ వివరాలను సకాలంలో అందించాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో 1460 మంది



బూత్ లెవల్ అధికారులు ఓటరు ప్రత్యేక సవరణ కార్యక్రమంలో నిమగ్నమై పనిచేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా 98.82 శాతం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి చేసినట్లు, ఇప్పటివరకు 11.85 శాతం ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయినట్లు తెలిపారు. స్వీకరించిన ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా చేపడుతున్నట్లు కలెక్టర్ అన్నారు. దీనివల్ల ఓటర్ల జాబితా మరింత ఖచ్చితత్వంతో రూపొందుతుందని తెలిపారు. ఓటర్లకు సహకరించడానికి మునిసిపల్, మండల కేంద్రాల్లో సహాయక కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ అన్నారు. సహాయక కేంద్రాల బాధ్యులు ప్రజల సందేహాలు తీర్చడంతోపాటు, ఎన్యుమరేషన్ ఫారాలు నింపడంలో సహకరిస్తారని తెలిపారు. ఓటర్ల ప్రత్యేక సవరణ ప్రక్రియపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని కలెక్టర్ అన్నారు. ఇది పూర్తిగా నిబంధనలకు లోబడి, పారదర్శకంగా జరుగుతున్న ప్రక్రియ అని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటుహక్కు కల్పించడమే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణతో జిల్లా యంత్రాంగం పనిచేస్తున్నట్లు అన్నారు. ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఓటరు నమోదు, సవరణ ప్రక్రియలో చురుగ్గా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ...!


- **50% ఫీజు కన్సెషన్ ఇవ్వాలని అన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాలలకు డీఐఈవో సర్క్యులర్.**

**సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జులై -04 (ప్రజావాణి) ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి నరసింహ స్వామి.** జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ జిల్లా నాయకులు చేసిన విజ్ఞప్తి మేరకు జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి శరత్ కుమార్ కీలక నిర్ణయం తీసుకున్నారు. జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు విద్యా ఫీజులో 50% రాయితీ కల్పించాలంటూ అన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లకు సర్క్యులర్ కాపీని విడుదల చేశారు.
సర్క్యులర్ లోని ముఖ్యాంశాలు:
- ఎవరికి వర్తిస్తుంది: రాజన్న సిరిసిల్ల జిల్లాలో గుర్తింపు పొందిన ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ 1వ సంవత్సరం, 2వ సంవత్సరం చదువుతున్న జర్నలిస్టుల పిల్లలు
- రాయితీ: మొత్తం ట్యూషన్ ఫీజులో 50% రాయితీ
- అమలు: తక్షణమే అమలు చేయాలని, అడ్మిషన్ల సమయంలోనే ఈ రాయితీ వర్తింపజేయాలని ఆదేశం

జర్నలిస్ట్ యూనియన్ టీ.ఎస్. జేయు. విజ్ఞప్తి నేపథ్యం
శుక్రవారం రోజున జిల్లా తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ నాయకులు డీఐఈవో శరత్ కుమార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రస్తుత కాలంలో విద్యా ఖర్చులు పెరగడంతో జర్నలిస్టుల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాయని, ప్రభుత్వం తరపున ఏదైనా సహాయం అందించాలని కోరారు. ఈ



విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణించిన డీఈఈవో వెంటనే చర్యలు తీసుకున్నారు. టీ.ఎస్. జేయు. యూనియన్ నాయకుల హర్షం
ఈ నిర్ణయంపై జిల్లా టీ.ఎస్. జేయు. రాష్ట్రనాయకులు అనిల్ కుమార్. హర్షం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యలపై స్పందించి తక్షణమే సర్క్యులర్ జారీ చేసిన డీఐఈవో శరత్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రాయితీ వల్ల జిల్లాలోని పలువురు జర్నలిస్టుల పిల్లలకు విద్య విషయంలో మేలు జరుగుతుందని అన్నారు. ఈ సర్క్యులర్ అమలుతో జిల్లాలోని సుమారు 40 కి పైగా ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రయోజనం కలుగుతుందని అధికారులు తెలిపారు. రాయితీ పొందేందుకు తల్లిదండ్రులు తమ ప్రెస్ కార్డు, యూనియన్ గుర్తింపు కార్డు, కళాశాలలో అడ్మిషన్ రుజువులను సమర్పించాల్సి



OFFICE OF THE DISTRICT INTERMEDIA
TE EDUCATION OFFICE RAJANNA SIRCILLA
BOARD OF INTERMEDIATE EDUCATION TELANGANA HYDERABAD

Rc.No.386/Admissions/2026 Date:- 04.07.2026

Sub:- DIEO, Rajanna Sircilla –Admissions –fee concession to the children of working journalists studying in recognized Private Junior Colleges in the District for the academic Year 2026-2027- Instructions –Regarding.
Ref:- Representation submitted by the President and General Secretary, Telangana state Journalist Union of (TSJU), Rajanna Sircilla.

******

The President and General Secretary of Telangana State Journalist Union of (TSJU) Rajanna Sircilla District, have represented to this office requesting that fee concession be extended to the children of working Journalists who are pursuing Intermediate Education in recognized private junior colleges of Rajanna Sircilla District during the academic 2026-2027 In view of the above, all the Correspondents/Managements/Principals of recognized private Junior colleges in Rajanna Sircilla District are here by requested to extend to extend 50% fee concession to children of working Journalists studying in their institutions for the Academic year 2026-2027 as a welfare measure and in recognition of the services rendered by the journalism fraternity to society.

The managements are requested to consider the request positively and extend the above concession wherever feasible.

The action taken in this regard may be communicated to this office for information and record

Dist.Intermediate Edu.Officer
O/o.the D.I.E.O.Office
RAJANNA SIRCILLA

TO
All the correspondents/principals of Recognized private Junior Colleges, in the district

ఉంటుందని కళాశాలలకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీ.ఎస్. జేయు. రాష్ట్ర నాయకుడు అనిల్ కుమార్,జిల్లా అధ్యక్షులు కొల్లూరు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు. తాటిపల్లి నరసింహస్వామి, వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు కోడం కనకయ్య, మరియు కమిటీ సభ్యులు. గున్నాల నరేష్, దూస రాజేందర్, చిలుక దేవదాసు, నూక సంతోష్, నరేందర్, ఏనుగుల శ్రీనివాస్, లు జిల్లా ఇంటర్ విద్యా అధికారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ దూరవిద్య ప్రవేశాలు

- **కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎస్.ఓ కుమార్ కోఆర్డినేటర్ డాక్టర్ కే రాజేంద్రం**



**జమ్మికుంట జూలై 04 (ప్రజావాణి):**కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం బి ఆర్ ఏ ఓ యు ద్వారా డిగ్రీ దూరవిద్య ప్రవేశాల నోటిఫికేషన్ విడుదలైనట్లు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎస్.ఓ. కుమార్, కోఆర్డినేటర్ డాక్టర్ కే. రాజేంద్రం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత విద్యాసంవత్సరానికి గానూ బీఏ బీకాం బీఎస్సీ కోర్సులలో చేరాలనుకునే ఆసక్తి గల విద్యార్థులు ఈ ఏడాది ఆగస్టు 7వ తేదీ (07-08-2026) లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు కొత్తగా చేరేవారితో పాటు ప్రస్తుతం ద్వితీయ తృతీయ సంవత్సరాలు చదువుతున్న విద్యార్థులు కూడా తమ వార్షిక ట్యూషన్ ఫీజును నిర్ణీత గడువులోగా చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు ప్రవేశాలుఇతర పూర్తి వివరాల కోసం విద్యార్థులు 7382929775 ఫోన్ నెంబరులో సంప్రదించవచ్చని పేర్కొంటూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఈ అద్భుతమైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు

# అనుమతులు లేకుండా దాబాలో మద్యం సరఫరా, దాబా సీజ్

- **ఎనిమిది మందిపై సుమోటో కేసు నమోదు**



**ప్రజావాణి నంగునూరు జుల్వై,04:** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని రాంపూర్ ఎక్స్ రోడ్ వద్ద ఉన్న ఓ దాబాపై పోలీసులు దాడి నిర్వహించి, అనుమతులు లేకుండా మద్యం సరఫరా చేస్తున్న నిర్వాహకుడితో పాటు మొత్తం ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు. రాజగోపాలపేట ఎస్సై వివేక్ తెలిపిన వివరాల ప్రకారం.. జూలై 3వ తేదీ రాత్రి సుమారు 11 గంటల సమయంలో పోలీసులు రాంపూర్ ఎక్స్ రోడ్ వద్ద ఉన్న రాజబోయిన రాజు నిర్వహిస్తున్న దాబాపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాబాలో ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి లేదా లైసెన్స్ లేకుండానే ఏడుగురు బయటి వ్యక్తులకు కూర్చునే ఏర్పాట్లు చేసి మద్యం సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. దీంతో దాబా నిర్వాహకుడు రాజబోయిన రాజుతో పాటు అక్కడ ఉన్న మరో ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, మొత్తం ఎనిమిది మందిపై సుమోటో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. శనివారం పంచాయతీ కార్యదర్శి దాబాకు నోటీసులు జారీ చేసి సీజ్ చేసినట్లు ఎస్సై వెల్లడించారు. అనుమతులు లేకుండా మద్యం విక్రయాలు, సరఫరా చేసే వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.

# నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక సహాయం

- **మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యం లో**

**సిద్దిపేట్ /రాయపోల్ జూలై 04(ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా కుకునూరు పల్లి మండలంలోనిలకుడారం గ్రామానికి చెందిన దివ్య అనే అమ్మాయి వివాహ ఖర్చులకు 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. మల్కాజ్ గిరి మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆర్గనైజేషన్ సభ్యులు తెలిపారు . ఈ కార్యక్రమంలో సభ్యులు మల్లికార్జున్,అనిల్ రెడ్డి,విజయ్,నంద కుమార్,కృష్ణ,నితిన్ రెడ్డి,శ్రీకాంత్ పాల్గొన్నారు



# పీడీఎస్ బియ్యాన్ని అక్రమ మార్గంలో తరలించడం, మళ్లించడం ఆవక తవకలకు పాల్పడితే సంబంధిత వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా పౌరసరఫలాధికారి నిత్యానంద్ హెచ్చరించారు.



**మన ప్రజావాణి. మెదక్ ప్రతినిధి. జూలై 4**అసిస్టెంట్ సివిల్ సప్లై ఆఫీసర్, వారి సిబ్బంది మరియు స్టేట్ టాస్క్ ఫోర్స్ టీమ్-2, హైదరాబాద్ అధికారులతో కలిసి మెదక్ పట్టణంలోని ఎన్. నర్సమ్మ నిర్వహిస్తున్న ఫెయిర్ ప్రైస్ షాప్ నెం. 1784018 లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారని విద్యానంద్ తెలిపారు తనిఖీలలో షాపులో 12.42 క్వింటాళ్ల సన్న బియ్యం మరియు 61.28 క్వింటాళ్ల దొడ్డు బియ్యం నిల్వలు తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో సంబంధిత డీలర్‌పై అత్యావశ్యక వస్తువుల చట్టం, 1955 ప్రకారం సెక్షన్ 6-ఎ కింద కేసు నమోదు చేయడం జరిగింది. రేషన్ కార్డు లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు, తదుపరి జిల్లా కలెక్టర్ (సివిల్ సప్లైస్) వారి ఆదేశాలు వెలువడే వరకు దుర్గాప్రసాద్ నిర్వహిస్తున్న ఫెయిర్ ప్రైస్ షాప్ నెం. 1784002 కు సదరు షాపు ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరా అధికారి మాట్లాడుతూ, మెదక్ జిల్లాలోని ఏ ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్ అయినా పీడీఎస్ బియ్యాన్ని అక్రమ మార్గంలో తరలించడం, మళ్లించడం లేదా దుర్వినియోగం చేసినట్లు గుర్తిస్తే, వారిపై కూడా సెక్షన్ 6-A కింద కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు.

# పుల్కల్ మండలం లో దంచి కొట్టిన వర్షం

- **హర్షం వ్యక్తం చేస్తున్నారు రైతులు**







**ప్రజావాణి పుల్కల్ ప్రతినిధి జూలై 4** పుల్కల్ మండలంలో సాయంత్రం ఏడు గంటల సమయంలో భారీ వర్షం కురిసింది ఈ వర్షం కురియడం వల్ల గత నెల రోజుల క్రితం వేసిన పత్తి పంటలకు ఈ వర్షం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయా గ్రామాల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు అంతేకాకుండా ఇలాంటి వర్షాలు మరెన్నో కురిసి తమ రైతులను రాజులుగా చేసేది ఒకే ఒక్కడు అది వరుడు వరుణుడు సహకరిస్తే రైతు రాజు అయ్యేది ఖాయం అంటున్న ఆయా గ్రామాల రైతులు మృగశిర కార్తె వచ్చి నెల రోజులు గడుస్తున్న ఇప్పటికీ వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతన్నలకు ఒక్కసారిగా వరుణుడు కరుణించడంతో సుమారు రెండు గంటల పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి రైతుల పంట పొలాల్లో నీరు నిలిచాయి దీంతో రైతన్నలు ఎంతో ఆ నందం వ్యక్తం చేస్తున్నారు ఇలాగే తమ పంట చేతికి వచ్చేవరకు సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని రైతన్నలు కోరుతున్నారు గత సంవత్సరం అతివృష్టి అనావృష్టి వల్ల చేతికి వచ్చిన పంట చేజారి పోవడంతో రైతన్నలు తీవ్ర అప్పుల ఊబిలో పడ్డారు ఈసారైనా సకాలంలో సమృద్ధిగా వర్షాలు పడి రైతన్నలను ఆదుకోవాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు

# చిగురుమామిడి రైతు వేదికలో ఉచిత పత్తి విత్తనాల పంపిణీ

● అధిక సాంద్రత సాగుతో అధిక దిగుబడులు సాధించాలి: కంది తిరుపతి రెడ్డి



**మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి):** చిగురుమామిడి మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం పత్తి పంట సాగు చేస్తున్న రైతులకు ఉచితంగా పత్తి విత్తనాలను వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. మండలంలోని ఆరు రైతు వేదికల క్లస్టర్ల పరిధిలోని రైతులు ఈ కార్యక్రమానికి హాజరై విత్తనాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎకరానికి నాలుగు పత్తి విత్తనాల ప్యాకెట్ల చొప్పున పంపిణీ చేయగా, ఒక్కో రైతుకు గరిష్ఠంగా రెండు ఎకరాలకు సరిపడా విత్తనాలను మాత్రమే అందజేశారు. ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులతో రైతు వేదికకు వచ్చిన అర్హులైన రైతులకు ఉచితంగా విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి (ఏవో) పున్నం చందర్ తెలిపారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేయడం ద్వారా తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ మొక్కలను పెంచి, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉందన్నారు. ఈ సరికొత్త సాగు విధానాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని అధిక ఆదాయం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈవోలు) అఖిల, సౌమ్య, సతీష్, ప్రణయ్, రాకేష్, ఖలీల్, కాంగ్రెస్ పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షుడు అందె సురేష్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగిద్దాం



**రాయపోల్ జూలై 04(ప్రజావాణి) :** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలో నిజాం నిరంకుశ పాలన, వెట్టిచాకిరి, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా రైతాంగాన్ని సంఘటితం చేసి పోరాటానికి మార్గదర్శకుడిగా నిలిచిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయమని సిపిఎం నాయకులు ఉడిది నాగరాజు పేర్కొన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య 80 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య 1946 జూలై 4న జనగామ జిల్లా కడవెండి గ్రామంలో రైతాంగ హక్కుల కోసం సాగిన ఉద్యమంలో దొరల గుండాల కాల్పుల్లో అమరుడైన దొడ్డి కొమురయ్య త్యాగం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాంది పలికిందని గుర్తు చేశారు. ఆయన త్యాగస్ఫూర్తితో వేలాది మంది రైతులు ఉద్యమంలో పాల్గొని సామాజిక న్యాయం, సమానత్వం కోసం పోరాడారని తెలిపారు. దొడ్డి కొమురయ్య ఆశయాలను భావితరాలకు చాటిచెప్పాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, సమాజంలో అణగారిన వర్గాల హక్కుల సాధనకు ఆయన చూపిన మార్గం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మహేందర్ రెడ్డి, ప్రవీణ్, నాగరాజు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.


# రిటైర్డ్ టీచర్ వైకుంఠం సేవలను స్మరించుకున్న కాంగ్రెస్ నాయకులు



**మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్ తండ్రి, రిటైర్డ్ ఉపాధ్యాయులు వైకుంఠం గారి సంవత్సరిక కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షుడు అందె సురేష్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు వైకుంఠం గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, వైకుంఠం గారు ఉపాధ్యాయుడిగా ఎందరో విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసి, విద్యా రంగానికి, సమాజానికి విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. ఆయన నిబద్ధత, క్రమశిక్షణ, సేవాభావం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, దోమ శ్రీనివాస్ రెడ్డి, బి. రవీందర్, చకిలము శ్రీనివాస్, గట్టు ప్రశాంత్, గడ్డం అనిల్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు పాల్గొని వైకుంఠం గారి సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులర్పించారు.

# బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ నూతన కమిటీ ఎంపిక

● నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా కండె తిరుపతి కార్యదర్శిగా మాతంగి అశోక్ ను ఏకగ్రీవంగా ఎన్నిక



**జమ్మికుంట జులై 4 (ప్రజావాణి):** బహుజన్ సమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం లోని అన్నీ కమిటీలను నిబలోపేతం చేసేందుకు రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాలతో జిల్లా అధ్యక్షుల ఆమోదంతో నియోజకవర్గ అధ్యక్షులు గిన్నారపు మహేందర్ అధ్యక్షతన నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా కండె తిరుపతి కార్యదర్శిగా మాతంగి అశోక్ నీ నియమించడం జరిగిందిఈ సందర్భంగా హాజరైన ఆదిలాబాద్ జోన్ ఇంచార్జీ పల్లె ప్రశాంత్ గౌడ్ పార్లమెంట్ ఇంచార్జ్ దొడ్డే శ్రీనివాస్ నూతనంగా నియమితులైన వారికి శు భాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలోజిల్లా కార్యవర్గ సభ్యులు కప్పల రవి కుమార్.నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ అంబాల ప్రభాకర్ హాజరై బాబాసాహెబ్ అంబేద్కర్ కాన్షిరాం ఆశయాలను, బీఎస్పీ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ నియోజకవర్గంలో బహుజన వర్గాలలో ఉన్న ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలపై పోరాటం చేయాలని రానున్న 2028 ఎన్నికలకు బహుజన కులాలను ఏకం చేసి రాజ్యాధికారం సాధించే దిశగా సాగాలని కోరారుఈ సమావేశంలో సీనియర్ నాయకులు మారపెల్లి మొగిలయ్య, సీనియర్ నాయకులు రామ్ రాజేశ్వర్ ఇల్లందులరమేష్ అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి గ్రీన్‌ఫీల్డ్"ఎయిర్‌పోర్టు"లో కీలక అడుగులు

- సీతంపేట, సుజాతనగర్‌లే అనుకూల ప్రాంతాలుగా గుర్తింపు
- కేంద్ర మంత్రి రాంమోహన్ నాయుడుకు నివేదిక పంపిన మంత్రి తుమ్మల
- 667 ఎకరాల్లో నిర్మాణానికి అవకాశం...
- ఆరు ప్రాంతాల్లో సాధ్యాసాధ్యాల అధ్యయనం








**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (జూలై 04):** దశాబ్దాలుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లావాసులు ఎదురుచూస్తున్న గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం కల సాకారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ఇప్పటికే ప్రతిపాదించిన స్థలాలు సాంకేతిక, ఆర్థిక కారణాలతో అనుకూలం కాదని తేలడంతో, జిల్లా యంత్రాంగం ద్వారా ప్రత్యామ్నాయ స్థలాలపై చేపట్టిన సమగ్ర సాధ్యాసాధ్యాల అధ్యయన నివేదికను వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత-జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రాంమోహన్ నాయుడుకు అందజేశారు. ఈ మేరకు జులై 4నమంత్రి తుమ్మల లేఖ రాశారు. గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు ఏర్పాటుపై గతంలో తాను పంపిన లేఖలను ప్రస్తావిస్తూ, తాజా పరిణామాలను ఇందులో వివరించారు.

**రెండు పాత ప్రతిపాదనలకు అడ్డంకులు...**

కొత్తగూడెం సమీపంలో గతంలో ప్రతిపాదించిన రెండు స్థలాల్లో ఒకటి సాంకేతికంగా, మరొకటి ఆర్థికంగా(భూసేకరణకు) అనుకూలం కాదని తేలడంతో ప్రాజెక్టు ముందుకు సాగలేదు. దీంతో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సూచన మేరకు జిల్లా యంత్రాంగం స్వతంత్ర సాంకేతిక సంస్థ 'రాజ్ టెక్నాలజీస్'ను రంగంలోకి దించి, సాంకేతికంగా, ఆర్థికంగా అనుకూలమైన కొత్త స్థలాలను గుర్తించే బాధ్యతను అప్పగించింది. ఇటీవల ఢిల్లీలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కేంద్ర మంత్రిని కలిసినప్పుడు, కొత్త స్థల ప్రతిపాదనపై పది రోజుల్లో ఫీజిబిలిటీ నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. ఆ మేరకు నిర్దేశిత గడువులోగానే నివేదికను సిద్ధం చేసి కేంద్రానికి పంపడం గమనార్హం.

**ఆరు ప్రాంతాల పరిశీలన...**

రెండు స్థలాలు ఖరారు. ఏటీఆర్-72-600 తరహా విమానాలకు అనుగుణంగా విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో జిల్లాలోని ఆరు ప్రాంతాల్లో భూమి లభ్యత, భూతల స్వరూపం, రన్‌వే దిశ, ఎత్తు పరిమితి ఉపరితలాలు (అబ్‌స్టకల్ లిమిటేషన్ సర్ఫేసెస్), పర్యావరణ అంశాలు, రవాణా సౌకర్యాలను నిపుణుల బృందం క్షుణ్ణంగా పరిశీలించింది. ఈ ప్రాథమిక సాధ్యాసాధ్యాల అధ్యయనంలో సీతంపేట, సుజాతనగర్ ప్రాంతాలు అవసరమైన కీలక సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా, అనుకూలమైన భూతలం,భూవినియోగం,నిర్వహణ పరిస్థితులతో ఉన్నట్లు తేలింది సుమారు 667 ఎకరాల ప్రతిపాదిత అభివృద్ధి స్థలాన్ని ఎలాంటి ప్రధాన పర్యావరణ, సాంకేతిక అవరోధాలు లేకుండానే సమకూర్చవచ్చని నివేదిక స్పష్టం చేసింది. దీంతో ఏళ్లుగా నానుతున్న స్థల నిర్ధారణ సమస్యకు తెరపడే అవకాశం కనిపిస్తోంది.

**జిల్లా ప్రాధాన్యతను వివరించిన మంత్రి...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యూహాత్మక ప్రాంతంలో ఉండటమే కాక, విశాలమైన గిరిజన, పారిశ్రామిక, పర్యాటక ప్రాంతంగా విలసిల్లుతోందని మంత్రి తుమ్మల తన లేఖలో పేర్కొన్నారు. సింగరేణి బొగ్గు గనులు, హెవీ వాటర్ ప్లాంట్, ఐటీసీ, బీపీఎల్ వంటి ప్రముఖ పారిశ్రామిక సంస్థలకు ఈ జిల్లా నిలయంగా ఉందని వివరించారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి క్షేత్రానికి ఏటా లక్షలాది మంది భక్తులు దేశ, విదేశాల నుంచి తరలివస్తుంటారని, గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం అందుబాటులోకి వస్తే వారి ప్రయాణం మరింత సులభతరమవుతుందని తెలిపారు. అంతేకాక, జిల్లాలోని అటవీ సంపద, ఖనిజ వనరులు, ఎకో టూరిజం అవకాశాలు, ప్రతిపాదిత ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ వంటి ప్రాజెక్టులకు విమానాశ్రయం మరింత బలం చేకూరుస్తుందని, తద్వారా పెట్టుబడులు పెరిగి విద్యా, పారిశ్రామిక, పర్యాటక రంగాల్లో వేగవంతమైన అభివృద్ధికి మార్గం సుగమమవుతుందని పేర్కొన్నారు.

**సంపూర్ణ సహకారం అందిస్తామన్న మంత్రి...**

ఫీజిబిలిటీ నివేదికను దయచేసి పరిగణనలోకి తీసుకుని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కేంద్ర మంత్రిని తుమ్మల తన లేఖలో అభ్యర్థించారు. ఈ ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం అవసరమైన అన్ని విధాలుగా సంపూర్ణ సహకారం అందిస్తాయని హామీ ఇచ్చారు. ఫీజిబిలిటీ అధ్యయన నివేదిక ప్రతిని కూడా లేఖతో పాటు కేంద్ర మంత్రికి జతచేసినట్లు తెలిపారు.

**త్వరలో వాస్తవరూపం దాల్చనున్న చిరకాల స్వప్నం...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లావాసుల దశాబ్దాల కల అయిన గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం, తాజా పరిణామాలతో సాకారానికి మరింత చేరువైందని అధికార వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. కేంద్రం నుంచి తుది ఆమోదం లభిస్తే, గిరిజన, పారిశ్రామిక, పుణ్యక్షేత్ర ప్రాధాన్యత కలిగిన ఈ జిల్లాకు గగనతల అనుసంధానం ఏర్పడి, ప్రాంతీయ ఆర్థిక ముఖచిత్రమే మారిపోనుందని పరిశీలకులు పేర్కొంటున్నారు.

# చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం

● ఉప్పల్ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జూలై 4 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, సీనియర్ నాయకులు మందుముల పరమేశ్వర్ రెడ్డిని చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన నేపథ్యంలో, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, అలాగే ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డికి నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతోందని, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ మార్గదర్శకత్వంలో పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి మందుముల పరమేశ్వర్ రెడ్డి చేస్తున్న కృషి ప్రతి కార్యకర్తకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆయన నాయకత్వం, మార్గదర్శకత్వంలో చిల్కానగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. మందుముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని సూచించారు. చిల్కానగర్ డివిజన్‌లో పార్టీని మరింత బలోపేతం చేయడంలో నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్ సమర్థవంతంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధి, ప్రజాసేవ కోసం కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎస్ ఐఆర్ ప్రత్యేక సంక్షిప్త ఓటరు జాబితా సవరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన

- బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి
- ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఎస్ ఐఆర్ ప్రక్రియ నిర్వహించాలని అధికారులకు సూచన







**మేడిపల్లి జూలై 04( మన ప్రజావాణి)** మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్‌లో కొనసాగుతున్న ప్రత్యేక సంక్షిప్త ఓటరు జాబితా సవరణ ఎస్ ఐఆర్ కార్యక్రమాన్ని మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు. బోడుప్పల్, చెంగిచర్ల,పీర్జాదిగూడ, మేడిపల్లి డివిజన్లలోని పలు పోలింగ్ బూత్‌లను సందర్శించిన రాగిడి లక్ష్మారెడ్డి,బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి,మాజీ మేయర్లు జక్క వెంకట్ రెడ్డి,సామల బుచ్చిరెడ్డి, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు--కార్యదర్శులు,బిఎల్ ఓలతో కలిసి జరుగుతున్న ప్రక్రియను సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రతి బూత్‌లో ఫారాల పంపిణీ,దరఖాస్తుల స్వీకరణ,ఓటర్లకు అందుతున్న సహాయం, బిఎల్ఏ ల పనితీరు,ప్రజల స్పందన వంటి అంశాలను పరిశీలించి,క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. పలువురు ఓటర్లు తమకు ఎదుర వుతున్న ఇబ్బందులను వివరించగా,వాటిని వెంటనే బోడుప్పల్ డిప్యూటీ కమిషనర్ శైలజ దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వేర్వేరు బూత్‌లలో నమోదై ఉండడం,చిరునామా మార్పులు,మొబైల్ నంబర్లు లింక్ కాకపోవడం,నిరక్ష రాస్యులు,వృద్ధులు,మహిళలు ఫారాలు నింపడంలో ఇబ్బందులు ఎదుర్కొం టున్నట్లు గుర్తించారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సహాయక కౌంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచాలని అధికారులను కోరారు. డిప్యూటీ కమిషనర్ శైలజ సానుకూలంగా స్పందిస్తూ, ప్రజలకు ఎలాంటి అసౌ కర్యం కలగకుండా అవసరమైన చర్యలు వెంటనే చేపడతామని,ప్రతి అర్హుడికి సహాయం అందేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిదంగా బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవ్ రెడ్డి,మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బిఎల్ఏ ల సమీక్ష సమావేశంలో రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రత్యేక సంక్షిప్త ఓటరు జాబితా సవరణ ప్రక్రియను అత్యంత బాధ్యతగా తీసుకుని ప్రతి ఇంటికి చేరుకోవాలని,ఒక్క అర్హుడి ఓటు కూడా మిస్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని బిఎల్ఏలకు సూచించారు. ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ,ఫారాల నింప డంలో అవసరమైన సహాయాన్ని అందించాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే ప్రతి సమస్యను వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. తదనంతరం బోడుప్పల్,చెంగిచర్ల డివిజన్లలో జరుగుతున్న ఎస్ ఐఆర్ ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించి,ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకు న్నారు. అధికారులు,బిఎల్ఎలు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేస్తే ఈ కార్యక్రమం విజయ వంతమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఘట్‌కేసర్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్,బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిలు ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి,మీసాల కృష్ణ,మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి,కొల్తూరి మహేష్,మధుసూదన్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్,కాటేపల్లి రామచంద్రారెడ్డి,బోమ్మక్ విశ్వనాథ్,కొత్త చక్రపాణి గౌడ్,బందారం శ్రీధర్ గౌడ్,మీసాల గిరి,చిగురు రవి కుమార్,ఉప్పరివిజయ్,కాటం రాజిరెడ్డి,ఆకుల మధుకర్,శ్యామల శ్రీనివాస్,యూత్ అధ్యక్షుడు ప్రభు ఘట్‌కేసర్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పర్యవేక్షించిన రాగిడి లక్ష్మారెడ్డి, మంద సంజీవరెడ్డి

- బోడుప్పల్లో పోలింగ్ బూత్ నెంబర్ 425 లో టిఆర్ఎస్ నేతల పర్యవేక్షణ
- ఎస్ఐఆర్ పై ప్రజలకు ప్రత్యేక అవగాహన

**మేడిపల్లి జూలై 04( మన ప్రజావాణి)** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ప్రత్యేక సంక్షిప్త సవరణ ఎస్ ఐఆర్ ప్రక్రియ కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో బోడుప్పల్ పోలింగ్ బూత్ నెంబర్ 425 లో బిఎల్ఎ ఉప్పరి విజయ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో మల్కాజ్గిరి బిఆర్ఎస్ కంటెస్టెడ్ ఎంపీ రాగిడి లక్ష్మారెడ్డి,బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి,మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్ ముఖ్య అతిథులు పాల్గొని ఎస్ ఐ ఆర్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ,ఓటర్లకు ఎస్ఐఆర్ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి,మంద సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత



విలువైనదని, ఫోటో కలిగి ఉండడం మన బాధ్యత హక్కు అని,అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన యువతి,యువకులు వెంటనే ఓటును నమోదు చేసుకోవాలని, అర్హత ఉన్న వారి ఓట్లు తొలగిపోకుండా తగు జాగ్రత్తలు



తీసుకోవాలని బి ఎల్ ఏ, బి ఎల్ వో లకు సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ,పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,ఘట్కేసర్ మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్,నాయకులు కొత్త చక్రపాణి గౌడ్,శ్రీధర్ గౌడ్, రామచంద్రారెడ్డి,బందారం నగేష్ గౌడ్,శ్రీహరి గౌడ్, బొమ్మక్ విశ్వనాథ్,మైసగల్ల శ్రీకాంత్,చినింగళ్ళ వినయ్, బింగి శ్రీకాంత్ కీర్తన్ రెడ్డి బొల్లం శశి తదితరులు పాల్గొన్నారు.

# 47ఏళ్లకే రూ.15 కోట్లతో రిటైర్మెంట్! వ్యాపారంతో కాదు.. నెలవారీ జీతంతోనే! ఎలా సాధ్యం?

- రూ. 12 వేల జీతం నుంచి రూ. 20 కోట్ల సామ్రాజ్యం వరకు...!
- చిన్న మొత్తాలే.. కొండంత నిధి..!డబ్బు ఇచ్చే అతి పెద్ద లగ్జరీ ఏంటి?

**సంగారెడ్డి జిల్లా, ప్రజావాణి పుల్కల్ ప్రతినిధి జూలై 4**–ఇండియా మధ్య తరగతి కుటుంబాల్లో పుట్టి, ఉద్యోగాల్లో చేరిన ప్రతి ఒక్కరికీ జీవితంలో త్వరగా స్థిరపడాలి, ఆర్థిక స్వేచ్ఛ సాధించాలనే కల ఉంటుంది. కానీ, కేవలం నెల జీతంతోనే కోట్లు సంపాదించడం సాధ్యమేనా?అంటే... ఖచ్చితంగా సాధ్యమేనని నిరూపించారు ఐటీ రంగ నిపుణుడు వివేక్ వామన్. ఎటువంటి వ్యాపారాలు చేయకుండా, పూర్వీకుల నుంచి రూపాయి ఆస్తి రాకపోయినా.. కేవలం క్రమశిక్షణతో కూడిన పెట్టుబడులతో ఆయన ఊహించని సంపదను సృష్టించారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో 24 ఏళ్ల పాటు పనిచేసిన వివేక్, తను అనుకున్న ఆర్థిక లక్ష్యాన్ని ముందే చేరుకోవడంతో 47 ఏళ్ల వయసులోనే ఉద్యోగానికి గుడ్ బై చెప్పారు. ఇటీవల 1% క్లబ్' పాడ్కాస్ట్లో పాల్గొన్న వివేక్ వామన్ తన ఆర్థిక ప్రయాణాన్ని పంచుకున్నారు. కెరీర్ ప్రారంభంలో ఆయన మొదటి జీతం కేవలం రూ. 12,000 మాత్రమే. కానీ, కష్టపడుతూ విప్రో, యాక్సెంచర్, పీడబ్ల్యూసీ వంటి దిగ్గజ కార్పొరేట్ కంపెనీల్లో కీలక బాధ్యతలు చేపట్టారు. తన కెరీర్ చివరి దశకు వచ్చేసరికి ఆయన నెలవారీ జీతం రూ. 4 లక్షల నుంచి 5 లక్షల రూపాయలకు చేరింది. 2021 నాటికి ఆయన



కుటుంబ నికర ఆస్తి విలువ రూ. 15 కోట్లకు చేరుకుంది. నిజానికి ఆయన రిటైర్మెంట్ కోసం రూ. 10 కోట్లు చాలని భావించినప్పటికీ, అంతకంటే ఎక్కువే సాధించారు.ప్రస్తుతం మార్కెట్ ఒడిదొడుకులు ఉన్నప్పటికీ ఆయన సంపద రూ. 20 కోట్లు దాటడం విశేషం.ఇంత పెద్ద మొత్తంలో డబ్బు ఎలా సంపాదించారన్న ప్రశ్నకు వివేక్ చాలా సరళంగా సమాధానమిచ్చారు. “చుక్క చుక్క కలిస్తేనే సముద్రం అవుతుంది. సుదీర్ఘ కాలం పాటు సహనం, క్రమశిక్షణతో పెట్టుబడులు పెట్టడమే నా విజయ రహస్యం. దీర్ఘకాలిక పెట్టుబడి అనేది గోడకు వేసిన రంగు ఆరడాన్ని చూడటం లేదా గడ్డి పెరగడాన్ని గమనించడం లాంటిది. ఇది చాలా బోర్ కొట్టే ప్రక్రియలా అనిపిస్తుంది, కానీ లాంగ్ టర్మ్ ఇన్వెస్ట్మెంట్ అంటేనే అలా ఉండాలి,అని ఆయన వివరించారుఉద్యోగులకు వివేక్ ఇచ్చిన 4 బంగారు సూత్రాలు...!9 టు 5 ఉద్యోగం చేసే ప్రతి ఒక్కరూ ఆర్థిక స్వాతంత్ర్యం సాధించవచ్చని వివేక్ బలంగా చెబుతున్నారు. అందుకోసం యువ ఉద్యోగులకు ఆయన నాలుగు కీలక సూత్రాలను సూచించారు.నిరంతర అభ్యాసం:కెరీర్ ప్రారంభం లోనే కాకుండా, ఉద్యోగంలో ఉన్నంత కాలం కొత్త నైపుణ్యాలను నేర్చుకుంటూనే ఉండాలి. ఇది మీ ఆదాయాన్ని పెంచుకోవడానికి దోహదపడుతుంది.ఖర్చులపై నియంత్రణ: మీ ఆదాయం పెరిగినప్పుడు, దానికి అనుగుణంగా విలాసాల కోసం ఖర్చులను పెంచకండి. జీతం పెరిగితే పొదుపును పెంచాలి.గోల్ బేస్డ్ ఫైనాన్షియల్ ప్లాన్: ఒక మంచి ఫైనాన్షియల్ అడ్వైజర్ (ఆర్థిక సలహాదారు) సహాయంతో మీ జీవిత లక్ష్యాలకు తగినట్లుగా ఇన్వెస్ట్మెంట్ ప్లాన్ సిద్ధం చేసుకోండి.కాంపౌండింగ్ను అడ్డుకో వద్దు: మీ పెట్టుబడులు చక్రవడ్డీ ద్వారా పెరిగేలా సుదీర్ఘ కాలం పాటు వాటిని కదపకుండా ఉంచండి. మధ్యలోనే డబ్బును విత్డ్రా చేయవద్దు.చాలామంది సంపద అంటే లగ్జరీ కార్లు, ఖరీదైన ఇళు అనుకుంటారు. కానీ వివేక్ దృష్టిలో డబ్బు ఇచ్చే అతిపెద్ద లగ్జరీ 'మానసిక స్వేచ్ఛ'. “డబ్బు మనకు నచ్చని విషయాలకు, అవసరం లేని పనులకు 'నో' చెప్పే ధైర్యాన్ని ఇస్తుంది. ప్రపంచంలో డబ్బు అనంతమైనది. మీరు ఎంత సంపాదించినా మీకంటే ఎక్కువ ఉన్నవాడు ఒకడు ఉంటాడు. కానీ, కాలం చాలా పరిమితమైనది. డబ్బుతో సంతోషాన్ని కొనలేం కానీ సమయాన్ని కొనగలం. ఆ సమయమే మనకు నిజమైన ఆనందాన్ని ఇస్తుంది,అని వివేక్ వామన్ ముగించారు.ప్రస్తుతం ఆయన ఉద్యోగానికి రాజీనామా చేసి, సొంతంగా ఫైనాన్షియల్ సర్వీసెస్ బిజినెస్ నడుపుతున్నారు.

వ్యాసకర్త :– సతీష్ కుమార్ కోర్మని

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి.

**రాయపోల్ జూలై 04(ప్రజావాణి)** ఇది గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉండి రాయపోల్ మండలాన్ని నిర్లక్ష్యం చేసిందని ఎలాంటి అభివృద్ధికి మండలం నోచుకోలేదని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి మళ్లీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి పనులు చెరుకుగా సాగుతున్నాయని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం రాయపోల్ మండలంలో లింగారెడ్డి పల్లి రాయపోల్ తిమ్మక్ పల్లి గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగారెడ్డి పల్లి గ్రామంలో ఐదు లక్ష నిధులతో సిసి రోడ్డు పనులకు, ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం, రాయపోల్ మండల కేంద్రంలో పది లక్షల నిధులతో ఐకెపి భవనం, ఐదు లక్షల నిధులతో డ్రైనేజీ, తిమ్మక్ పల్లి గ్రామంలో ఐదు లక్షల నిధులతో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. గతంలో ముత్యంరెడ్డి హయాంలోనే అభివృద్ధి జరిగింది మళ్లీ ప్రజా ప్రభుత్వంలో రాయపోల్ మండలానికి అధిక మొత్తంలో నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నామన్నారు. 10 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు ఇచ్చి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నన్నారు. ఇంటింటికి 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇస్తుందన్నారు. రాష్ట్ర మొత్తం కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితే



దుబ్బాక ప్రజలు మాత్రం డబ్బులకు ఆశపడి బీఆర్ఎస్ పార్టీకి అవకాశం కల్పించారు. రాబోయే ఎన్నికలలో అభివృద్ధికి పట్టం కట్టి ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మళ్లీ అధికారంలో రావడానికి అవకాశం కల్పించాలన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధికి కట్టుబడి సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు.ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రాయపోల్ అభివృద్ధికి అవసరమైన పనులకు కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పల్వనూరి ప్రభాకర్ రెడ్డి, పడాల రాములు, ఏఎంసీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య, మండల అధ్యక్షులు జాల దుర్గాప్రసాద్, సర్పంచ్లు అశోక్ రెడ్డి, స్వామి, ఊషిగారి స్వామి, రాజు, మాజీ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్, నాయకులు కిష్టారెడ్డి, మాజీ ఎంపీటీసీ స్వామి, ఏఎంసి డైరెక్టర్లు ఇప్ప మల్లేశం, బాకీ మల్లేశం,





ఆదిరెడ్డి, యాదగిరి, పుర్ర నర్సింలు, పాల రామగౌడ్, ఉప సర్పంచ్లు శ్రీనివాస్ గుప్త, రాజు, ఆత్మ కమిటీ డైరెక్టర్ జానీ గౌడ్, రామకృష్ణ, స్వామి, ఆంజనేయులు, నర్సింలు, జాఫర్, అప్సర్, స్వామి, నర్సింగరావు, యూసుఫ్, స్వామి, అశోక్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ భూమి కాపాడేందుకు అధికారుల చర్య- అక్రమ షెడ్డు పూళ్చివేత....!

**సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జులై -04 (ప్రజావాణి)** ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి నరసింహ స్వామి.రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం పరిధిలో దేవస్థానం భూమిపై అక్రమంగా నిర్మించిన రేకుల షెడ్డును శనివారం ఆలయ ల్యాండ్ ప్రొటెక్షన్ విభాగం సిబ్బంది తొలగించారు.ఆలయ పరిధిలోని సులభ్ కాంప్లెక్స్కు ఆనుకుని దేవస్థానం స్థలాన్ని ఆక్రమించి రేకుల షెడ్డుతో దుకాణం నిర్వహించడం వలన భక్తులకు అసౌకర్యం కలుగుతున్నట్లు గుర్తించిన అధికారులు, గత కొద్దిరోజులుగా ఆక్రమణదారునికి పలుమార్లు హెచ్చరికలు జారీ చేసి స్వచ్ఛందంగా ఖాళీ చేయాలని సూచించారు. అయినప్పటికీ ఆక్రమణ తొలగించకపోవడంతో ఆలయ ల్యాండ్ ప్రొటెక్షన్ టీమ్ (రాజన్న దేవాలయ





ఆస్తుల పరిరక్షణ విభాగం) ఆధ్వర్యంలో చట్టపరమైన విధానాలను అనుసరించి అక్రమ నిర్మాణాన్ని తొలగించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, దేవస్థానం ఆస్తులు ప్రజల విశ్వాసానికి ప్రతీకలని, వాటి పరిరక్షణ ప్రతి ఆలయ ఉద్యోగి బాధ్యత అని పేర్కొన్నారు. దేవస్థానం భూములపై ఎలాంటి ఆక్రమణలను సహించబోమని, భవిష్యత్తులో కూడా ఆక్రమణలపై కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. దేవస్థానం ఆస్తుల పరిరక్షణలో భక్తులు, స్థానిక ప్రజలు కూడా భాగస్వాములు కావాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. దేవస్థానం లేదా ప్రభుత్వ భూములపై ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. దేవాలయాల ఆస్తులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న దేవాలయ ఆస్తుల పరిరక్షణ విభాగం (ల్యాండ్ ప్రొటెక్షన్ టీమ్) సిబ్బంది పాల్గొని ఆక్రమణ తొలగింపు చర్యలను విజయవంతంగా నిర్వహించారు.

# వేములవాడ గురుకుల బాలికల కళాశాలలో మిగిలిన సీట్ల భర్తీకి స్పాట్ కౌన్సెలింగ్...!



**సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జులై -04 (ప్రజావాణి) ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి నరసింహ స్వామి.**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి ఆర్జేసీసీఈటీ ప్రవేశాల్లో మిగిలిపోయిన సీట్ల భర్తీకి ఈ నెల 6న జిల్లా స్థాయిలో స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పీ. జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకుని సీటు పొందని విద్యార్థినులు, అలాగే ఇప్పటివరకు దరఖాస్తు చేయని అర్హులైన విద్యార్థినులు సిరిసిల్ల బద్దెనపల్లి బాలికల జూనియర్ కళాశాల నందు జరిగే స్పాట్ కౌన్సెలింగ్లో పాల్గొనవచ్చని ఆమె పేర్కొన్నారు. కౌన్సెలింగ్కు హాజరయ్యే విద్యార్థిను లు తమ ఒరిజినల్ విద్యార్హతల సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, పాస్పోర్ట్ సైజు ఫొటోలు తదితర అవసరమైన పత్రాలతో హాజరు కావాలని సూచించారు. అర్హులైన విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ పీ. జ్యోతి కోరారు.

# దొడ్డి కొమురయ్య కు ఘన నివాళు లు అర్పించిన బిసి సంఘులు

**సంగారెడ్డి ప్రతినిధి జూలై : ప్రజావాణి** దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని సండే మార్కెట్ వద్ద ఉన్న దొడ్డి కొమురయ్య కాంస్య విగ్రహానికి సంగారెడ్డి నేటి ఇండియా ఫోరం చైర్మన్ బీరయ్య యాదవ్ గారు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బీరయ్య యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ



రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడిగా నిలిచిన దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, అణచివేతకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీహరి, పుష్ప నగేష్, లాడే మల్లేశం, లాడే బాలు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొని దొడ్డి కొమురయ్యకు ఘనంగా నివాళులర్పించారు

# ఇంటర్ ప్రథమ సంవత్సరం స్పాట్ అడ్మిషన్లు -- 2026--27



**నడికూడ 04 జులై (ప్రజావాణి)** జూలై 6న జిల్లా కేంద్రమైన హన్మకొండలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాల వర్ధన్నపేట మడికొండ బాలురకు మరియు మడికొండ బాలికల కళాశాలలో బాలికలకు 2026-2027 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో మిగిలిన సీట్ల భర్తీ కోసం స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు సంస్థ కార్యదర్శి కే. శారద గారు ప్రకటించారు. తేదీ 6 జూలై 2026 మార్చిలో 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు మాత్రమే. గ్రూపులు: ఎంపిసి, బైపీసీ కౌన్సెలింగ్ కేంద్రాలు:బాలురు: మడికొండలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల వర్ధన్నపేట కళాశాల బాలికలు మడికొండ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాల అవసరమైన పత్రాలు:10వ తరగతి మార్కుల మెమో కుల ధ్రువీకరణ పత్రం ఆదాయ ధ్రువీకరణ పత్రం పై పత్రాల జిరాక్స్ ప్రతులు దరఖాస్తుల స్వీకరణ సమయం:ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు మెరిట్ లిస్ట్ ప్రదర్శన:మధ్యాహ్నం 1:45 గంటలకు కౌన్సెలింగ్ ప్రారంభం: మధ్యాహ్నం 2:00 గంటలకు సీట్ల కేటాయింపు: ఎస్ ఎస్ సి 10వ తరగతి మార్కుల మెరిట్ ఆధారంగా. ఈ కౌన్సెలింగ్ ద్వారా హన్మకొండ జిల్లాలోని ఈ గురుకుల జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలు కల్పిస్తారు: వర్ధన్నపేట బాలురు పర్కాల బాలురు మడికొండ బాలికలు ఎల్కతుర్తి బాలికలు హసన్పర్తి బాలికలు వరంగల్ వెస్ట్ బాలికలు పర్కాల బాలికలు ఆత్మకూరు బాలికలు ధర్మసాగర్ బాలికలు ఈ ప్రకటనను విడుదల చేసిన వారు పి. సుధాకృష్ణ, హన్మకొండ జిల్లా డి.సి.ఓ., తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ.

# చిలుకూరులో సర్ సర్వేను పరిశీలిస్తున్న కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ

- ఓటర్ ఇంటి వద్దనే ఆన్ లైన్ చేయాలి

**చిలుకూరు జూలై 04 (ప్రజావాణి):.** చిలుకూరు మండల కేంద్రంలోని అన్ని గ్రామాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) ను బీఎల్ఎలు ఏలాంటి తప్పులులేకుండా ఓటర్ ఇంటి వద్ద నే ఆన్ లైన్ చేయాలని. కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలో



జరుగుతున్న సర్ సర్వేను ఆయన ఫీల్డ్ లో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎల్ ఓలు శిక్షణలో నేర్చుకున్న విషయాలను పూర్తి స్థాయిలో అవగాహన చేసుకొని సర్వేను ఏలాంటి తప్పులు లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు వచ్చేలా చూడాలని అన్నారు. ఎన్యూమరేషన్ ఫారమ్స్ పంపిణీ వెంటనే పూర్తి చేసి, యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు.కార్యక్రమంలో తహసీల్దార్ ధృవకుమార్, మాస్టర్ ట్రైనర్ చందా శ్రీనివాస్,ఆర్ ఐ లు మంత్రిప్రగడ సీతరామచంద్రరావు, శ్వేత బి ఎల్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్యకు ఘన నివాళి




**ప్రజా వాణి,?వికారాబాద్ జిల్లా జూలై 4:**తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలను శనివారం జిల్లా కలెక్టరేట్ ఐడీఓసీ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ,కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.?ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నాటి సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య చేసిన త్యాగం చిరస్మరణీయమైనదని కొనియాడారు. సామాజిక న్యాయం,సమానత్వం, ప్రజా హక్కుల కోసం ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కొమురయ్య ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని, సమాజ అభివృద్ధికి పునరంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నివాళి కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు,వివిధ శాఖల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు

# అన్నవరం కల్యాణం ఎందుకంత ప్రత్యేకం ఒక్కసారి దర్శిస్తే సకల శుభాలు, ఐశ్వర్యం ప్రాప్తి!





తెలంగాణలోని మరకత శివలింగం- ఒక్కసారి దర్శిస్తే వ్యాధులు మటుమాయం!

ద్వాదశ జ్యోతిర్లింగాల్లో వైద్యనాథ్ జ్యోతిర్లింగాన్ని దర్శిస్తే వ్యాధులు దూరమవుతాయని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి వైద్యనాథ్ జ్యోతిర్లింగాన్ని పోలిన శివలింగం తెలంగాణలోని చందిప్ప గ్రామంలో దర్శనమిస్తుంది. పూర్తిగా మరకతంతో తయారైన ఈ సోమేశ్వర లింగాన్ని సేవిస్తే వ్యాధులు నివృత్తి అవుతాయని, సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. ఇంతకూ ఈ పవిత్ర క్షేత్రం ఎక్కడుంది? ఆ విశేషాలేమిటో ఈ కథనంలో చూద్దాం.

మరకత సోమేశ్వర స్వామి ఆలయం ఎక్కడుంది?పరమేశ్వరుడు తన భక్తులను అనుగ్రహించేందుకు ద్వాదశ జ్యోతిర్లింగ రూపాల్లో వెలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే విశ్వాసం ఉంది. పర్లి వైద్యనాథుడిని పోలిన బ్రహ్మసూత్రంతో మెరిసే మరకత శివలింగం తెలంగాణలో చందిప్ప గ్రామంలో దర్శనమిస్తుంది. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ మరకత సోమేశ్వర లింగాన్ని సేవిస్తే వ్యాధులు నివృత్తి అవుతాలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే యని, సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. మహిమాన్వితమైన ఈ ఆలయం విశిష్టత, స్థల పురాణం గురించి తెలుసుకుందాం.

**చందిప్ప క్షేత్రం చరిత్ర**

సాధారణంగా శివలింగం పార్థివ లింగం, స్ఫటిక లింగం, సైకత లింగం వంటి అనేక రూపాల్లో దర్శనమిస్తుంది. వాటిలో మరకత లింగం ముదురు ఆకుపచ్చ రంగులో ప్రకాశిస్తూ ప్రత్యేకంగా ఆకట్టుకుంటుంది. ఇలాంటి అరుదైన మరకత లింగం కొలువై ఉన్న చందిప్ప క్షేత్రానికి దాదాపు వెయ్యి సంవత్సరాల చరిత్ర ఉంది. ముచుకుంద నది ఒడ్డున ఉన్న ఈ పవిత్ర స్థలంలో క్రీ.శ. 1076--1126 మధ్య పశ్చిమ చాళుక్య రాజు ఆరో విక్రమాదిత్యుడు ఈ లింగాన్ని ప్రతిష్ఠించినట్లుగా తెలుస్తోంది. క్రీ.శ. 1101 కార్తిక శుద్ధ పంచమి గురువారం ఈ క్షేత్రంలో మరకత శివలింగ ప్రతిష్ఠాపనోత్సవం నిర్వహించినట్లు ఆలయంలో లభ్యమైన శాసనాల ద్వారా తెలుస్తోంది.

**ఆలయ జీర్ణోద్ధరణ**

11వ శతాబ్దం నాటి ఈ ప్రాచీన ఆలయం కాలక్రమంలో శిథిలావస్థకు చేరుకుంది. ఆ పరిస్థితుల్లో సుమారు పదిహేను సంవత్సరాల క్రితం కొందరు భక్తులు పూనుకుని మరకత సోమలింగేశ్వర స్వామికి నూతన గర్భగుడిని నిర్మించి ఆలయాన్ని పునరుద్ధరించారు.

**ఆలయ విశేషాలు**

చందిప్ప సోమలింగేశ్వర స్వామి క్షేత్రంలో గర్భాలయంలో శివుని మరకత లింగం ముదురు ఆకుపచ్చ రంగులో ప్రకాశిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తుంది.

ఆరోగ్యాన్ని అందించే మరెలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే కత సోమేశ్వరుడు

పర్లి వైద్యనాథ జ్యోతిర్లింగానికి, చందిప్ప మరకత లింగానికి దగ్గర పోలికలు ఉన్నాయని ఆలయ పండితులు చెబుతారు. చందిప్ప శివయ్యను దర్శించి భక్తితో పూజిస్తే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని భక్తుల విశ్వాసం.

**క్షేత్రపాలకుడిగా కాలభైరవుడు**

చందిప్ప మరకత సోమేశ్వర స్వామి ఆలయానికి కాలభైరవుడు క్షేత్ర పాలకుడిగా వ్యవహరిస్తున్నాడు. సోమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వెలసి ఉన్న కాలభైరవుడు ఆలయాన్ని వెయ్యి కళ్లతో రక్షిస్తాడని నమ్మకం. ఆదివారం కాలభైరవ స్వామిని పూజిస్తే సమస్త గ్రహ దోషాలు తొలగిపోతాయని విశ్వాసం. అలాగే శివుని కుమారుడైన సుబ్రహ్మణ్యస్వామి సర్ప రూపంలో ఆలయ ప్రాంగణంలో సంచరిస్తాడని ప్రతీతి.

**సోమేశ్వర స్వామికి సూర్యాభిషేకం**

2007లో శివరాత్రి సందర్భంగా సోమేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తున్న సమయంలో తొలిసారిగా శివలింగంపై పడిన సూర్యకిరణాలు పరావర్తనం కావడంతో స్వామి లింగం మరకత లింగమని గుర్తించారు. ఆనాటి నుంచి ఈ ఆలయానికి బహుళ ప్రాచుర్యం లభించింది. అప్పటి నుంచి భక్తుల సహకారంతో ఆలయం దినదినాభివృద్ధి చెందసాగింది.

**పూజోత్సవాలు**

చందిప్ప మరకత సోమేశ్వర స్వామి ఆలయంలో ప్రతిరోజూ త్రికాల పూజలు, అభిషేకాలు, త్రిసంధ్య హారతులు విశేషంగా జరుగుతాయి. ప్రతి సోమవారం విశేష పూజలు జరుగుతాయి. శ్రావణం, కార్తిక మాసాల్లో ప్రత్యేక పూజలు, మహాశివరాత్రి వేడుకలు కూడా ఈ క్షేత్రంలో ఘనంగా నిర్వహిస్తారు.

దర్శన ఫలం

చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రంలో వెలసిన శివయ్యను దర్శిస్తే అనారోగ్య సమస్యలు దూరమవుతాయని సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని విశ్వాసం.

**ఎలా చేరుకోవాలి?**

హైదరాబాద్‌కు సుమారు 48 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందిస్తుంది. మనం కూడా చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రాన్ని దర్శిద్దాం. ఆయురారోగ్య ఐశ్వర్యాలను పొందుదాం.

**ఓం నమః శివాయ**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# జుట్టు సమస్యలకు "మునగాకు"! - ఎలా ఉపయోగించాలో తెలుసా?



జుట్టు ఆరోగ్యంగా ఉండాలంటే కుదుళ్లు దృఢంగా ఉండాలి. ఇందుకోసం పోషకాహారం తీసుకోవడం, సహజసిద్ధమైన హెయిర్? ప్యాక్స్ వేసుకుంటుంటారు చాలామంది. అయితే, ఈ జాబితాలో మునగాకు పొడిని కూడా చేర్చుకోమని నిపుణులు సూచిస్తున్నారు. ఈ క్రమంలో దీన్ని కూరల్లో భాగం చేసుకోమంటున్నారు. అలాగే, ఈ పొడితో హెయిర్ ప్యాక్స్ లేదా మాస్కులు వేసుకోమని సూచిస్తున్నారు. దీనివల్ల కుదుళ్లు ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని చెబుతున్నారు. మరి, జిడ్డుదనం దూరం : కుదుళ్లు జిడ్డుగా మారడం వల్ల దురద, చుండ్రు వంటి సమస్యలొస్తాయం టున్నారు నిపుణులు. ఇవి జుట్టు రాలడానికి కారణమవుతాయని చెబుతున్నారు. ఈ క్రమంలో మునగాకు పొడి వీటికి విరుగుడుగా పని చేస్తుందని పేర్కొంటున్నారు. ఇందులో ఉండే జింక్ అనేది కుదుళ్లలోని నూనె గ్రంథులు విడుదల చేసే సీబమ్?ను క్రమబద్ధీకరిస్తుందని తెలియజేస్తున్నారు. తద్వారా కుదుళ్లు తేమగా ఉండటంతో పాటు జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుందట. కురులు ప్రకాశవంతంగానూ కనిపించేలా చేస్తాయంటున్నారు.

"సరిపోదా శనివారం" - నీలి మేఘమాలవో, నీలాల తారవో!దురుద రాకుండా : కొంతమందికి కుదుళ్లలో దురద, పొక్కుల్లా ఏర్పడడం వంటి సమస్యలు వస్తుంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి వారు మునగాకు పొడితో తయారు చేసిన హెయిర్ మాస్కులు ఉపయోగించడం.. ఈ పొడిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుందని తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో మునగాకు పొడిలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు కుదుళ్లలోని ఆయా సమస్యల్ని దూరం చేయడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి ంటున్నారు.ఒత్తిడిని తగ్గిస్తాయి : శరీరంలో ఉండే ఫ్రీ రాడికల్స్ చర్మ ఆరోగ్యంపైనే కాదు.. కుదుళ్లపైనా ప్రతికూల ప్రభావం చూపుతాయని నిపుణులు చెబుతున్నారు. అందుకే, వీటితో పోరాడే గుణాలున్న మునగాకు పొడిని మనం తీసుకునే ఆహారం, పాటించే బ్యూటీ రొటీన్?లో భాగం చేసుకోమని సూచిస్తున్నారు. ఈ పొడిలో అధికంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి అనేవి ఫ్రీ రాడికల్స్?తో పోరాడి ఒత్తిడిని తగ్గిస్తాయని తెలియజేస్తున్నారు.

ప్రకాశవంతంగా : జుట్టు ఒత్తుగా పెరగడమే కాదు.. ప్రకాశవంతంగా ఉన్నప్పుడే దాని అందం ఇనుమడిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మునగాకులోని బెహెనిక్ ఆమ్లం ఈ పనుల్ని సమర్థంగా నిర్వర్తిస్తుందని పేర్కొంటున్నారు. ఎందుకంటే, ఈ ఆమ్లం జుట్టుకు సహజసిద్ధమైన కండిషనర్?లా పనిచేస్తుందని పేర్కొంటున్నారు. తద్వారా ఆశించిన ఫలితాన్ని పొందచ్చట.

కుదుళ్లు దృఢంగా : కుదుళ్లు ఆరోగ్యంగా, దృఢంగా ఉన్నప్పుడే జుట్టు ఒత్తుగా పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

# కోటి జన్మల పుణ్యఫలం అందించే దక్షిణ కాశీ- కడపలోని ఈ మహిమాన్విత శివక్షేత్రం గురించి తెలుసా?





: తనను ఆశ్రయించిన భక్తుల పాపాలు పోగొట్టి ముక్తిని ప్రసాదించే పరమేశ్వరుడు వెలసిన ఎన్నో క్షేత్రాలు పుణ్యక్షేత్రాలుగా విరాజిల్లుతున్నాయి. మన సనాతన ధర్మం సర్వాధార చైతన్యమే శివుడిని అంటోంది. సాలెపురుగు, సర్పం, ఏనుగు వంటి మూగజీవాలకు కూడా మోక్షాన్ని ప్రసాదించి శివుడు భోళాశంకరుడయ్యాడు. ఈ సకల చరాచర సృష్టి మొత్తం పరమేశ్వరుడు వ్యాపించి ఉన్నాడు. అజ్ఞానంతో మనమే శంకరుని ఉనికి కనిపెట్టలేక ఆలయాలు నిర్మించి పూజోత్సవాలు జరుపుకుంటున్నాం. అందుకే తన భక్తుల కోసం శివుడు అనేక ప్రాంతాల్లో స్వయంభువుగా వెలిసాడు.

**దక్షిణ కాశీ ఈ క్షేత్రం**

దక్షిణ కాశీగా పేరొందిన కోన మల్లేశ్వరం క్షేత్రం కడప జిల్లా పులివెందుల సమీపంలోని లింగాల మండల పార్నపల్లెలో వెలసి ఉంది. దక్షిణ కాశీగా పేరొందిన ఈ క్షేత్రంలో పరమేశ్వరుడు కొలువై పూజలందుకుంటున్నాడు. సాధారణంగా శివుని ఆలయాలు తూర్పు ముఖంగా ఉంటాయి. కానీ కోన మల్లేశ్వరం క్షేత్రంలో మాత్రం శివుడు పశ్చిమాభి ముఖంగా వెలసి ఉన్నాడు. ఈ క్షేత్రంలో శివలింగాన్ని కణ్వమహర్షి ప్రతిష్టించినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.

**స్థల పురాణం**

పురాణాల ప్రకారం ఈ ప్రదేశంలో కణ్వమహర్షి శివలింగాన్ని ప్రతిష్ఠించి తపస్సు చేసినట్లుగా తెలుస్తోంది. సీతారామలక్ష్మణులు కూడా తమ వనవాస ప్రాంతంలో ఈ క్షేత్రాన్ని దర్శించి పూజలు జరిపినట్లుగా తెలుస్తోంది. కాలక్రమేణా పాండవుల మనవడు, పరీక్షిత్తు మహారాజు కుమారుడైన జనమేజయుడు కోన మల్లేశ్వరం ఆలయాన్ని నిర్మించినట్లుగా ఆలయ స్థల పురాణాన్ని అనుసరించి స్పష్టం అవుతోంది.

**మునులు తపస్సు చేసిన పుణ్య ప్రదేశం**

పూర్వం ఒకానొకసారి ఐదుగురు మునీశ్వరులు తూర్పు నుంచి పడమర వైపుకు ప్రవహించే నదీ తీరంలో తపస్సు చేయాలని భావించి కాలినడకన తిరుమల నుంచి బయల్దేరారు. కడప జిల్లా గండి క్షేత్రం వద్ద పాపాఘ్ని నది తూర్పు నుంచి పడమరకు ప్రవహిస్తుండడంతో వారు ఆ నదీ తీరంలో తపస్సు చేసుకుంటూ అక్కడే ఉన్నారు.

'కోన' కు చేరుకున్న మునీశ్వరులు కాలక్రమేణా జనసంచారం పెరగడంతో మునీశ్వరులు అక్కడ నుంచి కాలిబాటన బయలుదేరి 'కోన' ప్రదేశానికి చేరుకున్నారు. ఆ మునీశ్వరులు ఈ ప్రాంతాన్ని కణ్వమహర్షి, సీతారాములు నడయాడిన పవిత్ర ప్రదేశంగా తమ దివ్యదృష్టితో గుర్తించి అక్కడే తమ తపస్సును కొనసాగించారు.

**శివ సాక్షాత్కారం**

ఒకసారి ఆ మునీశ్వరులకు శివుడు స్వప్నంలో దర్శనం ఇస్తాడు. దాంతో ఆ మునులు తత్పురుష, వాయవ్య, అమోఘ, మృత్యుంజయ, అగ్ని జ్యోత్స్న అనే ఐదు విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ విగ్రహాలు నేటికీ అక్కడ దర్శనమిస్తాయి.

**ఆలయ విశేషాలు**

గర్భాలయంలో శివుడు పశ్చిమాభి ముఖంగా వెలసి భక్తుల పాలిట కొంగుబంగారమై పూజలందుకుంటున్నాడు. ఆలయ ప్రాంగణంలో చాముండేశ్వరి దేవి, పార్వతి దేవి, హనుమంతుడు, దత్తాత్రేయ స్వామి వంటి దేవీ దేవతల ఉపాలయాలున్నాయి. ముందుగా పరమశివుని దర్శించుకున్న అనంతరం భక్తులు ఈ దేవీదేవతలను కూడా దర్శించుకుంటారు.

**పూజోత్సవాలు**

దక్షిణ కాశీగా పేరొందిన కోన మల్లేశ్వరం క్షేత్రంలో కార్తిక మాసంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతాయి. అలాగే మాఘమాసంలో వచ్చే నాలుగు సోమవారాలు, మహాశివరాత్రి పూజలు వీక్షించడానికి స్థానికులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా వేలాది మంది భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారు.

పరమ పవిత్రం కోనేటి స్నానం

కోన మల్లేశ్వరం క్షేత్రంలో ఉన్న పవిత్ర కోనేటిలో ఉన్న నంది నోటి నుంచి నిత్యం జలప్రవాహం ఉంటుంది. ఈ పవిత్ర కోనేటిలో స్నానం చేసి శివుని దర్శించుకుంటే పంచారామాలు, కాశీ క్షేత్రాన్ని దర్శించిన ఫలితం లభిస్తుందని విశ్వాసం.

**కోటి జన్మల పుణ్యఫలం**


కార్తిక మాసం చివరి సోమవారం రోజు మునీశ్వరులు అదృశ్య రూపంలో వచ్చి ఈ కోనేటిలో స్నానం చేసి పరమశివుని పూజిస్తారని విశ్వాసం. అతి ప్రాచీనమైన, మహిమాన్వితమైన ఈ క్షేత్రాన్ని సందర్శించి శివయ్యకు పూజలు జరిపిస్తే విద్యాప్రాప్తి, వివాహం, ఉద్యోగం, రుణ విమోచనం, సంతానప్రాప్తి కలుగుతాయని విశ్వాసం. అసలు ఈ క్షేత్ర దర్శనమే కోటి జన్మల పుణ్యఫలమని భక్తుల విశ్వాసం.

ఈ మహిమాన్వితమైన క్షేత్రాన్ని దర్శించి మనం కూడా శివయ్య అనుగ్రహాన్ని పొందుదాం.

**ఓం నమః శివాయ!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ విషయం.

# పని మీద నుంచి దృష్టి మళ్లుతోందా?



ఎక్కడో ఉండి ఏదో ఆలోచిస్తాం. రకరకాల వ్యాపకాల్లో మునిగిపోయి అన్యమనస్కంగా ఉంటాం. ఫోన్?కు వచ్చే నోటిఫికేషన్లపై శ్రద్ధ పెట్టి చేస్తున్న పనిపై ఏకాగ్రత నిలపలేకపోతున్నాం. దృష్టిని ఆకర్షించే ఈ ఫీచర్లు మనలో ఒత్తిడిని పెంచి, ఉత్పాదకతను తగ్గిస్తాయని పరిశోధనలు పేర్కొంటున్నాయి. ఈ క్రమంలో మన ఏకాగ్రతను తిరిగి పొందడానికి మార్గాలున్నాయంటున్నారు నిపుణులు. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!

మనిషి మెదడులోని కొన్ని ప్రాంతాల నెట్?వర్క్ మన శ్రద్ధను నియంత్రిస్తుందట. దీనివల్ల మనం సంబంధిత సమాచారంపై దృష్టి పెట్టి, మిగతా వాటిని నియంత్రిస్తామని నిపుణులు చెబుతున్నారు. మన లక్ష్యాలు ఏంటి? చుట్టూ ఉన్న ప్రపంచంలో ఏం జరుగుతోంది? అనే వాటి మధ్య సమతుల్యతే మన దృష్టిని మళ్లిస్తుందని చెబుతున్నారు. దీని అర్థం.. ఆకస్మిక లేదా అత్యవసర సంఘటనలు మన దృష్టిని ఆకర్షించి అప్పటికే చేయాలనుకుంటున్న పనిసాంకేతికతతో ఏం చేటు?: సోషల్ మీడియాలో పోస్టులు, లైక్?లు లాంటివి పని సమయంలో ఏకాగ్రతకు అంతరాయం కలిగిస్తుంటాయంటున్నారు నిపుణులు. ఇవి మన ప్రాథమిక దృష్టిని నేరుగా దెబ్బతీయవట. కానీ, పనుల మధ్య తరచుగా మారేలా చేస్తూ ఏకాగ్రతను చెడగొడతాయని చెబుతున్నారు. అయితే, మల్టీ టాస్కింగ్?పై అపోహ ఏమిటంటే.. మనం ఒకేసారి రెండు కష్టమైన పనులను చేయగలమని అర్థం. అయితే, మన శ్రద్ధకు పరిమితమైన సామర్థ్యం ఉంటుందట. అంటే, మన చుట్టూ జరుగుతున్న ప్రతిదాన్నీ మనం ఏక కాలంలో గ్రహించలేమని వివరిస్తున్నారు. మల్టీటాస్కింగ్ అంటే వాస్తవానికి ఒకేసారి చేయడం కాదు, రెండు పనుల మధ్య వేగంగా మారడం (టాస్క్ స్విచింగ్) మాత్రమే. ఈ క్రమంలో ఓ పని ఎంత సుపరిచితమైనా టాస్క్ స్విచింగ్? అనేది మనం ఒకటి లేదా రెండు పనులను చేసే సామర్థ్యాన్ని దెబ్బతీస్తుందని పరిశోధనలు చెబుతున్నారు.

కొన్ని చిన్న జీవన శైలి మార్పులు చేసుకోవడం ద్వారా మన ఏకాగ్రతను పెంపొందిం చుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

టీనేజర్ల ఆలోచనలను పేరెంట్స్ - తల్లిదండ్రుల ప్రేమను పిల్లలు అర్థం చేసుకుంటే అన్నీ హ్యాపీడేసే!ఆ పరధ్యానాల్ని పరిమితం చేయండి : ఎలక్ట్రానిక్ పరికరాల నుంచి వచ్చే పరధ్యానాల్ని ఫోన్?లో 'ఫోకస్' మోడ్?లను సెటప్ చేయడం ద్వారా పరిమితం చేయొచ్చని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా, పని లేదా డ్రైవింగ్ చేస్తున్నప్పుడు.. మనకు వచ్చే నోటిఫికేషన్?ల సంఖ్యను పరిమితం చేస్తే పరధ్యానాలు వాటంతట అవే ఫిల్టర్ అవుతాయంటున్నారు.యాప్?ల నుంచి వచ్చే అన్ని నోటిఫికేషన్?లను ఆఫ్ చేసి, వాటిని తనిఖీ చేయడానికి నిర్దిష్ట సమయాలను షెడ్యూల్ చేసుకోవాలని సూచిస్తున్నారు

భోజనానికి 10 నిమిషాల ముందు మిమ్మల్ని మీరు జవాబుదారీగా ఉంచుకోవడానికి టైమర్?లను సెట్ చేసుకోవాలని సలహా ఇస్తున్నారు.మీ స్క్రీన్ సమయాన్ని ట్రాక్ చేసే యాప్?లు సహాయపడొచ్చని తెలియజేస్తున్నారు. మొబైల్ గేమ్?లకు దూరంగా ఉండటం మేలటకార్యకలాపాల్ని ఎంచుకోండి :పనుల మధ్య నిరంతరం మారడం మన ఏకాగ్రతను బలహీనపరుస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీన్ని అధిగమించడానికి నిరంతర శ్రద్ధ అవసరమయ్యే కార్యకలాపాలకు ప్రాధాన్యం సూచిస్తున్నారు.సంగీతం వాయించడం, ఆటల పోటీలు వంటి లీనమయ్యే కార్యకలాపాలను వారానికి కొన్ని సార్లు చేస్తే మెరుగుపడుతుం దంటున్నారుఆరోగ్యకరమైన జీవనశైలిలోని అనేక అంశాలు, నిద్ర, వ్యాయామంతో

డిజిటల్?కు దూరంగా :నిద్రపోయే ముందు మొబైల్ ఫోన్లు ఉపయోగించకుండా, వాటిని బెడ్?రూమ్?కి దూరంగా ఉంచే వ్యక్తులు బాగా నిద్రపోతారని, కదా అని వెంటనే డిజిటల్ పరికరాన్ని తీసుకోవద్దంటున్నారు నిపుణులు.

మనస్సును స్వేచ్ఛగా సంచరించనివ్వడానికి క్రమం తప్పకుండా విరామం తీసుకోవడం ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల మెదడు సమాచారాన్ని ప్రాసెస్ చేయడానికి, విభిన్న భావనలు, అనుభవాల మధ్య కొత్త సంబంధాలను ఏర్పరచుకోవడానికి వీలు కల్పిస్తుందని పేర్కొంటున్నారు. తద్వారా సృజనాత్మకత పెరుగుతుందంటున్నారు.

చీూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## అంతర్జాతీయ క్రికెట్‌లోకి
# వైభవ్ అరంగేట్రం



ప్రపంచ క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న క్షణం రానే వచ్చింది. ఐపీఎల్‌తో పాటు, ఇండియా ఏ తరపున సత్తాచాటిన 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ .. టీమిండియా తరపున అరంగేట్రం చేశాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న రెండో టీ20 మ్యాచ్‌లో అతడు టీమిండియా క్యాప్ అందుకున్నాడు. తిలక్ వర్మ చేతుల మీదుగా వైభవ్ సూర్యవంశీ భారత జట్టు క్యాప్ అందుకున్నాడు. ఇక ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్.. తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. వైభవ్ సూర్యవంశీ 15 ఏళ్ల 99 రోజుల వయసులో టీమిండియా తరపున అరంగేట్రం చేశాడు. దీంతో భారత్ తరపున డెబ్యూ చేసిన అతి పిన్న వయస్కుడిగా ఈ బుడ్డోడు రికార్డు క్రియేట్ చేశాడు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. తొలి మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయింది. దీంతో ఇవాళ్టి మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌లో ఆధిక్యంలోకి వెళ్లాలని ఇరు జట్లూ భావిస్తున్నాయి. టాస్ గెలిచిన భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. సంజూ శాంసన్ ప్లేసులో వైభవ్ తుది జట్టులోకి వచ్చాడు. దీంతో సంజూ బెంచ్‌కే పరిమితమయ్యాడు. కాగా ఐర్లాండ్‌తో టీ20 సిరీస్ సహా.. ఇంగ్లాండ్‌తో తొలి టీ20లో సంజూ శాంసన్ విఫలమయ్యాడు. దీంతో అతడిని తప్పించి.. వైభవ్ సూర్యవంశీని జట్టులోకి తీసుకోవాలని డిమాండ్‌లు వినిపించాయి. కానీ మేనేజ్‌మెంట్ మాత్రం సంజూపై విశ్వాసం ఉంచింది. కానీ రెండో టీ20లో మాత్రం చోటు కల్పించింది. దీంతో క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న క్షణం రానే వచ్చింది. తుది జట్లు ఇవే:భారత్: వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్, తిలక్ వర్మ, శివమ్ దూబె, అక్షర్ పటేల్, హర్షిత్ రాణా, రవి బిష్ణోయ్, అర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి ఇంగ్లాండ్: ఫిల్ సాల్ట్, జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్ (కెప్టెన్), టామ్ బాంటన్, విల్ జాక్స్, సామ్ కర్రన్, డాసన్, ఆదిల్ రషీద్, జోఫ్రా ఆర్చర్, జోష్ టంగ్

# కేప్ వెర్డేపై అర్జెంటీనా విజయం



## • ఆగని మెస్సీ రికార్డుల మోత

ఫుట్‌బాల్ దిగ్గజం, అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సీ రికార్డుల మోత మోగించాడు. అటు గోల్స్‌తో పాటు ఆడిన మ్యాచ్‌ల పరంగా సరికొత్త మైలురాళ్లను అందుకున్నాడు. రెండు వేర్వేరు ఫిఫా వరల్డ్ కప్ ఎడిషన్లలో ఏడు చొప్పున గోల్స్ సాధించిన తొలి ఫుట్‌బాలర్‌గా మెస్సీ నిలిచాడు. 2022 ఖతార్ వరల్డ్ కప్‌లో 7 గోల్స్ చేసిన మెస్సీ, ఇప్పుడు 2026 టోర్నమెంట్‌లో కూడా అదే జోరును ప్రదర్శిస్తున్నాడు. అలాగే, ఫిఫా టోర్నమెంట్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా నిలిచాడు. శనివారం అర్జెంటీనాతో ఆఫ్రికన్ దేశం కేప్ వెర్డే జట్టు తలపడింది. ఈ మ్యాచ్‌లో ఆడటం ద్వారా మెస్సీ ఈ ఫీట్‌ను సాధించాడు. ప్రపంచకప్‌లో అతనికి ఇది 30వ మ్యాచ్. ఫిఫా వరల్డ్ కప్ చరిత్రలో వరుసగా ఎనిమిది మ్యాచ్‌లలో గోల్స్ చేసిన మొదటి ఆటగాడిగా మెస్సీ మరో చరిత్ర సృష్టించాడు. 29వ నిమిషంలో మెస్సీ చేసిన గోల్‌తో ఈ అరుదైన ఫీట్‌ను అందుకున్నాడు. ఈ తాజా గోల్‌తో ఫిఫా వరల్డ్ కప్ చరిత్రలో మెస్సీ ఖాతాలో మొత్తం 20 గోల్స్ చేరాయి. 2022లో ఖతార్ వేదికగా జరిగిన ప్రపంచకప్‌లో అర్జెంటీనాను విజేతగా నిలిపిన మెస్సీ, వరుసగా రెండోసారి ప్రపంచ టైటిల్‌ను కైవసం చేసుకునే దిశగా జట్టును ముందుండి నడిపిస్తున్నాడు. ప్రస్తుత టోర్నమెంట్‌లోనూ తన అసాధారణమైన విజన్, అనుభవం, గోల్స్ చేసే నైపుణ్యంతో అర్జెంటీనాను నాకౌట్ దశకు చేర్చాడు. ఈ ప్రపంచకప్ 'గోల్డెన్ బూట్' రేసులో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఈ మ్యాచ్ కేవలం లియోనెల్ మెస్సీకి మాత్రమే కాకుండా, అర్జెంటీనా కోచ్ లియోనెల్ స్కలోనీకి కూడా అత్యంత ప్రత్యేకమైనది. 2018లో అర్జెంటీనా జాతీయ జట్టు మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన స్కలోనీ, కోచ్‌గా 100వ అంతర్జాతీయ మ్యాచ్ మైలురాయిని చేరుకున్నారు. స్కలోనీ మార్గదర్శకత్వంలోనే అర్జెంటీనా కోపా అమెరికా, ఫిఫా ప్రపంచకప్ వంటి ప్రతిష్టాత్మక టోర్నీలను గెలుచుకుంది. అర్జెంటీనా, కేప్ వర్డె మధ్య జరిగిన రౌండ్ ఆఫ్ 32 పోరు అత్యంత ఉత్కంఠభరితంగా సాగింది. మ్యాచ్ ప్రారంభం నుంచి అర్జెంటీనా ఆధిపత్యం ప్రదర్శించగా, మెస్సీ 29వ నిమిషంలో గోల్ కొట్టి జట్టును 1-0తో ఆధిక్యంలోకి తీసుకెళ్లారు. ఈ కీలక పోరులో కేప్ వెర్డే జట్టుపై అర్జెంటీనా 3-2 తేడాతో విజయం సాధించింది. దీంతో ఫిఫా ప్రపంచ కప్ రౌండ్ ఆఫ్ 16కు దూసుకెళ్లింది. ఈ రౌండ్ ఆఫ్ 32 నాకౌట్ మ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా 'రౌండ్ ఆఫ్ 16' (ప్రీ-క్వార్టర్స్) దశకు అర్హత సాధిస్తుంది. డల్లాస్‌లో జరిగిన మరో ఉత్కంఠభరిత నాకౌట్ పోరులో ఆస్ట్రేలియా జట్టును పెనాల్టీ షూటౌట్‌లో ఓడించి ఆఫ్రికన్ దిగ్గజం ఈజిప్ట్ ఇప్పటికే రౌండ్ ఆఫ్ 16కు చేరుకుంది. కాబట్టి ఈ మ్యాచ్‌లో గెలిచిన అర్జెంటీనా జట్టు తదుపరి రౌండ్‌లో క్వార్టర్ ఫైనల్ బెర్తు కోసం ఈజిప్ట్‌తో తలపడాల్సి ఉంటుంది.

# శివమ్ దూబేను ఎదుర్కోవడం ఇంగ్లాండ్‌కు పెద్ద సవాలే



భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరుగుతున్న టీ20 సమరం క్రికెట్ అభిమానుల్లో తీవ్ర ఉత్కంఠను రేపుతోంది. తొలి మ్యాచ్‌లో వర్షం పడటంతో ఫలితం తేలకపోయినప్పటికీ, టీం ఇండియా హిట్టర్ శివమ్ దూబే ఆడిన మెరుపు ఇన్నింగ్స్ ఇంగ్లాండ్ శిబిరంలో వణుకు పుట్టించింది. ఈ నేపథ్యంలో రెండో టీ20కి ముందు ఇంగ్లాండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. సెస్టర్లీ స్ట్రీట్ వేదికగా జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ ప్రారంభంలోనే ఆరు పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ సమయంలో అభిషేక్ శర్మ, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. అయితే, ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన ఆల్‌రౌండర్ శివమ్ దూబే ఇంగ్లాండ్ బౌలర్లపై నిర్దాక్షిణ్యంగా విరుచుకుపడ్డాడు. కేవలం 21 బంతుల్లోనే 2 ఫోర్లు, 3 అద్భుతమైన సిక్సర్లతో 42 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. దూబే మెరుపు దాడి వల్లే భారత్ నిర్ణీత ఓవర్లలో 189 పరుగుల భారీ స్కోరు సాధించగలిగింది. పిచ్ పరిస్థితులను బట్టి చూస్తే అంతటి భారీ లక్ష్యాన్ని ఛేదించడం ఇంగ్లాండ్‌కు అసాధ్యమని, కేవలం వర్షం వల్ల మ్యాచ్ రద్దు కావడంతోనే ఇంగ్లాండ్ ఓటమి నుంచి తప్పించుకుందని క్రికెట్ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. దూబేకు స్పిన్ బౌలింగ్‌ను చీల్చి చెండాడటంలో అద్భుతమైన రికార్డు ఉంది. ఐపీఎల్‌తో పాటు అంతర్జాతీయ క్రికెట్‌లోనూ అతను స్పిన్నర్లపై విరుచుకుపడతాడు. ఈ విషయం తెలిసి కూడా తొలి మ్యాచ్‌లో చివరి ఓవర్లలో ఇంగ్లాండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ స్పిన్నర్లను రంగంలోకి దించి పెద్ద తప్పే చేశాడు. దూబే ఆ స్పిన్ బౌలింగ్‌ను ఉతికారేస్తూ సిక్సర్ల వర్షం కురిపించాడు. ఈ వ్యూహాత్మక లోపాన్ని ఇంగ్లాండ్ కెప్టెన్ స్వయంగా అంగీకరించక తప్పలేదు. రెండో టీ20 మ్యాచ్ ప్రారంభానికి ముందు ప్రెస్ కాన్ఫరెన్స్‌లో హ్యారీ బ్రూక్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. టీం ఇండియా టాప్ ఆర్డర్ బ్యాటర్ల కంటే కూడా శివమ్ దూబేపైనే తాము ఎక్కువ దృష్టి పెట్టాల్సి ఉందన్నాడు. "తొలి మ్యాచ్‌లో దూబేను తక్కువ అంచనా వేసి తప్పు చేశాం, మా వ్యూహం బెడిసికొట్టింది. అతని వల్లే మా ముందు భారీ లక్ష్యం నిలిచింది. కానీ, రెండో టీ20లో ఆ తప్పును పునరావృతం చేయం. దూబేను కట్టడి చేయడానికి ప్రత్యేక వ్యూహాలు రచిస్తున్నాం" అని బ్రూక్ తెలిపాడు. అలాగే తమ బౌలింగ్ విభాగంలో కూడా రెండు కీలక మార్పులు చేస్తున్నట్లు స్పష్టం చేశాడు.



# వాళ్లిద్దరి కెరీర్ త్వరగా ముగుస్తుంది!

## • లెజెండరీ కెప్టెన్ కపిల్ దేవ్

ప్రస్తుతం టీమిండియా ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌తో బిజీగా ఉంది. ఐర్లాండ్‌పై రెండు టీ20ల సిరీస్ ఓడిపోయిన తర్వాత.. పటిష్టమైన ఇంగ్లాండ్‌పై గెలిచి పరువు నిలబెట్టుకోవాలని యంగ్ టీమిండియా తహతహలాడుతోంది. ఇప్పటికే తొలి టీ20 వర్షం కారణంగా రద్దు అయింది. ఇక ఈ రోజు (జూలై 4) రెండో టీ20 జరగనుంది. ఈ క్రమంలోనే టీమిండియా దిగ్గజ మాజీ క్రికెటర్, 1983 వరల్డ్ కప్ విన్నింగ్ కెప్టెన్ కపిల్ దేవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. టీమిండియా స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వయసు గురించి ఎవరు మాట్లాడాల్సిన అవసరం లేదని అన్నారు.వాళ్లిద్దరూ పరుగులు చేస్తున్నంత కాలం వారి వయసు గురించి చర్చ అనవసరం అని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే కెరీర్ చివరి దశకు వచ్చిన తర్వాత వయసు రిత్యా వారి ఫిట్‌నెస్, ఫామ్ వేగంగా పడిపోతుందని పేర్కొన్నారు. అలా చూస్తే వారి కెరీర్ ఎక్కువ రోజులు కొనసాగే అవకాశం లేదని, దాని కోసం పెద్దగా చర్చ అవసరం లేదనే ఉద్దేశంతో కపిల్ దేవ్ మాట్లాడినట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ 2027 వన్డే వరల్డ్ కప్ ఆడాలనే టార్గెట్‌తో ఉన్నారు. మరి అది ఎంత వరకు సాధ్యం అవుతోందో చూడాలి. ప్రస్తుతం అయితే ఈ నెల 14 నుంచి ఇంగ్లాండ్‌తో జరగబోయే వన్డే సిరీస్ కోసం వారిద్దరూ రెడీ అవుతున్నారు. ఇప్పటికే అలీబాగ్‌లో విరాట్ కోహ్లీ ప్రాక్టీస్ కూడా మొదలుపెట్టేశాడు. రోహిత్ కూడా ఈ సిరీస్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడు. ఇద్దరికీ ఇంగ్లాండ్‌లో మంచి రికార్డులు ఉన్నాయి. పైగా వారికి ఉన్న అనుభవంతో ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌లో కచ్చితంగా రాణిస్తారని క్రికెట్ అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# వైభవ్ సూర్యవంశీని ఓదార్చిన సంజూ శాంసన్!



ఇంగ్లండ్ పర్యటనలో ఉన్న టీమిండియా..వర్షం కారణంగా రద్దయిన తొలి టీ20లో మోస్తారు ప్రదర్శన కనబర్చింది. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా మరికొద్ది సేపట్లో మాంచెస్టర్ వేదికగా ప్రారంభమయ్యే రెండో టీ20లో బరిలోకి దిగనుంది. ఈ మ్యాచ్ కోసం టీమిండియా అన్ని విధాల సిద్ధమైంది. ముఖ్యంగా భారత బ్యాటర్లు నెట్స్‌లో ముమ్మర సాధన చేశారు. ఈ సిరీస్ నేపథ్యంలో టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. ఈ 15 ఏళ్ల కుర్రాడు అంతర్జాతీయ అరంగేట్రం కోసం సిద్దంగా ఉన్నాడు. అభిమానులు కూడా వైభవ్ అరంగేట్రం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, అతనికి తుది జట్టులో అవకాశం రావడానికి మరికొంత సమయం పడుతుందని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ హింట్ ఇచ్చారు. ప్రాక్టీస్ సెషన్‌లో వయసులో చాలా చిన్నవాడైన వైభవ్ సూర్యవంశీని జట్టులోని సీనియర్ ఆటగాళ్లు ఎంతో గారాబంగా చూసుకుంటున్నారు. అయితే శనివారం ఉదయం జరిగిన నెట్ ప్రాక్టీస్ సెషన్‌లో ఒక ఆసక్తికరమైన ఘటన చోటుచేసుకుంది. టీమిండియా టాపార్డర్ బ్యాటర్లు అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, సంజూ శాంసన్ నెట్స్‌లో సుదీర్ఘ సమయం పాటు బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశారు. దాంతో వైభవ్ సూర్యవంశీకి బ్యాటింగ్ ప్రాక్టీస్ చేసేందుకు తగిన సమయం దొరకలేదు. ప్రాక్టీస్‌కు కూడా అవకాశం రాకపోవడంతో వైభవ్ సూర్యవంశీ తీవ్ర నిరాశకు గురయ్యాడు. నెట్స్ బయట ఒంటరిగా కూర్చొని విచారంగా కనిపించాడు. వైభవ్ నిరాశను గమనించిన సంజూ శాంసన్ వెంటనే అతని వద్దకు వెళ్లి ఓదార్చాడు. అతని భుజంపై చేయి వేసి ప్రేమగా మాట్లాడాడు. 'తమ్ముడూ.. అవకాశం రాలేదని బాధపడకు.. నీ సమయం కచ్చితంగా వస్తుంది. అప్పుడు నిన్ను ఎవరూ అడ్డుకోలేరు. ఎంతసేపైనా బ్యాటింగ్ ప్రాక్టీస్ చేయవచ్చు. ఎప్పుడూ నవ్వుతూ ఉండు.'అని సంజూ శాంసన్ ధైర్యం చెప్పాడు. అంతేకాకుండా, 15 ఏళ్ల చిన్న వయసులోనే టీమిండియా డ్రెస్సింగ్ రూమ్‌ను పంచుకోవడం ఒక గొప్ప అవకాశమని శాంసన్ గుర్తుచేశాడు. ఈ అద్భుతమైన క్షణాలను ఆస్వాదించాలని, ఇక్కడి అనుభవం జీవితాంతం గుర్తుంటుందని సలహా ఇచ్చాడు.

# గౌరవ్ రెడ్డి విధ్వంసకర శతకం



తెలంగాణ టీ20 ప్రీమియర్ లీగ్(టీజీ20) టోర్నీలో మరో శతకం నమోదైంది. అనురాగ్ నల్గొండ నైట్స్ ఓపెనర్, హైదరాబాద్ కుర్రాడు గౌరవ్ రెడ్డి(47 బంతుల్లో 6 ఫోర్లు, 9 సిక్స్‌లతో 101 నాటౌట్) విధ్వంసకర శతకంతో చెలరేగాడు. టీ20ల్లో గౌరవ్ రెడ్డికి ఇదే తొలి సెంచరీ. శుక్రవారం ఉప్పల్ స్టేడియం వేదికగా మెదక్ ఫాల్కన్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో గౌరవ్ రెడ్డి ఈ ఫీట్ సాధించాడు. అతని సెంచరీ ధాటికి అనురాగ్ నల్గొండ నైట్స్ 8 వికెట్ల తేడాతో మెదక్ ఫాల్కన్స్‌ను ఓడించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 180 పరుగులు చేసింది. విక్రమ్ నాయక్(31 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 48 నాటౌట్), వరుణ్ ఎర్రమ్(29 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 44 నాటౌట్) టాప్ స్కోరర్లుగా నిలిచారు. శ్రుంజిత్ రెడ్డి(30), రవి తేజ(33) దూకుడుగా ఆడారు. నల్గొండ బౌలర్లలో రక్షణ్ రెడ్డి, అనికేత్ రెడ్డి, ఇయాన్ సతని తలో వికెట్ తీసారు. అనంతరం అనురాగ్ నల్గొండ నైట్స్ 16.3 ఓవర్లలో 2 వికెట్లకు 181 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. గౌరవ్ రెడ్డితో పాటు జశ్వత్ మోతే(34), కెప్టెన్ రాహుల్ బుద్ధి(20 నాటౌట్) రాణించారు. మెదక్ ఫాల్కన్స్ బౌలర్లలో మధుకర్ మన్నె, అర్జున్ గొర్రపల్లి తలో వికెట్ తీసారు. ఈ టోర్నీలో ఇప్పటి వరకు 6 మ్యాచ్‌లు ఆడిన అనురాగ్ నల్గొండ నైట్స్ 4 విజయాలతో పాయింట్స్ టేబుల్‌లో రెండో స్థానంలో కొనసాగుతోంది. మరోవైపు మెదక్ ఫాల్కన్స్ వరుసగా 5 మ్యాచ్‌ల్లో ఓడి పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది. తిలక్ వర్మ సారథ్యంలో తొలి మ్యాచ్‌లో గెలిచిన మెదక్ ఫాల్కన్స్.. ఆ తర్వాత ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. తిలక్ శతకంతో ఆ జట్టుకు అద్భుతమైన ఆరంభం అందించినా.. అతని గైర్హాజరీలో మెదక్ బలహీనంగా మారిపోయింది. 5 మ్యాచ్‌లకు 5 గెలిచిన హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ 10 పాయింట్స్‌తో టేబుల్ టాపర్‌గా కొనసాగుతోంది. ఐదు మ్యాచ్‌ల్లో మూడేసి విజయాలు సాధించిన కరీం నగర్, రంగారెడ్డి, ఖమ్మం వరుసగా మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో కొనసాగుతున్నాయి. టాప్-4లో నిలిచిన జట్లు ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించనుండగా.. జులై 12న జరిగే ఫైనల్‌తో ఈ టోర్నీకి తెరపడనుంది.



## సూపర్ సుబ్బు' వెబ్ సిరీస్ రివ్యూ.. సందీప్ కిషన్ సూపర్ అనిపించాడా లేదా..? వెబ్ సిరీస్ రివ్యూ: సూపర్ సుబ్బు

నటీనటులు: సందీప్ కిషన్, మిథిలా పాల్కర్, మానస చౌదరి, బ్రహ్మానందం, సంపూర్ణేశ్ బాబు, మురళీ శర్మ, జీవన్, గెటప్ శ్రీను, హైపర్ ఆది తదితరులుసంగీతం: అనుదీప్ దేవ్సినిమాటోగ్రఫీ: చాజీ ఆరోన్ఎడిటింగ్: విప్లవ్ నైషధందర్శకుడు: మల్లిక్ రామ్నిర్మాతలు: రాజీవ్ చిలక, భరత్ లక్ష్మీపతికథ:సుబ్రహ్మణ్యం అలియాస్ సుబ్బు (సందీప్ కిషన్) ఓ సాధారణ యువకుడు. అతని తండ్రి కుక్కుటేశ్వర్ రావు (మురళీ శర్మ) ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు. కొడుకు చేతకానివాడని, ఏ పనీ సరిగ్గా చేయలేడని తండ్రికి ఎప్పుడూ చులకన భావం ఉంటుంది. ఈ క్రమంలోనే సుబ్బుకి దివ్య (మానస చౌదరి)తో వివాహం నిశ్చయం చేస్తాడు తండ్రి. కానీ, ప్రస్తుతం చేస్తున్న తాత్కాలిక ఉద్యోగాన్ని శాశ్వతం (పర్మినెంట్) చేసుకుంటేనే పెళ్లి జరుగుతుందని షరతు పెడతాడు. ఉద్యోగం పర్మినెంట్ కావాలంటే, ప్రిన్సిపాల్ మధుసూధన్ (బ్రహ్మానందం) చెప్పినట్లుగా 'మాకీపూర్' అనే మారుమూల గ్రామానికి సెక్స్ ఎడ్యుకేషన్ ఆఫీసర్‌గా వెళ్లాల్సి వస్తుంది. అసలు ఎలాంటి ప్రాథమిక అవగాహన లేని ఆ అమాయకపు ఊరిలో సుబ్బు అడుగుపెట్టాక ఏం జరిగింది? అక్కడ శారీరక సంబంధాలు, కుటుంబ నియంత్రణపై ప్రజలకు ఎలా అవగాహన కల్పించాడు? ఆ ప్రయాణంలో యూ ట్యూబర్ స్వాతి (మిథిలా పార్కర్) పరిచయం అతని జీవితాన్ని ఎలా మార్చింది? చివరికి సాధారణ సుబ్బు, 'సూపర్ సుబ్బు'గా ఎలా మారాడు అనేది ఈ సిరీస్ ప్రధాన కథాంశం.కథనం:మన సమాజంలో 'సెక్స్ ఎడ్యుకేషన్' అనే పదం పలకడానికి కూడా ఆలోచిస్తారు.. మాట్లాడినా వింతగా చూస్తుంటారు. అలాంటిది అదే టాపిక్‌తో సిరీస్ చేయడం అంటే మాటలు కాదు.. అది కూడా చిన్న బూతు కూడా లేకుండా కుటుంబం అంతా కలిసి కూర్చుని చూసేలా తీయడం అంటే కత్తి మీద సామే. అది చేసి చూపించారు మల్లిక్ రామ్. నగరాల్లో సెక్స్ ఎడ్యుకేషన్ మీద కొంతవరకు అవగాహన ఉన్నప్పటికీ, పల్లెటూళ్లలో మాత్రం ఇది ఇప్పటికీ ఒక బూతులాగే చూస్తారు. ఇలాంటి సున్నితమైన పాయింట్‌ను ఎంచుకున్న దర్శకుడు మల్లిక్ రామ్, దాన్ని ఎక్కడా అసభ్యతకు చోటు లేకుండా చాలా హుందాగా తెరపైకి తీసుకురావడంలో విజయం సాధించారు. ఓ మారుమూల గ్రామానికి వెళ్లిన అధికారికి ఎదురయ్యే సవాళ్లను, అక్కడి ప్రజల అమాయకత్వాన్ని వినోదాత్మకంగా చూపించారు. ముఖ్యంగా కష్టమైన శాస్త్రీయ విషయాలను సైతం పామరులకు అర్థమయ్యేలా చెప్పిన తీరు ఆకట్టుకుంటుంది. ఉదాహరణకు, మగ పిల్లాడు పుట్టాలనే కోరికతో మహిళలు పడే ఇబ్బందులను గమనించిన హీరో.. వారికి క్రోమోజోముల గురించి సైన్స్ క్లాస్ పీకకుండా, రెండు పూల కుండీల ఉదాహరణతో అద్భుతంగా వివరిస్తాడు. "కుండీల్లోని మట్టి ఒకటే అయినప్పటికీ, మనం నాటే విత్తనాన్ని బట్టే మొక్క వస్తుంది కదా.. అలాంటప్పుడు పిల్లల లింగ నిర్ధారణలో స్త్రీల తప్పు ఏముంటుంది?" అని వివరించిన తీరు ఆలోచింపజేస్తుంది. ఇలాంటి అర్థవంతమైన సన్నివేశాలు సిరీస్‌కు ప్రధాన బలం. అయితే, కథనంలో కొన్ని లోపాలు కూడా స్పష్టంగా కనిపిస్తాయి. కొన్ని సన్నివేశాలు లాజిక్‌కు దూరంగా అనిపిస్తాయి. అలాగే, కథను అనవసరంగా సాగదీసిన భావన కలుగుతుంది. పాత్రల మధ్య ఉండాల్సిన భావోద్వేగ బంధం బలహీనంగా ఉండటంతో, ప్రేక్షకులు కథలో పూర్తిగా లీనం కాలేరు. అయినప్పటికీ, మధ్యమధ్యలో వచ్చే



## ఆ సినిమాతో కెరీర్ పీక్స్

హీరోయిన్ నభా నటేష్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. రామ్ పోతినేని, డైరెక్టర్ పూరి కాంబోలో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ మూవీ తర్వాత ఆమెకు వరుస అవకాశాలు క్యూ కట్టాయి. కానీ అదే సమయంలో అనుహ్యంగా సినిమాలకు దూరమయ్యింది. తాజాగా నభా నటేష్ తన కెరీర్‌లో ఎదురైన సవాళ్లు, ముఖ్యంగా రెండేళ్ల సుదీర్ఘ విరామం గురించి ఓ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన సినీ ప్రస్థానం, వ్యక్తిగత జీవితం, భవిష్యత్ ప్రణాళికల గురించి ఆమె వివరించారు.2015లో కన్నడ చిత్రంతో తన సినీ కెరీర్‌ను ప్రారంభించిన నభా నటేష్, ఆ తర్వాత తెలుగులో నన్ను దోచుకుందువటే చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇస్మార్ట్ శంకర్, వజ్రకాయ వంటి చిత్రాలతో మాస్, యూత్, క్లాస్ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. తన కెరీర్ పట్ల ఎప్పుడూ ఒక భిన్నమైన ఆలోచనతో ఉంటానని నభా తెలిపారు. సినిమా అంటే కేవలం వృత్తి కాదని, అది తనకొక సృజనాత్మక, ఆధ్యాత్మిక అనుభూతి అని ఆమె అన్నారు. చిన్నప్పటి నుంచి సినిమాలు చూడటం అంటే తనకి చాలా ఇష్టమని, అందుకే నటిగా ప్రతి సినిమాలో కొత్త అనుభవం కోరుకుంటానని పేర్కొన్నారు.2015లో కన్నడ చిత్రంతో తన సినీ కెరీర్‌ను ప్రారంభించిన నభా నటేష్, ఆ తర్వాత తెలుగులో నన్ను దోచుకుందువటే చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇస్మార్ట్ శంకర్, వజ్రకాయ వంటి చిత్రాలతో మాస్, యూత్, క్లాస్ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. తన కెరీర్ పట్ల ఎప్పుడూ ఒక భిన్నమైన ఆలోచనతో ఉంటానని నభా తెలిపారు. సినిమా అంటే కేవలం వృత్తి కాదని, అది తనకొక సృజనాత్మక, ఆధ్యాత్మిక అనుభూతి అని ఆమె అన్నారు. చిన్నప్పటి నుంచి సినిమాలు చూడటం అంటే తనకి చాలా ఇష్టమని, అందుకే నటిగా ప్రతి సినిమాలో కొత్త అనుభవం కోరుకుంటానని పేర్కొన్నారు.ర్యాట్ రేస్ లో భాగంగా సినిమాలు చేయకుండా, తనకు ఆనందం, ఎదురు చూస్తానని నభా వెల్లడించారు. ఉండాల్సి వచ్చిందని, అందుకు గల కారణాన్ని వివరిస్తూ, "నేను లోపల ఉన్న ఎముకలు చిన్న చిన్న ముక్కలైపోయాయి. అప్పుడు నేను ఫ్రాక్చర్ అనుకున్నాను, కానీ సర్జరీ చేయాల్సి వచ్చింది. స్టీల్ రాడ్ , అనేక స్క్రూలు పెట్టారు," అని వివరించారు. ఈ సంఘటన తనను శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా చాలా ప్రభావితం చేసిందని, ఆ సమయంలో దాదాపు 4-5 సినిమాలు చేస్తున్నానని ఆమె తెలిపారు.



## ఆయన తినే రైస్ మనం తినలేం

తెలుగు సినీ పరిశ్రమలో కింగ్ నాగార్జున స్థానం ప్రత్యేకమైనది. ఆయన వయస్సు పెరుగుతున్నా, యువ హీరోలకు దీటుగా ఫిట్‌గా, ఉత్సాహంగా కనిపిస్తారు. ఆయన ఆరోగ్యం, యవ్వన జీవనశైలి వెనుక ఉన్న రహస్యాలను ఆయనకు చాలా కాలంగా మేకప్ మ్యాన్‌గా పనిచేసిన చంద్ర వెల్లడించారు. నాగార్జున లైఫ్‌స్టైల్, శరీర నిర్వహణ, ఆహారపు అలవాట్లు చాలా మందికి ఆదర్శంగా నిలుస్తాయని చంద్ర పేర్కొన్నారు. వారం రోజుల్లో ఐదు రోజులు నాగార్జున మామూలు ఆహారాన్నే తీసుకుంటారని చంద్ర వివరించారు. అయితే, ఆయన అతిగా తినకుండా, చాలా మితంగా తీసుకుంటారు. ఉదయం అల్పాహారంలో ఒక ఇడ్లీ, లేదా ఒక వడ, లేదా ఒక గారె మాత్రమే తింటారు. ఆకలిగా ఉన్నప్పుడే ఆహారం తీసుకుంటారని, ఆకలి లేనిదే తినరని చంద్ర తెలిపారు. మధ్యాహ్న భోజనంలో కూడా నాగార్జున ప్రత్యేకమైన ఆహార నియమాలు పాటిస్తారు. ఆయన భోజనంలో ప్రతిరోజు బెండకాయ కూర తప్పనిసరిగా ఉండాలి. హాట్ చిప్స్ కూడా తీసుకుంటారు. అన్నం విషయంలో దంపుడు బియ్యాన్ని (పొట్టు తీయని, తవుడు తొలగించని బియ్యం) ఇష్టపడతారు. దీనితో పాటు రసం, ఒక అరటిపండు కూడా ఉంటాయి. ఈ ఐదు రకాల పదార్థాలను చిన్న చిన్న పరిమాణంలో తీసుకుంటారు. ముఖ్యంగా, ఆయనకు అన్నం బాగా మెత్తగా, చిమిడిపోయినట్లు ముద్దగా ఉండటం ఇష్టం. మనం తినడానికి కష్టంగా ఉండేంత మెత్తగా అన్నం ఉండాలని ఆయన కోరుకుంటారని చెప్పుకొచ్చారు.శనివారం రాత్రి నాగార్జునకి పమ్ఫ్రేట్ చేప (తెలుగులో చందువ చేప) అంటే చాలా ఇష్టం. ఔట్‌డోర్ షూటింగ్‌లకు వెళ్లినప్పుడు కూడా చంద్ర గారు ఆయన కోసం స్వయంగా ఈ చేపను వండి పెట్టేవారు. ఈ చేపను ప్రత్యేక పద్ధతిలో తయారుచేస్తారు. సన్నగా తరిగిన వెల్లుల్లి, అల్లం, మిరియాల పొడిని (కారం బదులు) ఆలివ్ ఆయిల్‌లో నానబెట్టి, చేపపై వేసి కాల్చుతారు. మామూలుగా వాడే పసుపు, అల్లం ముద్ద వంటివి వాడరు. ఈ వంటకాన్ని నాగార్జున ఎంతో ఇష్టంగా, ఒక్కోసారి ఒకటి రెండు చేపలు

## ఆహాలో మరో ఇన్నోవేటివ్ రియాలిటీ షో.



సరికొత్త కంటెంట్ తో ఆడియెన్స్ ను ఎప్పటికప్పుడు కొత్తగా ఎంగేజ్ చేస్తున్న ఆహా ఓటీటీ టాప్ తెలుగు ఇన్ఫ్లుయెన్సర్ పేరుతో మరో ఇన్నోవేటివ్ రియాలిటీ షోను మన ముందుకు తీసుకొస్తోంది. జూలై 3వ తేదీ నుంచి ఈ రియాలిటీ షో ఆహాలో స్ట్రీమింగ్ కాబోతోంది. మంచు లక్ష్మి, వైవా హర్ష, రశ్మి గౌతమ్ ఈ కార్యక్రమానికి జ్యూరీగా వ్యవహరించనున్నారు. విశ్వభారత్, ఫేమస్ రామ్, సింధు కసారం, అనిరుధ్ నారాయణం, రవి కిరణ్ బేవర, అఖిల్ జాక్సన్, దయానా, రవి, గౌతమ్ కుమార్, అమృత భూపతిరాజు, గ్రాండ్‌పా కిచెన్ టాప్ తెలుగు ఇన్ఫ్లుయెన్సర్ టైటిల్ కోసం పోటీ పడుతున్నారు.
8 ఎపిసోడ్స్ గా ఈ రియాలిటీ షో ప్రసారం కానుంది. ప్రతి ఎపిసోడ్ లో ప్రత్యేక థీమ్ తో కూడిన ఛాలెంజ్ లను కంటెస్టెంట్స్ ఎదుర్కోవాల్సిఉంటుంది. సోషల్ మీడియాలోని వినోదాన్ని వీక్షకులకు అందిస్తూ సాగే 'టాప్ తెలుగు ఇన్ఫ్లుయెన్సర్' రియాలిటీ షో సరికొత్త విజువల్ ప్రెజెంటేషన్, మేకింగ్ తో ఆకట్టుకోనుంది. కంటెస్టెంట్స్ సోషల్ మీడియా ఛాలెంజ్‌లు, రీల్స్ తో సాగే టాస్క్‌లలో పాల్గొంటారు. దీంతో ఈ

## 'రావు బహదూర్' మూవీ రివ్యూ.

ప్రియదర్శి హీరోగా, తెలుగు అమ్మాయి నాగదుర్గ హీరోయిన్‌గా ఒక సినిమా ప్రారంభమైన సంగతి తెలిసిందే. దొండపాటి వంశీరెడ్డి తెరకెక్కిస్తోన్న ఈ సినిమా ఫస్ట్ లుక్ తో పాటు టైటిల్ ను గురువారం (జూన్ 26) అధికారికంగా అనౌన్స్ చేశారు మేకర్స్. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాకు 'ఇడుపు కాగితం' అనే టైటిల్ ను ఫిక్స్ చేశారు మేకర్స్. అయితే ఈ టైటిల్ ప్రకటించినప్పటినుంచి సోషల్ మీడియాలో విపరీతమైన చర్చ జరుగుతోంది. అసలు 'ఇడుపు కాయితం' అంటే ఏమిటి? అని కొంత మంది ప్రశ్నిస్తున్నారు. ఎందుకంటే ఇది పూర్తిగా తెలంగాణ మాండలికానికి చెందిన పదం. దీంతో ఆంధ్రా ప్రాంతానికి చెందిన వారికి ఈ పదం పెద్దగా పరిచయం లేదు. అంతెందుకు హైదరాబాద్‌లోనే పుట్టి పెరిగిన నేటి తెలంగాణ తరానికి కూడా ఈ ఇడుపు కాగితం అంటే అర్థం తెలియదు. దీంతో కొంతమంది నెటిజన్లు ఈ సినిమా పేరుపై సెటైర్లు వేస్తున్నారు? దీనిని తెలుగు భాషలో డబ్ చేస్తారా? సబ్ టైటిల్స్ అయినా పెడతారా? అంటూ నెగెటివ్ కామెంట్స్ చేస్తున్నారు. దీనిపై తెలంగాణకు చెందిన పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు స్పందిస్తున్నారు. 'ఇడుపు కాగితం' పదానికి అర్థమేంటో క్లారిటీ ఇస్తున్నారు.
'ఇడుపు కాయితం' పదం విషయానికి వస్తే.. ఇందులో ఇడుపు, ఇడుసు అంటే వదలిపెట్టడం అని అర్థం. అంటే విడిచిపెట్టేటప్పుడు రాసుకునే ఒక అగ్రిమెంటే ఈ ఇడుపు కాగితం. కరెక్ట్ గా మన భాషలో చెప్పాలంటే విడాకుల పత్రం అన్నమాట. ఇప్పుడంటే భార్యాభర్తలు విడిపోవాలంటే విడాకులు తీసుకకుంటున్నారు. ఇందు కోసం చట్ట ప్రకారం కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. అయితే కొన్నేళ్ల ముందు కలిసి నడవలేమని నిర్ణయించుకున్న భార్యాభర్తలు పెద్ద మనుషుల సమక్షంలో విడిపోవడానికి ఒక ఒప్పందం పత్రం రాసుకునే వారట. దీన్నే ఇడుపు కాయితం అని పిలిచేవారు. ఇప్పటికీ తెలంగాణలోని కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో కొన్ని జంటలు ఇడపు కాయితం రాసుకునే విడిపోతున్నారట. అయితే ఈ అర్థం తెలియక కొందరు నెటిజన్లు ఈ సినిమా పేరును ట్రోల్ చేస్తున్నారు. అదే సమయంలో తెలంగాణ మాండలికాన్ని అవమానపర్చొద్దంటూ తెలంగాణ మేధావులు, విద్యావేత్తలు ట్రోలర్లకు కౌంటర్లు ఇస్తున్నారు.నటీనటులు:నటుడిగా సత్యదేవ్ తన మార్క్ చూపించాడు. మరోసారి తన అద్భుతమైన నటనతో సినిమాకు ప్రాణం పోశాడు. ఒకవైపు యువకుడిగా, మరోవైపు మానసిక సంఘర్షణ అనుభవించే వృద్ధుడిగా రెండు వేరియేషన్స్‌లో అదరగొట్టాడు. ముఖ్యంగా కొడుకు విషయంలో అనుమానపడే సన్నివేశాల్లో అతని కోపం, భయం, కసి అన్నీ ముఖకవళికల్లో అద్భుతంగా పలికించాడు. హీరోయిన్ దీపా థామస్ చూడటానికి చాలా అందంగా ఉండటమే కాకుండా, తన క్యారెక్టర్‌కు తగ్గట్టుగా బాగా నటించింది. హీరో స్నేహితుడిగా నటించిన వికాస్ ముప్పాల పాత్ర కూడా చాలా బాగుంది, సత్యదేవ్ తర్వాత స్క్రీన్ మీద ఎక్కువగా కనిపించేది అతనే. హీరో కొడుకుగా చేసిన పిల్లోడు బాగానే ఆకట్టుకున్నాడు, మిగతా ఆర్టిస్టులు తమ పరిధి మేరకు న్యాయం చేశారు.టెక్నికల్ టీం:సాంకేతికంగా చూసుకుంటే స్మరణ్ సాయి అందించిన సంగీతం కంటే నేపథ్య సంగీతం చాలా బాగుంది. వింటేజ్ ఫీల్ తెప్పించేలా ఉంది. సినిమా ఆర్ట్ వర్క్ చాలా సహజంగా ఉంది.

సినిమాటోగ్రాఫర్ కార్మిక్ పర్మార్ తన కెమెరాతో 1960, 90ల వాతావరణాన్ని కళ్లకు కట్టినట్లు చూపించాడు. అప్పటి కాలానికి తగ్గట్లుగా డిజైన్ చేసిన కాస్ట్యూమ్స్ సినిమాకు ప్లస్ అయ్యాయి. వెంకటేష్ మహానే ఈ సినిమాను ఎడిట్ చేసారు. అక్కడక్కడా కాస్త స్లోగా అనిపించినా బాగుంటుంది. దర్శకుడు కూడా తానే కాబట్టి ఎడిటింగ్ మైనస్‌లు ఏమైనా ఉన్నా వాటన్నింటినీ ఆయనే బాధ్యత తీసుకోవాలి. నిర్మాణ విలువలు బాగున్నాయి, మేకర్స్ ఎక్కడా రాజీ పడకుండా ఖర్చు పెట్టినట్లు తెలుస్తుంది.పంచ్ లైన్:ఓవరాల్‌గా రావు బహదూర్.. రెగ్యులర్ కాదు.. డిఫెరెంట్ సైకలాజికల్ థ్రిల్లర్..!




Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com